## ఆధునిక యుగంలో

# అద్భుతాలు

బెన్ గాడ్విన్



అనువాదం

శ్రీమతి గ్రేస్ విజయ Ts

# ఆధునిక యుగంలో అద్భుతం

బెన్ గోడ్విన్ స్వీయ స్వస్థత

అనువాదం:
**శ్రీమతి గ్రేస్ విజయ టియస్**

# విషయసూచిక

ముందుమాట ..........................................................3

1. బెన్ బాల్యం - ప్రమాదం ...............................................5

2. బెన్ ఆస్పత్రి చికిత్సా కాలము ......................................9

3. బెన్ చికిత్సలో మరొకమెట్టు ........................................14

4. బెన్ క్రొత్త ఎముకల డాక్టరును దర్శించుట ......................17

5. కనికరమే బెన్ స్వస్థతకు ఆధారము ...............................21

6. క్రీస్తు అందించే ఆశీర్వాదానికి షరతులు..........................28

7. బూడిదకు ప్రతిగా పూదండ..........................................42

8. విషాదాలకు మన ప్రతిస్పందన ఎట్లుండాలి? ....................47

9. ఆయన సమయంలోనే ..............................................57

10. ఒక అద్భుత సూచక క్రియ మాదిరి ...............................63

# ముందుమాట

## బెన్ గోడ్విన్ బాల్యం

బెన్ అద్భుత స్వస్థతను గూర్చి సవివరంగా వివరించిన ఆశ్చర్యకరమైన వివరాలు

క్రీస్తు తెలిపిన సందేశాలకు నెరవేర్పు "మీరు నాకంటే గొప్ప అద్భుత కార్యాలు చేస్తారు" (యోహాను 14:21).

దేవుని అద్భుత హస్తం పసివాడైన బెన్ కాలును తాకింది. ఆ స్పర్శ అతని జీవితాన్ని తాకింది. అతని జీవితంలో సాక్ష్యం క్రీస్తు నామమున చేసిన అద్భుతాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.

8 సంవత్సరాల వయస్సులో కారు ప్రమాదంలో బెన్ ఎడమకాలు ఎముక విరిగిపోయింది. ఎన్నో అనుభవాల గుండా దేవుడు అతణ్ణి నడిపించాడు. అప్పుడే అతడు దేవుని పిలుపును అర్థం చేసుకున్నాడు. తన పదమూడవ యేట నూతన ఎముక దేవుని బహుమానంగా పొందిన శక్తితో వేదికనెక్కి దేవుని నామాన్ని ఘనపరచడం, స్వస్థత కార్యాలు జరిగించడం ఆరంభమయింది. అతని క్రమశిక్షణ గల జీవిత గమనం, వినయ విధేయతలు, అంకితభావం, సంగీతంలో ప్రావీణ్యత, అతని అపూర్వ రచనలు అతని జీవితాన్ని పిన్న వయస్సులో ప్రముఖుడిని చేశాయి. అనేక దేశాలలో గొప్ప సాక్షిగా నిలిచాడు.

అంత్యదినాల్లో అనేకులకు అమూల్య సందేశాలనించడానికి అద్భుతంగా దేవునిచే ఎన్నుకోబడిన ఘనమైన పాత్ర అయ్యాడు. అతని అద్భుత నడక, అద్భుత మైన కాలు అద్భుత సేవ ప్రభువును ఘనపరుస్తున్న అద్భుత జీవితమని బెన్ ఉపాధ్యాయిని పాస్టరు బెర్తా మాడిన్ (Bertha Madden) తెలిపింది.

బెన్ పసి బాలునిగా ఉండగా చర్చిలో ప్రతిష్ఠించే సమయంలో ఆమె నిలిచి

ప్రార్థించింది. అతనికి ప్రమాదంవల్ల కాలు విరిగిన రోజుల్లో తల్లిదండ్రులతోపాటు బెర్తా దేవుని పిలుపు బెన్‌పట్ల ఉన్నట్టు స్పష్టంగా గ్రహించింది. 1957 సం॥లో ఆమె చేసిన సేవలు ఘనమైనవి. ఆనాటి ప్రవక్తగా ఆమె పేరుగాంచింది. ఆ రోజుల్లో స్వయంగా తన ఇంట్లోనే ప్రార్థనా సమావేశాలు ఏర్పాటు చేసింది. ప్రారంభ సేవ విజ్ఞాపన ప్రార్థన, నీతిమంతుని ప్రార్థన బహు బలము గలది. 30 నిండు సంవత్సరాలు వారానికి రెండుసార్లు గురువారం ఉదయం, శుక్రవారం రాత్రి సమయాలు క్రమం తప్పకుండా ఇంటిలో ప్రార్థనలు జరిగించింది. ఆమె ఇంటికి "నిరీక్షణా గృహము" (House of Hope) అని పేరు పెట్టింది.

అంతేకాదు, "ఆశీర్వాదానికి అర్హులు" (Bound to Bless) అనే సృజనాత్మక భావాలు నిండిన పుస్తకాలు, పద్యాలు రచించింది. ఆమె బైబిలు బోధలు చేయడంలో దిట్ట. పసివారి హృదయాల్లో స్థిరంగా నిలించింది. ఎన్నో వ్యాసాలు, కరపత్రాలు రచించింది. ఆమె సుబోధలు, ప్రార్థనా ప్రభావం ప్రపంచమంతటా తాకింది.

అట్టి గొప్ప స్త్రీ బెన్ జీవితాన్ని ప్రభావితం చేసి, సేవాదృక్పథం అనే అంకురాన్ని అతనిలో నాటింది. మెత్తని మాగాణివంటి సారవంతమైన నేలలో విత్తనంగా బెన్ హృదయంలో ఫలించి ఫలమిచ్చింది. పసివయస్సులో ప్రతిభను గుర్తించిన ఆ తల్లి బెన్ జీవితంలో 13 వ యేట తన ఇంట్లో వేదికపై ప్రసంగాలకు, సాక్ష్యానికి ఆహ్వానం పలికింది. ఆదివారం రాత్రి అతని సేవకై ప్రత్యేకించి నాలుగు సంవత్సరాలు దైవసేవకు తర్ఫీదు ఇవ్వడానికి సాహసించింది. అంతేకాదు, సవరింపులు, హెచ్చరికలతో బెన్ స్కూల్ గ్రాడ్యుయేషన్ సమయంలో ఒక పద్యాన్ని రచించి ఆనందపరచింది. ఆమె మార్చి 1, 1990 లో వృద్ధురాలిగా తన 92 వ యేట తాను ఎంతో ఇష్టంగా సేవించిన ప్రభువును చేరింది.

# 1. బెన్ బాల్యం - ప్రమాదం

అది అమెరికాలో ఫ్లోరిడా ప్రాంతం. సందడిగా ఉండే టంపాలో నివసించే వారు బెన్ కుటుంబం. ఇటుకలతో నిర్మించిన నాలుగు గదులున్న ఇల్లు అది. ఆరు ఎకరాల ఆవరణంలో చిన్న సరస్సు, తోటలతో రమణీయ దృశ్యంగా ఉండేది. అది ఇండియా వలే వేడి ప్రాంతం గనుక 100 ఎకరాలు బత్తాయి చెట్లున్న తోట ఉండేది. పండ్ల వ్యాపారం చేయడంతోబాటు స్నేహితులకు, ఇరుగుపొరుగువారికి, ఆసుపత్రులలో రోగులకు పండ్లు బహుమతిగా ఇచ్చేవారు. బెన్ చాలా సంపన్న కుటుంబంలోనే తన బాల్యం గడిపాడు. బెన్ తండ్రి ఆఫీసులో 60 మందికి పైగా ఉద్యోగస్తులు, 15 ట్రక్కులు ఉండేవి.

బెన్ తల్లి ఇంటిపనులు చేయడానికి ఇష్టపడేది. బెన్ ఇద్దరు ఆడపిల్లల తరువాత జన్మించాడు. బెన్ తరువాత నలుగురు మగపిల్లలు ఉన్నారు. వీరిని "బాయిస్ సేండ్విచ్" అని ముద్దుగా పిలిచేవారు. వీరంతా సద్భావాలతో క్రమ శిక్షణతో అల్లారుముద్దుగా పెరిగారు. ప్రేమకు ప్రతిరూపంగా ఉండే కుటుంబ వ్యవస్థ కనుక కష్టసుఖాల్లో నిబ్బరంగా కలిసి ఆనందంగా గడిపేవారు.

అందరూ కలసి ఆదివారాలు సంఘూరాధనల్లో భక్తి శ్రద్ధలతో పాల్గొనేవారు. విరామ సమయాల్లో చేపలు పట్టడం, ఈత కొట్టడం, నీళ్ళలో ఆటలు పాటల్లో బాల్యమంతా ఆనందంతో గడిపారు. ప్రతిరాత్రి కుటుంబ ప్రార్థనలో బెన్ తండ్రి వాక్యం ధ్యానం, ప్రార్థనలలో క్రమం తప్పకుండా ఆ కుటుంబం పెరిగింది. బెన్ బాల్యంలోనే తన ఆరవ యేట క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరిచాడు. మోకరించి తన పాపాల కొరకై

పశ్చాత్తాపంతో ప్రార్థించడం, క్రీస్తును తన పసి హృదయంలోకి ఆహ్వానించడం అతనికి అపూర్వ అనుభవం. ఆ సనయంలో బెన్ తండ్రి సమీపంలో ఉన్న సరస్సులో అతనికి బాప్తీస్మమిచ్చారు.

## బెన్ బాల్యంలో చిలిపి పనులు

ఒకరోజు బెన్ అన్నయ్య జెస్సీ గాలసీన్ అనే ద్రావకం తాగేశాడు. అతని శరీరం నీలిరంగులో మారి ఊపిరి సలపని స్థితిలో ఉన్నప్పుడు, వారి తల్లి దండ్రులిద్దరూ కన్నీటితో ప్రార్థించారు. ప్రమాదం ఏమీ లేకుండా అతడు బయట పడ్డాడు. దేవుడే అద్భుతంగా అతణ్ణి బ్రతికించాడు. బెన్ కుటుంబంలో ప్రార్థన ద్వారా చిన్న అనుభవాలు, గొప్ప అద్భుతాలవల్ల వారిలో విశ్వాస బీజం నాటబడి మొలకెత్తింది. బెన్ మరొక సోదరుడు జోయల్ ఒకరోజు తలుపు సందుల్లో ఇరుక్కుపోయాడు. వెంటనే పిల్లలను సంరక్షించే ఆయా చూసి రక్షించింది.

మరొకసారి చెల్లెలు జానా అమ్మ నాన్నలను ఆడుకొనేందుకు కుందేలు పిల్లలు కావాలని అడిగింది. అమ్మ వెంటనే ఆ పాపతో కలసి మోకరించి వారి అవసరం కోసం ప్రార్థించింది. అద్భుతంగా వాళ్ళ నాన్న తోటలో పనిచేస్తుండగా ఒక పొదమాటున కుందేలు కుటుంబం దొరికింది. అవి ఎంతో తెల్లగా, ముద్దుగా ఉన్నాయి. బెన్‌తోపాటు పిల్లలంతా ఈ అద్భుత ప్రార్థనా ఫలితాలను చూశారు. అంతేకాదు, ఒకరోజు వారి పెంపుడు కుక్కను పాము కాటువేసింది. కుక్కకు ముక్కు నుండి రక్తం కారడం మొదలయ్యింది. “సకల ప్రాణులకు సువార్త తెలపాలి, సకల ప్రాణులు దేవుని స్తుతించాలి.” ఆ భక్తిగల తల్లిదండ్రులు వినయంతో, విశ్వాసంతో కుక్కపై చేతులుంచి ప్రార్థించారు. అక్కడ 8 అడుగుల పొడవైన పాము కనిపించింది. ఆ పామును చంపివేశారు. కుక్క మూతికి వాపు కూడా రాలేదు. అది ఎంతో ఆరోగ్యంగా ఎన్నో సంవత్సరాలు జీవించింది. దేవునికే స్తుతి స్తోత్రం!

బాల్యంలో క్రిస్మస్ కాలమంతా ఎంతో ఆనందంతో గడిపేవారు. చాలా చిన్న

వయుస్సలో బెన్ క్రిస్మస్ చెట్టు క్రింద అందంగా రంగుల కాగితాలలో దాగిన బహుమతులన్నీ తీసి విప్పివేయగా ఆ రాత్రంగా వాళ్ళ అమ్మ మరలా సరిచేయవలసి వచ్చేది. బెన్ కుటింబికులందరికి ఆటలంటే ప్రీతి. బాస్కట్ బాల్, ఫుట్‌బాల్, ట్రాక్టర్లు, బోట్లు, సైకిళ్ళు వీటితో తరచూ ఆటలాడేవారు. ఎంత భక్తితో పెంచిననూ చెడు సహవాసం మంచి నడవడిని చెరిపినట్లు బెన్ అన్నయ్య, సిగరెట్లు మ్యూజిక్, బీర్ వంటి వాటికి బానిసయ్యాడు. బెన్ వారికి గూడాచారిగా ఉండేవాడు. తమాషా చూడాలని కాల్చి పడవేసిన సిగరేట్లు ఊది ఆనందించేవాడు స్నానాలగదిలో నోరు కడుక్కుని వాసన రాకుండా జాగ్రత్త పడేవాడు. వారి నాన్న చూస్తే "నేను పొగత్రాగను" అంటూ వందసార్లు వ్రాయుచుట తప్పదని తెలుసు, మరీ కఠిన శిక్షలు కాక పిల్లలను అవధులు లేని ప్రేమతో ప్రేమిస్తూ నిజాయితీ గల ప్రేమకు లోబడి తప్పు చేయుటకు భయపడేవారు.

## బెన్ ప్రమాదాన్ని ఎదుర్కొనుట

అది 1977, జూలై 16 శనివారం రోజు బెన్ వారి అన్నయ్యలతో ఇంటి ముందు గడ్డి కోయుట వంటి పనులు చేసేవారు. ఆ తర్వాత సమీపంలో ఉన్న సరస్సులో స్నానం చేసేవారు. వారు దావీదుపై అన్నలు పెత్తనము చేసినట్లు, "బెన్, నీవెళ్ళి మాకు సిగరెట్లు తెచ్చిపెట్టరా" అని పంపారు. చిన్నవాడైన బెన్ చేతిలో సిగరెట్లు ఉంటాయని వారి తల్లిదండ్రులు కలలో కూడా ఊహించరని వారికి తెలుసు ఇక తప్పేదిలేక బెన్ పరుగెత్తుకొని ఇంటికి వచ్చి బట్టలు మార్చుకొని డబ్బులు తీసికొని బజారులో అన్నయ చెప్పినట్లు సిగరెట్లు కొనాలి. బెన్ మెల్లగా వెనుక గుమ్మం చేరాడు. ముందు గదిలో వారి అమ్మ నాన్నల గొంతు విన్పిస్తుంది. చాటుగా గదిలోకి వెళ్ళి తడిచిన బట్టలు విడిచి టీషర్ట్ వేసికొని చేతికందిన నాణాలు పుచ్చుకొని జేబులో కుక్కుకొని అమ్మ నాన్నల కళ్ళలోకి చూడలేక పరుగెత్తాడు. అసలు పొరపాటు జరిగింది. ఎందువలననగా బెన్ సైకిల్ తనది కాదు. పెద్దదైన అన్నయ్యది. బ్రేకులు లేవు. కాళ్ళతో సైకిలు ఆపాలి. బెన్ ఒక మైలు సైకిలు త్రొక్కాడు. తాను చేస్తున్నది తప్పు పని, దొరికిపోయి శిక్ష అనుభవించాలేమోనన్న



⬆ ***It's A Boy:*** *This picture was taken in 1971, when I was about eighteen months old.*



⬆ ***A New Addition:*** *Leslie & Sylvia Godwin (Mom and Dad) are surrounded by Cindy, Kenny, Joel and Jesse (oldest to youngest). The baby is me.*



⬅ ***St. Joseph's Hospital:*** *I was born in this hospital on August 18, 1969. Not quite eight years later, I returned via the Emergency Room and was admitted for eighteen days to be treated for the leg injuries sustained during my accident. This photo was taken from an 8mm home video.*

***Home Sweet Home:*** *After eighteen days in the hospital, I was thrilled to be back home. Here I am pictured in our front yard. This photo was also taken from an 8mm video, thus the distortion. My cast was heavy, hot and very itchy in the Florida heat.* ➡





***Leisure Suit Heaven:*** *The Godwin family photo (1976), a year before my accident. My mom was expecting my sister Janna at the time. My parents, my sister Cindy, my brothers, Kenny, Joel, Jesse (tallest to shortest), and me. I was the baby until Janna stole my coveted title.*



***Little Preacher Boy:*** *My parents and pastor sensed God's call on my life to preach at that time. I was unaware of it until I turned thirteen in the summer of 1983, when I preached my first sermon.*




***Making A Joyful Noise:*** *My brother ny taught me how to play the drums. ge 8, I started playing them in our rch in Tampa. My ministry started drumming and I tell people preaching and drums are similar—if you don't w what you are doing, do it louder!*

***th Pool:*** *This to of my parents, er Bertha Mad- and me was n shortly after miracle at her e, where the th Pool Prayer up meetings e held.*







⬆ ***My Parents:*** *Leslie & Sylvia Godwin celebrated 55 years of marriage in January, 2008.*

⬆ ***School Days:*** *I graduated from Gospel Assembly Christian School in May of 1987. Two days later, I went on the evangelistic field to work with, and train under, Evangelist Mike Shreve.*



⬅ ***Taking A Dip:*** *I was five or six in this photo. This was in our backyard, near the spot where my dad baptized me. My brothers, sisters and I grew up swimming, water skiing, boating and fishing on the Big Bay Lake.*


***Bread For Children:*** *In 1989, my testimony was published in "Bread For Children." It was translated into Spanish and sent to many foreign countries. My testimony has been featured in several other publications.* ➡





← ***Missions:*** *In 1988 and 1990, I traveled with Mike Shreve and a team of ministers to Costa Rica. We held open-air crusades, preached in churches and did street evangelism. I was preaching through an interpreter in a Spanish-speaking church. God blessed us with many souls and we witnessed several miracles.*

***e Sawdust Trail:*** *e Gospel tent that elped Mike Shreve up in many cities in 1980's. We usually nducted three-week usades at each location. This tent measured 160 ft. x 80 ft., d took three days to up.* →





← ***To Russia With Love:*** *In 1999, I accompanied my brother-in-law, Keith Morris, to Tomsk, Siberia, on a mission trip. He and my sister, Cindy, pioneered and pastored a church there. We preached in that church and in several home groups. It was an incredible experience to declare the Gospel in a former communist country and see believers worshipping God freely.*



⬆ ***Canada:*** *This photo was taken in the TV studio of 100 Huntley Street, a Canadian network. I've been blessed to share my testimony in hundreds of churches, schools and on many radio and TV programs including LESEA LIVE (Lester Sumrall's TV program) and in R.W. Shambach's 5,000-seat tent in New York.*




⬆ ***Wedding Bells:*** *The happiest day of my life was December 11, 1992, when I had the privilege of marrying my true love, Michelle. She is the greatest gift God has given me, second only to my salvation.*




⬅ ***Mike Shreve:*** *Mike Shreve has imparted many spiritual gifts and much wisdom into my life. He has been my mentor and spiritual father. He has given me opportunities in ministry that one could only dream of. Mike and his wife, Elizabeth, have an international ministry based in Cleveland, Tennessee.*

***riginal Booklet:*** *I originally wrote my stimony in booklet form in 1988. God rovided the funds to print 3,000 copies f the book. An unknown woman in Illiois came to me in a meeting, handed me n envelope and said, "God told me to ve this to you." Inside was a diamond ng that appraised for $3,000—the nount needed to print my book. The ver art illustrates what my leg looked e in the cast I wore. It also depicts my*





**← *The Caboose:*** *My bal sister Janna, who is not picture in any of the previous photos, r placed me as the caboose on tl Godwin family train. This pho was taken a few months prior my accident.*



భయం పీడించింది. ఒక రోడ్డుకు కుడివైపు తిరిగాడు. షాపు దగ్గర ఆగి చిల్లర ఇచ్చి సిగరెట్లు కొనుక్కొని రెస్ట్ రూములో అవి లోపల జేబులో దాచాడు. ఇక తిరిగి అన్నయ్యలను చేరడానికి త్వరపడ్డాడు. ఎదురుగా వస్తున్న కారును ఎదుర్కొన్నాడు. సరిగ్గా చూచుకోలేదు. హారన్ మ్రోగుతూనే ఉంది. ముప్పై మైళ్ళ వేగంతో వస్తున్న కారు ఒక్కసారిగా సైకిల్‌ని తాకింది. కారు క్రింద భాగంలో సైకిలు తుక్కుతుక్కుగా మారింది. మెల్లగా కారు ఆగింది. కాని అది బెన్‌ను పేవ్‌మెంట్‌పైకి త్రోసుకెళ్ళింది. అది ఎంత త్వరగా జరిగిందంటే బెన్‌కు నొప్పి తెలియలేదు. బెన్ కళ్ళు తిరిగిపోయాయి. ఎక్కడ గాయపడ్డాడో అర్థం కాలేదు. కుడి కాలు బాగుంది గనుక దాని సహాయంతో కాస్త కదిలాడు. ఎడమ కాలు పూర్తిగా మెలితిరిగిపోయింది. అవాక్కయిపోయాడు. ఆ కాలి ఎముక మూడు అంగుళాల ముక్క విడిగా రోడ్డుపై పడిఉంది. రెండు బలమైన రీతిగా ఎముకలు విరిగాయి, మొత్తంమీద ఎడమ కాలు గాయంలో ఆరు అంగుళాల పెద్ద గాయం మిగిలింది.

మరొక ఎముక, అది విరిగి బయటకు పొడుచుకొని వచ్చింది. ఈ విపరీతమైన రక్త ప్రవాహం మధ్య గాయపడిన కాలంతా జీన్సు ప్యాంటు లోపల ఇమిడి ఉంది. అంతలో దారిన పోవు వారంతా ఒక్కసారిగా చుట్టుమూగారు, అలానే నేలమీద పడి ఉండమని హెచ్చరించారు. కొందరు భయంకరంగా అరవసాగారు. కొందరు బెన్‌ను చూచి ప్రశ్నలతో ముంచెత్తారు. 'మీ తల్లి దండ్రులెవరు? అడ్రసు ఏమిటి? ఫోన్ నంబరు తెలుసా?' అద్భుతమేమనగా అంతగా గాయపడిన బెన్ స్పృహలో ఉండి పూర్తి వివరాలు అందించాడు.

అదే దారిన వెళ్తున్న ఒక డాక్టరు మొదటిగా బెన్‌ను చేరాడు. ఈ అనుభవంలో దేవుని ప్రత్యేక ప్రణాళిక ఉందని గ్రహించాడు. దేవునికి ప్రతిప్రతి సంఘటనను గూర్చి తెలిసినవాడు గనుక నాకు చేయవలసిన తక్షణ చికిత్సకై ఒక డాక్టరును ఆ స్థలంలో ఉంచాడని పసి వయస్సులోనే గ్రహించగల్గాడు. ఎన్నో వేల ప్రమాదాలు ఈ లోకంలో సంభవించవచ్చునుగాని బెన్ జీవితంలో జరిగిన ఈ ప్రమాదము దేవుని సంపూర్ణ

చిత్తమేనని బెన్‌కు అర్థమయింది. తన భవిష్యత్తులో ప్రత్యేక ప్రణాళిక ఉంటుందని బెన్‌తో పాటు ఆ సంఘ పాస్టరుగారైన బెర్తా, ఆ తల్లిదండ్రులు దేవుని చిత్తానికి కనిపెట ్టారు బెన్ చక్కని ఉదాహరణ ద్వారా మానవ హృదయాన్ని పోల్చి తెల్పారు. హృదయం కేవలము మైనము వంటిది. వేడికి కరిగిపోతుంది. అది వేడికి దూరం చేస్తే గట్టి పడుతుంది అన్నయ్యల చెడు ప్రవర్తన ప్రభావంతో దేవుని ప్రమనే వెచ్చని కౌగిలికి దూరం కాగల సమయంలో, దేవుని హెచ్చరిగా గ్రహించాడు ఎంత గొప్ప భక్తిగల తల్లిదండ్రుల పెంపకమున్నా, ఎంత క్రైస్తవ వాతావరణంగల విద్యాలయాలలో చదివిననూ, బిడ్డలు దేవునికి చేరువగుటకు బదులుగా సైతాను బంధాల్లో చేరుట తప్పదని బెన్ గ్రహించాడు. ప్రతి వ్యక్తికి తన జీవితంపై స్వాతంత్ర్యముంటుంది. అదే బనె పసి హృదయంలో దేవుని చిత్తంవైపు కనులెత్తి చూచుధన్యత లభించింది. హల్లెలూయా! అందుకే దేవుడు ప్రతి వ్యక్తికి కూడా తన హృదయపూర్వక ఇష్టతతో ఆయన వైపు తిరగాలని చేతులు చాపి ఉంచారు (మత్తయి 5:29-30). అన్ని అవయవాలతో నరకానికి చేరు బదులు అంగవైకల్యంతో పరలోకం చేరుటలో ధన్యత దాగి ఉంది. దేవునికి చేరువగా తను ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు చేరుటకు కొన్నిసార్లు ప్రమాదాలు తప్పవు. అసత్యానికి అసలుసిసలైన నెరవేర్పు బెన్ జీవితమే.

## ౨. బెన్ ఆస్పత్రి చికిత్సా కాలము

ఆమెరికాలో రోడ్డుపై జారిగే ప్రమాదాలకు చికిత్స చేయు సంస్థలు వెను వెంటనే తరలివచ్చి తగిన రీతిగా సదుపాయం కల్గిస్తారు. బెన్‌కు వెంటనే డాక్టర్లున్న వ్యాను వచ్చి ఆగింది. బెన్ కాలు తాకి, రక్తసిక్లమైన బూటును సాక్స్, ప్యాంటును మోకాలు క్రిందవరకు కత్తిరించి పడవేస్తారు. మరింత ప్రమాదం వాటిల్లకుండా ప్రధమ చికిత్స చేసారు. తల్లిదండ్రులకు కబురు పంపారు. వారికీవార్త తెలియగానే ప్రార్థన చేయుట ఆరంభించారు. వారవాక్కయ్యారు బెన్ ఈ ప్రాంతంలో వాళ్ళ అన్న సైకిల్‌తో ఈ స్థితిలో ఉండగలడని కలలో కూడా ఊహించలేదు. కన్నీటితో ఆ విరిగిపోయిన సైకిల్‌ను వ్యానులో పెట్టుకున్నారు. వారంతా దేవుని స్తుతించుటకు గల ఆశాభావం ఏదనగా, ఆ కారు గుండె మీదుగా గానీ తల మీదుగా గానీ వెళ్ళి ఉంటే బెన్ సజీవంగా ఉండే స్థితి సాధ్యమయ్యేది కాదు. ఆస్పత్రి అంబులెన్స సహాయంతో పెద్ద ఆస్పత్రికి బెన్‌ను తరలించుటకు ఆరంభించారు. ఆ కారు గొప్ప సైరన్ శబ్ధాలతో చేరుట బండి ఎమర్జెన్సి గలవారు తక్షణం చికిత్సను ఆరంభించాలని ఫోను ద్వారా హెచ్చరికలందాయి. సెయింట్ జీసఫ్ ఆస్పత్రిలో ప్రయాణిసున్న వ్యాన్ ట్రాఫిక్‌లో మరొక ప్రమాదాన్ని ఎదుర్కొంది. బెన్ అమ్మ మాత్రం బెల్టు పెట్టుకొనుట వల్ల ప్రమాదం తప్పిందిగానీ డ్రైయివర్ గాయపడ్డాడు. మరొక అంబులెన్స్ ద్వారా బెన్‌తో పాటు డ్రైవరు కూడా చికిత్సకై సిద్ధపడవలసిన ప్రమాదం కల్గింది. కేవలము సైతాను వెంటాడి బెన్ జీవితాన్ని నాశనం చేయాలని ఉద్దేశ్యంకల్గి ఉన్నట్లు బెన్ భావించాడు. సైతానుకు దేవుని సంపూర్ణ ప్రణాళిక పూర్తిగా అర్థం కాదు ఎవరైతే దేవుని చిత్తానికి లోబడి ఆయన సేవా భారాన్ని గ్రహించి మంచి సువార్తికులనుగా, సాక్షులుగా ఉంటారని గ్రహిస్తాడో వెంటనే సైతాను ఎన్నో ఆటంకాలు, ప్రమాదాల ద్వారా అడ్డగిస్తాడు. బైబిలులో ఎన్నో అనుభవాలు స్పష్టంగా గ్రహించగలము.

### ఉదాహరణ 1

యేసు క్రీస్తు శరీరధారిగా ఈలోక రక్షకుడై అనేకులను రక్షించునని గ్రహించిన సైతాను హేరోదుద్వారా పసిపిల్లలను క్రీస్తు చిన్నపిల్లవాడిగా ఉన్నపుడు చంపాలని ప్రయత్నించాడు (మత్తయి 2:16-18). అంతేకాదు క్రీస్తు పబ్లిక్ సేవకై సిద్ధపడుటకు 40 రోజులు ఉపవాసమున్న తర్వాత సైతానుచే శోధించబడ్డాడు. రెండవదిగా మోషే ఇశ్రాయేలీయులను రక్షించుటకు దేవుని ప్రణాళికలో నున్న వ్యక్తి కావున పసితనంలో అందరి హెబ్రీ బాలురతోపాటు మరణం నుండి తప్పించి ఫరో రాజు కుమార్తె ద్వారా రక్షించబడ్డాడు. "నిరీక్షణను ఎన్నడూ విడనాడకు" (లూకా 22:31) అని ప్రతి క్రైస్తవుడు నేర్చుకొనగల సత్యం పేతురు జీవితంలో కూడా ఎన్నోసార్లు వెనుదిరిగే అవకాశాలు వచ్చినపుడు సైతాను నిన్ను జల్లెడలో జల్లించునట్లు నశింపజేయాలననే ప్రయత్నంలో ఉన్నపుడు కీస్తు అతని కొరకు ప్రార్థించి తప్పించిన రీతి గ్రహించగలము. పేతురు మాట అనుచరులు వినే సామర్థ్యం గలవాడు, (యోహాను 21:3). అపొస్తలుల కార్యములు 2, 3 అధ్యాయాలలో పేతురు ధైర్యంతో ఆత్మ శక్తితో లోకాన్ని తలక్రిందులు చేయు వ్యక్తిగా తన సేవను ఆరంభించి కొనసాగించాడు. క్రీస్తు పేతురుకై చేసిన ప్రార్థన, శ్రంసనీయం. ఎంతగా దేవుని పరిశుద్ధాత్మాభిషేకముంటుందో అంతగా సైతాను బెదిరింపులు, ఆట ంకాలు శ్రమలు విశ్వాసికి తప్పవు (లూకా 22:32).

బెన్ జీవితంలో ప్రముఖ విదేశాలలో గొప్ప సాక్షిగా ౘదిద్దాలని దేవుని చిత్తమైనందున బెన్ జీవితాన్ని అంతం చేయాలని సైతాను ప్రయత్నించాడు. సైతాను ప్రతి వ్యక్తిని క్రీస్తును వెంబడించక నిరుత్సాహంతో నిర్వీర్యుని చేసి నశింపజేయాలనే ప్లానులో ఉంటాడని క్రీస్తు తెల్పుచు శ్రమల్లో కూడా జీవాన్నిచ్చేది క్రీస్తేనని తెల్పారు.

"పక్షి తప్పించుకొనినట్లు మన ప్రాణము వేటకాండ్ర ఉరినుండి తప్పించుకొని యున్నది. ఉరి తెంపబడెను మనము తప్పించుకొనియున్నాము. భూమ్యాకాశము లను సృజించిన యెహోవా నామము వలననే మనకు సహాయము కలుగుచున్నది" (కీర్తనలు

124:7-8).

మనకు లభించు సహాయం కేవలము దేవుని నామము వలననే. బెన్ ఆస్పత్రికి చేరు సమయంలో ఆత్మీయ పోరాటము ఆరంభమైంది, దేవుని హత్తుకొనుట లేదా దేవునికి దూరమగుట. ఉదా: దేవుని సమృద్ధియైన సన్నిధి అనే సంపదననుభవించిన యోబు జీవితం బెన్‌కు ఆదర్శమైంది. మరణంనకు యోబుని అప్పగించలేదు. ఎందుకనగా కంచె వేసినట్లు వాక్యముంది. ప్రతి విశ్వాసి జీవితంలో దేవుడు ప్రార్థనల ఫలితంగా కంటె అనే భద్రతను ఉంచుతాడు. చెడు సంభవాల నుండి భద్రపరిచే రక్షణ హస్తము కాపుదలనిస్తుంది. దేవుని అదృశ్య హస్తం బెన్‌ను మరణం నుండి తప్పించిందని బెన్ స్పష్టంగా తెలుసుకున్నాడు. ఉదా : బెన్‌కు తెలిసిన ఒక స్త్రీ సాయంకాల సమయంలో తన కారులో ప్రయాణిస్తుంది. ట్రాఫిక్ లైట్లు ఆగాయి, ఆత్రంగా పచ్చలైటు కోసం ఎదురుచూస్తున్న సమయంలో, ఒక ఆగంతకుడు పరుగెత్తుకొని వచ్చి ఆమె కారును సమీపించి ఆమె ప్రక్క సీటును ఆక్రమించి కూర్చున్నాడు. దురదృష్టవశాత్తు ఆమె కారు డోరుకు తాళం లేదు వెనువెంటనే తుపాకీని సూటిగా ఆమెకు గురిపెట్టి "ఇదిగో నిన్నే, జాగ్రత్తగా నేను చెప్పినట్లు కారు నడుపు" అన్నాడు. ఒక్కసారిగా భయంతో కంపించింది. ఆ పిచ్చివాడు ఏమైనా చేయవచ్చు భయంతో పారిపోయింది. మెల్లగా ప్రార్థించుకుంది. వెంటనే పరిశుద్ధాత్మ శక్తి ఆమెను తాకింది. గత దినం పాస్టరుగారు బోధించిన ప్రసంగంలో ప్రాముఖ్య బైబిలు భాగం జ్ఞాపకం వచ్చింది. ఆమెకు ధైర్యం వచ్చింది. "నీ వాక్యమే నన్ను బ్రతికించెను, బాధలలో నెమ్మదినిచ్చెను. కృపాసత్య దయాసత్య సంపూర్ణుడా నీకు వందనమయ్యా" (కీర్తన 91:4) అని మెల్లగా పాడుకుంది. వాక్యం నెమరువేసుకుంది. తన రెక్కల క్రింద ఆశ్రయము తన రెక్కలతో కప్పును.

పూర్తివాక్యం జ్ఞాపకం లేదు ఒక్కమాట నోటికి వచ్చింది "రెక్కలు, నీడ" ఆమెను ఆనుకుని తుపాకీ గురిపెట్టిన వ్యక్తిని గమనిస్తూ, "రెక్కలు నీడ, యేసు నామంలో, రెక్కలు నీడ, యేసు నామంలో రెక్కలు, నీడ, యేసు నామములో" అంటూ రామకోటి జపించే

హిందువు వలె ఈ మాటలన్నీ మనస్సులో వేగంగా చెప్పుకోసాగింది. "దేవుని నామము బలమైన దుర్గము నీతిమంతుడు పరుగెత్తుకుని దాగుకొనును" (సామెత 18:10). ఎంత గొప్ప ఆదరణ కల్గించే వాగ్దానాలు దేవుడు మనకిచ్చారు! హల్లెలూయా. ఆమె మనస్సులో చెప్పుకొనుటకు బదులు నోటితో గట్టిగా ఉచ్చరించుట ఆరంభించింది. సైతాను శక్తి ఓడింది. శక్తిగల యేసు నామము తుపాకి బలాన్ని ఛేదిస్తూ ఆ అపరిచితుని గుండెల్లో రైళ్ళు పరుగెత్తించాయి. వెంటనే ఒక్కసారిగా కారులో నుండి క్రిందికి దూకేసాడు. వెళ్తూ వెళ్తూ "ఓ స్త్రీ, నీవొక వింత వ్యక్తివి!" అన్నాడు. ఆమె ఏమాత్రం హానికి గురికాలేదు. అదే దేవుడిచ్చే భద్రత దేవునికి స్తుతి మహిమ కలుగునుగాక.

"నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతుల మీద ఎత్తి పట్టుకొందురు, నీవు సింహములను నాగుపాములను త్రొక్కెదవు, కొదమ సింహములను భుజంగములను అణగద్రొక్కెదవు" (కీర్తన 91:11-12).

దేవుని దూతలు మన మార్గాల్లో నిలచి సురక్షణనిస్తాయి. రాయి తగలకుండా నీ పాదాలు కాపాడగలరు. దేవుని హస్తంతో గల ప్రణాళిక గూర్చిన భావము ప్రతి నాణానికి రెండు ప్రక్కలుంటాయి దేవుడే సైతానుకు అనుమతిచ్చి కంచె నుంచి కొంత పరిమితివరకే శోధించుట. రెండవ వైపు క్రీస్తు స్వయంగా ప్రత్యేక ఉద్దేశముతో, ఆత్మీయంగా ప్రత్యేక ఉద్దేశముతో ఆత్మీయంగా పై అంతస్తులో నిలుపుటకు గూడు చెదరగొట్టిన పక్షిరాజు రెక్కలకు శక్తి గల్గి పిల్లలు ఎగురుట నేర్పించుటకై చేయు ప్రయత్నంగా తిరిగి రెక్కలతో చేర్చుకొనిన రీతిగా శ్రమలను కల్గించి ఆదరించగలడు.

బెన్ జీవితంలో జులై 16, 1977లో జరిగిన కారు ప్రమాదంలో క్రీస్తే అడ్డుగా నిలిచి మరణం నుండి సజీవంగా నిలిపారు. "నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును.... వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటె గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు" (యోహాను 10:27,29).

బెన్ గాయపడిన క్రీస్తు హస్తాలలో ఉన్నాడు. “చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను. నీ ప్రాకారములు నిత్యము నాయెదుట నున్నవి” (యెషయా 49:16). బెన్ సందేశమిదే: ప్రతి వ్యక్తి దేవుని హస్తాల భద్రతలో ఉన్నాడు సైతాను కబంద హస్తాల నుండి సంరక్షించగలరు. “దేవుడు మనపక్షమున నుండగా మనకు విరోధి యెవడు?” (రోమా 8:31). దేవుని వాగ్దానాలు స్థిరమైనవి శాశ్వతమైనవి.

## బెన్ ఆస్పత్రిలో చికిత్సానుభవాలు

చితికిన కాలు, రక్తసిక్తమైన శరీరంగా బెన్‌ను ఎమర్జన్సీ బల్లపై పరుండబెట్టగా తన కాలినుండి వేరైన మూడు అంగుళాల ఎముక ముక్కను గాజు జాడీలో ఉంచి చూపించారు. నర్సు బట్టలను చింపినపుడు అతను దొంగతనంగా దాచిన సిగరెట్లు బయటపడ్డాయి. “నీ పాపము నిన్ను పట్టుకొనును” (సంఖ్యా 32:23).

దేవుని దృష్టి నుండి ఎపుడూ దూరంగా పారిపోయి బ్రతుకలేము. ఆయన కనుదృష్టి సంచారం చేస్తుంది. సిగరెట్లు అనే పాపం నుండి శాశ్వతంగా దూరమయ్యాడు. స్నేహితులు బెన్‌ను ప్రశ్నించారు, సిగరెట్లు సర్దాగా కాల్చేవాడివి కదా బెన్, ఎలా మానివేసావు? “కారు గుద్దేసినప్పటినుండి వాటి జోలికి పోలేదు, అది దేవుడే నాకు నేర్పిన పాఠం” అని చెప్పేవాడు.

డాక్టర్లు స్పష్టంగా పరీక్షలు జరిపించి వెంటనే ఆపరేషన్ అత్యవసరమన్నారు. ఫ్లోరిడాలో ఈతకొట్టేవారు, బోటు ప్రయాణీకులకు ఇట్టి ఆపరేషన్లు అలవాటు అయినందువల్ల ఆస్పత్రి చాలా మంది రోగులతో నిండిఉంది. మొత్తము మీద బెన్ గాయము ఆరు అంగుళాల పొడవు ఉంది. క్రీస్తు ద్వారము తెరువగా దానిని మూయువాడెవడు? బెన్ జీవితంలో క్రొత్త మలుపుగా చికిత్స ఆరంభమయింది. ఆ తర్వాత ఆపరేషన్ ఆరంభించారు. రెండు ఇనుప చువ్వలను కాలిపై అమర్చారు. ఒక ఇనుప చువ్వ మోకాలు క్రిందగాను, మరొకటి కాలి మడమపైగా అమర్చి బేండేజీతో బిగించి కట్టు వేసారు. కాలి వ్రేళ్ళ వద్ద ఖాళీ ఉంచారు. బెన్ డాక్టరుగారి పేరు రిచర్డ్ మిల్లర్ గారు. ఆయన బెన్ తల్లిదండ్రులతో మాట్లాడారు.

ఆశావాదంతో కనిపెట్టువారికి ఆ డాక్టరు గారి మాటలు కలత కల్గించాయి, చాలా పెద్ద ఆపరేషన్ చేసి ఎముకను అమర్చాలనియు, వీలైతే కాలు తీసేయ్యవలసి వస్తుందని, రెండు సంవత్సరాలు కట్టు కట్టాలనియు, లేదా త్రోపుడు బండిలో జీవితాంతం జీవించుట తప్పదనియు, రెండు కాళ్ళ పొడవులు చాలా తేడా ఉంటుందని, జీవితాంతం బెన్ అవిటి వాడిగా జీవించుట తప్పదని నిజాయితీగా వివరాలు చెప్పాడు. బెన్ తల్లిదండ్రులు గొప్ప విశ్వాసులు. డాక్టరు చెప్పిందంతా చెవిటి వారికి చెప్పినట్లు విన్పించుకోలేదు. ఎన్నో అద్భుతాలు క్రీస్తు నామములో వారు పొందుటనుబట్టి, బెన్ జీవితం డాక్టరు చెప్పినట్లు నిష్ప్రయోజనము కానేరదని స్పష్టంగా నమ్మారు. దేవుని వాక్యంలో వాగ్దానాలన్నీ నమ్మాడు.

# 3. బెన్ చికిత్సలో మరొకమెట్టు

బెన్ ప్రమాదంలో తర్వాత ఐదు రోజులకు జులై 22,1977, గతంలో గాయాన్ని పరీక్షించి, అది మానుతుందని గమనించారు ఆ తర్వాత మూడవసారి, తొడ ఎముకను ఆపరేషన్ ద్వారా తీసి నైలాను దారాలతో కుట్లు కుట్టి గాయాన్ని సరిచేసారు. ఆస్పత్రిలో నుండగా అనేకమంది స్నేహితులు సంఘస్తులు, ఇరుగు పొరుగువారు ఎన్నో బహుమతులు, బెలూన్లు, గెట్‌వెల్ కార్డులతో బెన్‌ను ఆదరించే వారు. క్రమంగా ఇద్దరు పాస్టర్లు బెన్ కుటుంబాన్ని కష్టసమయంలో ఓదార్చి ప్రార్థించుటకై వచ్చేవారు. ఒక పాస్టరుగారికి జ్ఞానవరంను బట్టి దేవుని చిత్తంలో కాలు అద్భుతంగా బాగవుతుందని ప్రవచనంగా తెల్పారు. రెండవ పాస్టరుగారు తెల్పిన వివరాలను బట్టి చిదికిన బెన్ కాలు పూర్తిగా బాగయినట్లు సాధారణ వ్యక్తిగా నడవగలడని దర్శనం ద్వారా ధైర్యపరచారు. డాక్టర్లు చెప్పిన నిరాశా వాక్కులను అధికమించి దేవుడిచ్చిన దర్శనాలను బట్టి బైబిలు వాగ్దానాలను బట్టి గొప్ప నిరీక్షణలో బెన్ తల్లిదండ్రులు ఓర్పుగా కనిపెట్టేవారు.

బెన్ ఆస్పత్రిలో కోలుకుంటున్న సమయంలో నర్సులుగానీ కుటుంబ సభ్యులు గానీ ఇతర వార్డులలో బెన్ వంటి రోగులు గల వారి మధ్యకు త్రోపుడు బండిలో తీసికొని వెళ్ళగా వారందరినీ పరామర్శించేవాడు. బెన్ కలసిన ఆండీ అనే బాలునికి రెండు కాళ్ళు ఒక చేయి పూర్తిగా ప్రమాదంలో కోల్పోయాడు. అతనికి బెన్‌కు మధ్య స్నేహము కుదిరింది. ఆప్యాయంగా మాట్లాడుకొనేవారు. సరిగ్గా 18 రోజుల తదనంతరము బెన్ ఆస్పత్రినుండి ఇంటికి వెళ్ళుటకు నిర్ణయించారు. ఆస్పత్రిలో నుండగా నర్సులు చాలా ఆప్యాయంగా చూచేవారు. టెలివిజన్ చూసేందుకు అనుమతించేవారు. ఆస్పత్రి భోజనము, మంచంలోనే పరుండుటబెట్టి ప్రత్యేక స్నానము, కాలకృత్యాలను మొత్తము అవసరమైన పనులన్నీ ఓర్పుతో ప్రేమతో చేసే వారిపట్ల కృతజ్ఞతతో ఉండేవాడు. అగష్టు 2, 1977 నాటికి బెన్ ఇల్లు చేరాడు. డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులో చికిత్స చేయుటకు తిరిగి రావలసినదనియు మరొక ఆపరేషన్ చేయాలని, కట్టుతోనే పంపుచున్నామన్నారు. పెద్ద

ఆపరేషనులో ఎముకను అమర్చిన తర్వాత చాలా కాలము రిహాబ్‌లో చికిత్స అవసరమని తేల్చారు. రిహాబ్ అనగా ఆపరేషన్ తర్వాత వ్యాయామము చేయుట.

## బెన్ ఇంటికి చేరుట

బెన్ శరీరము పూర్తిగా త్రోపుడుబండికే పరిమితమయింది. కాలికట్టు పెద్దదిగా నిలిచింది. ప్రతి చిన్న పని సవాలుగా చేయవలసి వస్తుంది. కట్టు తడవకుండా స్నానం చేయుట క్లిష్టపరిస్థితి. ప్యాంటు వేసికొనుటకు వీలులేదు. బెన్ అమ్మగారు ప్రత్యేక దుస్తులు కుట్టింది. జారెడు కుర్చీని అద్దెకు తీసుకున్నారు. ఈ అనుభవాలలో 8 వ సంవత్సరంలోకి ప్రవేశించిన బెన్ తండ్రి అతని పుట్టిన రోజునాడు డిజిటల్ వాచ్ బహుమతిగా ఇచ్చాడు. చీకటిలో చూడగల లైటు అమర్చి ఉంది. బెన్ అత్యానందభరితుడయ్యాడు. అగష్టు, సెప్టెంబరులో అమెరికాలో విద్యాసంస్థలు ఆరంభమవుతాయి. బెన్ అన్నయ్య జెస్సి కలసి దగ్గరలోనున్న భక్తిగల అసెంబ్లీ గాస్పల్ అనే విద్యాసంస్థలో చేరారు. ఆ తరగతిలో ఉన్న కుర్చీలలో కట్టుతో బెన్ కూర్చొనుటకు సాధ్యం కాదు. గనుక ప్రత్యేక బల్ల కుర్చీ అమర్చారు. మూడవ తరగతిలో ప్రవేశించిన బెన్, ఆ తర్వాత 10 సంవత్సరాల తర్వాత అదే స్కూలులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసాడు. అతని ప్రిన్సిపాల్ గారైన బబిటోగారు చాల ప్రేమగా చూచేవారు. వీరితోపాటు కారొలీన్ బబిటోగారు, ఇతర టీచర్లు ప్రత్యేక తర్ఫీదు నిచ్చుటకు ప్రయాసపడేవారు. బెన్ నేడు గొప్ప మిషనరీగా, సువార్తికునిగా నిలిచాడంటే వారి ప్రేమగల భక్తిప్రభావమే. బెన్ కాలికట్టుతోనున్న రోజుల్లో అతని సీనియర్ విద్యార్థి ప్రతిదినము బెన్ జారెడు కుర్చీని నడిపిస్తూ తరగతిలో కూర్చొన బెట్టి ఆదరణ చూపేవాడు. తర్వాత వాళ్ళ నాన్నగారి వ్యాపారంలో చేరాడు. వంతులవారీగా విద్యార్థులు జారెడు కుర్చీని నడిపించుటకు సరదా పడేవారు. కట్టుపై వారి సంతకాలు చేసి ఫోటోలు తీయించుకొనేవారు. కట్టువల్ల వాసన దురద కల్గేది తోటివారు అసహ్యించుకొనేరీతిగా ఉండుట వల్ల బెన్ బాధపడేవాడు. తోటి విద్యార్థులంతా ఎంతో హాయిగా సర్దాగా ఆట లాడుచుండగా తను కుర్చీకే పరిమితం అయ్యానని దుఃఖపడేవాడు.

అంగహీనుడిగా జీవితమంతా ఇదే రీతిగా బ్రతకాలా అని బాధలో చాలా సార్లు కృంగిపోయేవాడు. ఆసమయాల్లో రెవరెండ్ రేమండ్ గారు బెన్ మావయ్య గారి మాటలు ధైర్యపరిచాయి. "గతంలో ఒకతను తన దుస్థితికై దుఃఖించేవాడు. ఎందుకనగా అతని కాళ్ళకు చెప్పులు లేవు." ఆ తర్వాత ఒకసారి అసలు కాళ్ళే లేని మరొక వ్యక్తి చేతులతో ప్రాకుట చూచాడు. దుఃఖం ఆగింది. మనం ఎదుర్కొనే పరిస్థితులకన్నా దారుణమైన స్థితిలో ఎందరో ఉన్నారు. సణగుట మాని కృతజ్ఞతా భావంతో మెలగుట ఎంతో శ్రేష్ఠము. ఒక్కొక్కసారి మనము దుర్వార్తను వినవలసి వస్తుంది. అయినా దేవుడు ఎన్నడూ మనపట్ల మంచిని చేస్తాడని నమ్మాలి. బెన్ కాలిలో మూడు అంగుళాల ముక్క లోటుతోనే కట్టు మార్చుటకు తరచుగా ఆస్పత్రికి వెళ్ళుట తప్పేది కాదు. చాలాసార్లు స్కూలు మానవలసి వచ్చేది. గంటల తరబడి ఆస్పత్రిలో పేరు పిలిచేవరకు కనిపెట్టవలసి వచ్చేది. డాక్టరు మిల్లరుగారి నిరాశతో కూడిన విమర్శలు వినవలసి వచ్చేది. గాయం మానిందా లేదా ఏదైనా భాగం కుళ్ళిపట్టి పాడయిందేమోనని చాలా శ్రద్ధతో పరీక్షించేవారు. మరలా ఎక్స్‌రేలు తీయుట జరిగేది. కాలిలో ఎముక కొంచెమైన పెరుగుతుందేమోనని డాక్టరు పరీక్షించగా ప్రతీసారీ, నిరాశ ఎదురయ్యేది. డాక్టరు మాటలు తల్లిదండ్రుల ఆశాభావాలకు పూర్తిగా వ్యతిరేకంగా నిలుచుట వల్ల ఇక భరించక భక్తిగల ఎముకల డాక్టరుకై వెదకి చివరకు ఆస్పత్రిని డాక్టరు మిల్లరును పూర్తిగా వదిలిపెట్టి క్రొత్త డాక్టరు ట్రీట్‌మెంట్‌తో బెన్ ప్రవేశించాడు. ప్రతి విషయంలో తల్లిదండ్రుల భక్తిగల ప్రార్థనతో దైవ చిత్తాన్ని కనుగొనుట బెన్ ఆశ్చర్యపడేవాడు. డాక్టరును ఎన్నుకొనుటతో స్పష్టమైన నడిపింపును పొందారు.

# 4. బెన్ క్రొత్త ఎముకల డాక్టరును దర్శించుట

డాక్టరు రీడ్ మంచి క్రైస్తవుడు. ఇప్పటికి క్రైస్తవుల పట్ల దయగాఉండి సేవచేస్తున్నారు. అసలు బెన్ తన గాయాన్ని తన కాళ్ళతో చూచుకోలేదు. ఆ గాయం శుభ్రంచేసి కట్టు కట్టినపుడు ఎముక బయటకు పొడుచుకొని వచ్చినట్లు చూచాడు. చర్మము పూర్తిగా కప్పబడలేదు. వెంటనే కళ్ళు తిరిగి కంగారుపడ్డాడు. నెమ్మదిగా అది చూడటానికి అలవాటయిపోయింది. మంచి భక్తిగల డాక్టరు గనుక ఆదరణలో బెన్ తల్లిదండ్రులకు సలహాలిచ్చేవాడు. ఆపరేషన్ కొరకు డా॥ వేగాను పరిచయం చేసారు. డాక్టరు వెగా మొదటిసారిగా అమర్చి ఊచకర్రలను చంకలో నడుచునట్లు ప్రోత్సహించారు. రెండు నెలలుగా జారెడు కుర్చీలో బ్రతికిన బెన్ జీవితాని మార్పు ఊరటను కల్గించింది. బలము మొత్తముగా ఎడమ కాలికి చెరకుండా జాగ్రత్తపడాలని తెల్పారు. 1978 సం॥లో క్రొత్త అనుభవంలో ప్లొరిడాలో ఎన్నో సంఘాలలో చిన్నారి బెన్ కొరకు ఎందరో ప్రార్ధనలు చేయసాగారు. బెన్ తల్లిదండ్రులు అనేకులను ప్రార్థించమని ప్రాధేయపడేవారు. బెన్ తల్లిదండ్రులకు మాత్రం అద్భుతం జరుగుతుందని ఆశాభావం కల్గి ఉండేవారు.

ఆ రోజుల్లో ఫ్లొరిడాలో బహిరంగ సభల్లో స్వస్థత ప్రార్థనలు జరుగుచుండగా శ్రీవ్ అనే సోదరుడు ఆ రాత్రి ప్రార్థించారు. ఆ శక్తివంతమైన ప్రార్థనా ఫలితంగా బెన్ పరిశుద్ధాత్మ శక్తిని పొందాడు. పరలోక భాషలో అన్య భాషలలో ప్రార్థించ సాగాడు కాలిలో అద్భుతం లేదుగానీ హృదయానికి వింత అధ్యాత్మిక జ్వాలల తాకిడి తాకింది. ఆ రాత్రి బెన్ జీవితానికి మరపురాని మలుపుగా మిగిలింది. ఆ బోధకుడు ఏమిచేస్తే అదే చేయాలనే తపన బెన్‌కు కల్గింది బెన్ కోరిక నెరవేరింది. అతని 13వయేట తన సాక్ష్యాన్ని బహిరంగంగా తెలియచేయగల్గాడు. పరిశుద్ధ పౌలుగార్కి తిమోతి సేవలో సహకరించిన రీతిగా బెన్ మైక్ శ్రీవ్ గారికి సేవలో సహాయపడేవాడు. ఆయనే బెన్ ఆరాధించే వ్యక్తిగా నుండి ఆత్మీయంగా దైవసేవలో మెళకువలెన్నో నేర్పించారు.

ఒక ఆదివారం తన కుటుంబంలో ప్రార్థనకు హాజరయ్యారు. అది అన్ని ఆదివారాలలో

ప్రత్యేకత సంతరించుకుంది. సంఘ పెద్దలలో ఒకరు బెన్ కొరకు భారంతో ప్రార్థించుట ఆరంభించారు. బెన్‌పై చేతులుంచి ప్రార్థించసాగారు. ఆ సమయంలో బెన్ అమ్మగారికి గొప్ప దర్శనం కన్పించింది. ఆమె చేతిలో ఎక్స్‌రే పట్టుకొని ఉంది ఆ ఎక్స్‌రేలో మూడు అంగుళాల ఎముక కన్పించకపోవడం గమనించింది. అది పాత ఎక్స్‌రేగా డాక్టరు గతంలో చూపినదే. అంతలో దారంవలె పాలరంగు తెలుపులో తెల్లని పదార్ధము కన్పించింది, ఆ కాలి ఎముకలోగల ఖాళీ భాగాన్ని ఆ తెల్లని పదార్ధము నెమ్మదిగా నింపుట చూచింది. పై ఎముకను క్రింది ఎముకతో కలుపుటకు అది సహకరించుట చూచింది. అది మెల్లగా పాకుతూ ఖాళీ ప్రాంతాన్ని నింపుతూ అద్భుత దర్శనంగా ప్రవచనముగా బెన్ తల్లి అవగాహన చేసికుంది. ఆ దృశ్యమును బట్టి బెన్ కాలు పూర్తిగా బాగుచేయు శక్తి దేవునికే ఉందని బెన్ పూర్తిగా గ్రహించాడు.

1977 అక్టోంబరు 17 నాటికి బెన్ పరిస్థితిలో ఎట్టి మార్పులేదు. ఎప్పటివలె ఊచకర్ర స్కూలుకు వెళ్ళుట తప్పలేదు. బెన్ తల్లిదండ్రులు ప్రార్ధనలకి వెళ్ళుట మానలేదు. గతంలో పసితనం నుండి ఆధ్యాత్మిక పాఠాలు నేర్పు బెర్తా పాస్టరమ్మగారు 30 సంవత్సరాలుగా నమ్మకంతో తన ఇంటిలో శుక్రవారం ఆరాధన క్రమంలో గొప్ప విశ్వాస వీరులుగా ఎందరో నిలుచుటకు ప్రోత్సాహాన్నిచ్చింది. ఆ రోజులో 80 సంవత్సరాల వృద్ధురాలుగా నున్నపుడు, ఎన్నో గొప్ప యవనస్తుల ఆరాధనలకు ప్రసంగికురాలిగా ఆహ్వానాలందుకొంటూ, మంచి సండేస్కూలు టీచరుగా పేరుంది. ఆమె జీవితంలో పరిశుద్ధాత్మ అభిషేకాన్ని అందుకొని అన్య భాషలలో మాట్లాడుట ఆరంభించిన తర్వాత తన ఇతర కార్యక్రమాలు ఆపింది. ఆమె ఎటూ వెళ్ళక ఏమీ తోచని సమయంలో దేవుడు ఆమెతో మాట్లాడారు. తన ఇంటిలోనే ప్రార్థనలు ఆరంభించమని చెప్పారు.

1957 సంవత్సరంలో నలుగురు సభులతో ప్రార్థనలు ఆరంభించారు. "నిరీక్షణ నిండిన ప్రార్థనా గుంపు" తన పూర్వ విద్యార్థులతో బెన్ అమ్మగారు ఒకరు గనుక ఆమె నమ్మిన పరిశుద్ధాత్మ అనుభవాలని సందేశాలని పూర్తిగా అవలంభించారు. బెన్ తల్లితో

పాటు చాలామంది స్వస్థతలు పొందారు, పరిశుద్ధాత్మ అభిషేకాన్ని అందుకున్నారు. ప్రార్థనా సమావేశాలు సభ్యుల సంఖ్య అధికంగా సంఘముగా మారింది. అది ఒక ప్రముఖ దేవాలయముగా రూపొందింది. దాని పేరు మారింది "నిరీక్షణా నిలయము." బెన్ తోబుట్టువులు, తల్లిదండ్రులు తమ కాలమంతా ఈ సంఘంలో సన్నిహితంగా నిలిచి ఆత్మీయంగా బలపడ్డారు.

అది అద్భుత ఘడియ. బెన్ కుటుంబం సంఘాన్ని చేరుటకు కాస్త ఆలస్య మయింది. చుట్టూ పరికించగా మరికొందరు సభ్యులు అప్పటికే ప్రార్థనలు ఆరంభించారు. బెన్ ఊచక్రలతో నడుస్తూ ఒక స్థలంలో కర్రలుంచి కుర్చీలో కూలబడ్డాడు. అతని కాళ్ళకు పాతకట్లు అసహ్యంగా ఉన్నాయి. ఆ పిండి కట్టు కాలుపై తన తోటి విద్యార్థుల వ్రాతలు మరీ అసహ్యంగా కనిపిస్తున్నాయి. కట్టులో నుండి వెలుపలిగా నున్న ఎడమకాలి వ్రేళ్ళు అటూ ఇటూ కదపడం బెన్‌కు కాస్త సర్దాగా చేసే పనిగా ఉండేది.

బెన్ హృదయంలో నిర్లక్ష్యత చోటుచేసికొనగా ఒక అరగంట వరకు ప్రార్థన చేయలేక చూస్తూ గమనించసాగాడు. విజ్ఞాపనా ప్రార్థనా భారం అధికం కాగా ఆ ప్రాంతమంతా గొప్ప ప్రశాంతతతో దైవసన్నిధి ఆవరించింది. క్రీస్తు మెల్లగా ఆ గదిలో సంచరిస్తున్న వింత భావం బెన్ మదిలో మెదిలింది. అకస్మాత్తుగా పాస్టరమ్మ గారైన వృద్ధురాలు బెర్తాకు గతంలో 1957 సంవత్సరం క్రీస్తు అందించిన సందేశంలో ఆమె ఆత్మీయ జ్వాలల ఉనికి పొందింది. ఆమెకు దేవుని దర్శనం కల్గింది. ఆ గదిలో వారంతా మోకరించి విజ్ఞాపన చేస్తుండగా క్రీస్తు స్వయంగా నడుస్తూ ప్రతి ఒక్కరినీ తాకుతున్న వేళలో పాస్టరమ్మగారిని తాకగా ఆమె ఆపకుండా దుఃఖంలో మునిగిపోయింది. నేలమీద పడిపోయింది. మోకాళ్ళపై కార్పెట్ మీదగా మెల్లగా ప్రాకుతూ బెన్ కూర్చున్న స్థలాన్ని సమీపించింది. ఆ తర్వాత బెన్ కాళ్ళను చేరింది. ఆమె ప్రార్థించుట ఆపలేదు. ఆమె భావంలో ఆమె స్వంత కాలు భయంకరంగా చిదికిపోయి అసహాయ స్థితిలో ఉన్నట్లు భావించింది. బెన్ బాధ, తన స్వంత బాధగా తలంచింది. ఆమె మెల్లగా బెన్ కాలివైపుగా వంగింది. ఆమె

వృద్ధాప్యంలో మడతలుగల ముఖంలో కళా హీనమైన కాళ్ళతో నుండి అవిరామంగా కన్నీటి ధార బెన్ కాళ్ళను తడుపుతుంది. సన్నగా వణుకుచున్న చేతులు చాచింది. అదే చేతులతో కట్టుకట్టబడిన బెన్ ఎడమకాలిని తాకింది. చాలా క్లుప్త ప్రార్థనయేగా అని అతి శక్తివంతమైన అణు బాంబును మించిన బలంగల నీతిమంతుని ప్రార్థన, బలము గలదైనట్టి ప్రార్థన చేసింది.

ఆమె బిగ్గరగా ఏడుస్తూ అరుస్తూ పరిశుద్ధాత్మ ఉనికితో చేసిన ప్రార్థనగా బెన్ గ్రహించాడు, “ఓ దేవా, ఈ చిన్న బాలుడైన బెన్‌కు క్రొత్త ఎముకను ఇవ్వండి. నీ వాక్యాన్ని మన్నించి గౌరవించి అతనికి క్రొత్త ఎముకను ప్రసాదించండి.” ఆ ప్రార్థన చేయుచుండగా బెన్ కాలిలో ఏదో సంచలనము ప్రారంభమైంది. వెచ్చని స్పర్శ తాకిన అనుభవం. ఏమిటో తోచని అనుభవంతో బెన్ ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. బెన్ భావంలో ఒకటే అర్థమయింది, అందరి ప్రార్థనల ఫలితంగా ముఖ్యంగా పాస్టరు బెర్తా ప్రార్థనా సమయంలో దేవుడే స్వయంగా ఆమె ప్రార్థనలో అడినట్లుగా క్రొత్త ఎముకను బెన్‌కు ప్రసాదించారని దృఢంగా నమ్మాడు. హల్లెలూయా, అత్యంత ఆశ్చర్యకరమైన అసాధారణమైన అద్భుతం! “... నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదైయుండును” (యాకోబు 5:16).

బెన్ భావంలో విజ్ఞాన ప్రార్థనల ప్రభావము కాంక్రీటుపై పడు సుత్తి దెబ్బల ప్రభావమే.ు కొన్నిసార్లు ఎన్నో దెబ్బలు కొట్టవలసి ఉంటుంది. ఒక్కొక్కసారి చివర దెబ్బ ఎవరో వేస్తారు, అపుడు కోరిన ఫలితాన్నిస్తుంది. ఈ అనుభవం ఎందరో కృషి ఫలితం పునాదిగా ఉంటుంది. చివరి దెబ్బ ఒక్కటే దానిని చైతన్యాన్ని ఇవ్వలేదని గ్రహించాలి. అదే రీతిగా ఎందరో ప్రార్థించగా చివరిగా పాస్టరమ్మగారి ప్రార్థన ప్రత్యేక సమయంలో ఫలితానికి గురి కల్గి ఉంది. ఏది ఏమైనా దేవుని చిత్తంలో ఆయన జరిగించిన అద్భుతమే. డాక్టర్లు చెప్పినట్లు బెన్ నడుచుట అసాధ్యమన్న సత్యానికి వ్యతిరేకంగా క్రీస్తు భక్తుల ప్రార్థనల ఫలితంగా ఏ ఇంజక్షన్, ఆపరేషన్ లేకుండా దైవికంగా దేవుడే సృష్టించిన

ఎముకను బెన్ కాలిలో అమర్చారు.

జారెడు కుర్చీని వదలి నడిచి వేదికను ఎక్కుటకు రంగం సిద్ధం చేసింది దేవుడే. బెన్ చేతికర్రలతోనే ప్రార్థన తర్వాత కారు చేరాడు. ప్రార్థనలో పాల్గొన్న వారందరికీ బెన్ కాలిలో అద్భుతం జరిగిందని పూర్తిగా అర్ధమయింది. అయితే దానికి సరియైన ఋజువు కావాలి.

## 5. కనికరమే బెన్ స్వస్థతకు ఆధారము

కనికరమునకు సరియైన అర్థం ఏమనగా ఇతరులకు సహాయపడాలనే తీవ్ర వాంఛలో శ్రమపడుట. అది సహాయ పడుటకుగానీ, లేదా సహాయ సహకారాల కనికరం కొరకై తలంచిననవచ్చుట గానీ చేయు ప్రక్రియ. ఇతరులతో కలసి శ్రమపడుట. "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6 ). విశ్వాసంలో క్రీస్తును చేరిన వారికి స్వస్థత లభించింది. యాయీరు కుమార్తె బ్రతుకుట శతాధిపతి మాటమాత్రం సెలవిచ్చు సేవకుడు బ్రతుకుతాడని నమ్మాడు (మార్కు 5:22). 12 సంవత్సరాలుగా బాధపడుతున్న రక్తస్రావ రోగి స్వస్థత (మత్తయి 8:5-7). బెతస్థ కోనేరు వద్ద 38 గంట లలో స్వస్థపడుట (మత్తయి 9:22). పుట్టి గ్రుడ్డివాని స్వస్థత (యోహాను 5:1-8). దీనులను బాగుచేయుట వీటినిబట్టి దేవుడు సార్వభౌముడు. ఏదైనా చేయగలరు, ఏదైనా కోరగలడు. ఎవరి ప్రమేయం లేకుండా గొప్పకార్యాలు తనకు తోచిన రీతిగా చేయగలడు.

మానవుల స్వల్ప తెలివిలో ఏదో ఆలోచిస్తాడు, అల్ప విశ్వాసము ఒక్కటే స్వస్థతకు ఆటంకాలు కాదు. మరెన్నో కారణాలుంటాయి. క్రీస్తు చేసిన అద్భుతాలలో దయ, కనికరం చోటు చేసుకున్నాయి. విశ్వాసం వల్ల అద్భుతాలు సాధ్యము కావచ్చుగానీ ఆ అంశం మాత్రమే కారణము కాదు.

స్వస్థత పట్ల దేవుని ప్రధాన ఉద్దేశం (ద్వితీ 25:3) : ఒక వ్యక్తి 39 దెబ్బలు భరించుట తప్పు చేసిన వ్యక్తికి తగునని మోషే ధర్మశాస్త్రం తెలుపుతుంది. క్రీస్తు పొందిన దెబ్బలచే స్వస్థత లభిస్తుంది. దయతో నిందితుని నేరస్తులను 39 దెబ్బలు కొట్టుట ఆనవాయితి (2 కొరింథీ 11:24). క్రీస్తును కొట్టిన కొరడా దెబ్బలు శరీరాన్ని చీల్చింది (యెషయా 53:8). ఆయన వికార స్వరూపం పొందునంతగా గాయపడ్డారు. స్వరూపము

కోల్పోయాడు, కేవలము క్రీస్తుకు మానవాళిపై గల దయ, కనికరము వలననే. క్రీస్తు అనేకులను స్వస్థపర్చుటలో కీలక భావం. ఏమనగా వారి బాధలతో పాలివాడగుటయే, అంతటి కనికరం దయ క్రీస్తులోనె ఉంది. వ్యాధులతో బాధలతో నిలిగిపోవాలని క్రీస్తు ఏనాడూ కోరలేదు. ఆ రీతిగా దేవుడు సృష్టించలేదు. ఆదాము హవ్వల పాప స్వభావం వల్ల క్రీస్తు లేఖనాలు నెరవేరుటకు స్వస్థతలు చేయలేదుగానీ, ప్రతివారి బాధలు క్రీస్తును బాధించుట చేతనే. తన పిల్లల బాధలు గుర్తించినవాడు కనుకనే క్రీస్తు మన శ్రమలలో పాల్గొనెను (హెబ్రీ 4:15).

## విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ

విశ్వాసము ప్రేమ వల్లనే క్రియ చేస్తుంది. నిజమైన కనికరము వల్లనే ఇతరుల క్షేమాన్ని కోరగలము. క్రీస్తు స్వస్థతలు చేసినపుడు ఎట్టి దయ, ప్రేమ కల్గియున్నాడో అట్టి ప్రేమ పాస్టరు బెర్తా బెన్ పట్ల చూపినందువల్ల అట్టి ప్రేమతో నిండిన హృదయ భాష విని క్రీస్తు బెన్‌కు స్వస్థతనిచ్చాడు. క్రీస్తుకు దేవుని రాజ్యవారసులగుట అభీష్టం (లూకా 12:32). క్రీస్తు రాజ్య వారసులగుటకు స్వస్థత ఒక భాగము. విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ వీటిలో ప్రేమ శ్రేష్టమైనది. క్రీస్తు ప్రేమకు అవధులు లేవు (1 కొరింథీ 13:13). సంపూర్ణ సమర్పణతో, నిర్మల హృదయంతో సరియైన దృక్పధాలతో అందుబాటులో ఉన్న కనికరం, జాలి గలవాడైన వారికొరకు దేవుడు ఎదురు చూస్తున్నాడు.

## బెన్ అద్భుత స్వస్థతకు ఎక్స్‌రే నిరూపణ

అది 1977 నవంబరు 3. ఎంతో ఆశతో నిరీక్షణతో ఆస్పత్రిలో ఎక్స్‌రే కొరకు బెన్ తల్లితో చేరాడు. కనిపెట్టు గదిలో కనిపెట్టు సమయంలో నర్సు కేక వినిపించింది. కాలు అన్ని కోణాలలో ఎక్స్‌రేలు తీసారు. డాక్టరుగారి దగ్గరకు వెళ్ళవలసిన రెండు పర్యాయాలు రానందుకు డాక్టరు చిరాకు కనపర్చాడు. 1977 సెప్టెంబరు 15 – 1977 నవంబరు 3 వరకు కనీసం 48 రోజులు డాక్టరు బెన్‌కు చూడలేదు. డాక్టరు మొదటిగా బెన్, అతని తల్లిని చూడగానే బాధ్యత తెలియనివారని కోప్పడ్డాడు, అంతలో తల్లి "అయ్యా

దేవుడు బాగుచేస్తానని దర్శనమిచ్చినందున నమ్మామండి” అని చెప్పగానే, “అమ్మా, కాలు ప్రతిసారి శుభ్రముచేసి కట్టు కట్టకపోతే గాయం చెడిపోయి కుళ్ళిపోయి మొత్తం కాలు తీసివేయవలసి ఉంటుంది అది తెలుసా?” నిజానికి నికార్సయిన ప్రతిఫలముంది. డాక్టరు తెల్పిన నిరుత్సాహకరమైన విమర్శలకై కాస్త నీరసముతో ఉన్న బెన్ చేయితాకి వాళ్ళ అమ్మ విశ్వాసంతో ప్రార్థించింది. మెల్లని స్వరంతో నిశ్చల భక్తితో పెదవుల కదలకను బెన్ చూసాడు.

ప్రభువా, నీవిచ్చిన దర్శనంలో నీవు బెన్‌కు స్వస్థతనిచ్చావు. ఆ వాగ్దానం నీవిచ్చినదిగా నమ్మాము. నీ వాగ్దానం బట్టి పోగొట్టుకున్న బెన్‌కాలు పొందు తున్నామని ఆశతో ఉన్నాము. ఈ స్థితిలో కూడా మా విశ్వాసాన్ని మేము వదలము. నిన్ను నమ్ముతున్నాము. ఓ సైతానా, మా విశ్వాసానికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి మాటను యేసు నామములో ఖండిస్తున్నాను, వెనుకకు పో.” బెన్ తల్లితోపాటు తలవంచి డాక్టరు ఎక్స్‌రే ఫలితాలకై కనిపెట్టసాగారు. కొన్ని నిమిషాల్లో డాక్టరు లోపలినుండి వచ్చి బెన్‌ను సమీపించాడు. మరింత కోపంతో తనకు తోచినట్లు తిట్టగలరని భయంతో కనిపెట్టుచున్నారు, ఇంతలో ఎంతో విభిన్నంగా ప్రశాంతమైన డాక్టరు ముఖం చూచి అశ్చర్యచకితులయ్యారు. అద్భుతాన్ని చవిచూచిన అనుభవం ముఖంలో కొట్టొచ్చినట్లు కన్పించింది.

డాక్టరుగారికి మాటలు తడబడ్డాయి, ఆశ్చర్యంగా చూస్తూ, “గాడ్విన్ అమ్మగారూ, ఏ రీతిగా వివరించాలో నాకు నోరు రావడంలేదు. బెన్ కాలు ఎక్స్‌రేలో గణనీయమైన గొప్ప మార్పు కన్పించింది. గతంలో పరీక్షలకు విభిన్నంగా ఉందని ఆశ్చర్యపడుతున్నాను.” డాక్టరుగారు బెన్‌తోపాటు వారి తల్లితో ముగ్గురూ కలసి ఎక్స్‌రేను చూడసాగారు. డాక్టరుగారు వేగ సూచికతో చూపిస్తూ ఎక్స్‌రేలో వివరాలను చెప్పాలని ఆరంభించగానే బెన్ అమ్మ చెప్పింది “నేను తలంచిన రీతిగా చెప్పాలని ఉందా?” అని అడిగింది. హల్లెలూయా! డాక్టరుగారు ఆనందంగా చెప్పిన గొప్ప సత్యమేమనగా బెన్ కాలు గాయంలో ఖాళీగానున్న స్థానంలో క్రొత్తగా 3 అంగుళాల ఎముక స్పష్టంగా కన్పించింది. వెంటనే బెన్ ఆశ్చర్యంతో

తల్లి భుజముపై తల ఆనించి “అమ్మా, యేసు నిజంగా అద్భుతం చేసాడు.” ఒక్కసారిగా ఎగిరి గంతువేసింది వాళ్ళమ్మ. బెన్ వాళ్ళ అమ్మ చేతులు పైకెత్తి దేవునికి స్తోత్రం అంటూ కేకవేసింది. ఆనంద బాష్పాలు ముఖాన్ని తడిపేసాయి. డాక్టరు మాత్రం ఒక మూల నిలచి బెన్, వాళ్ళమ్మ ఆనందోత్సవాలను ముచ్చటగా చూడసాగారు. డాక్టరు వైద్యానుభవంలో చవిచూచిన ఈ గొప్ప వింతను తలస్తూ “గాడ్విన్ అమ్మగారు నీకు నిజంగా గొప్ప విశ్వాసముంది” అని ప్రశంసిస్తూ ఆమె నమ్మిన దేవుడు గొప్ప వైద్యుడు అనే భావాన్ని కనపరచాడు. ఈ వార్తను ఎంత త్వరగా బెన్ నాన్నగారికి, పాస్టరుగారికి చేరాలో అంత త్వరగా అందింది. అంతా ఆనందించారు.

1997 నవంబరు నెలలో మరొకసారి సెయింట్ జోసఫ్ ఆస్పత్రిలో చెకింగ్ చేయాలని డాక్టరు ఆదేశించారు. డాక్టరు వేగా, బెన్ కాలుకున్న కట్టు విప్పారు. గతంలో ఇమిడ్చిన రెండు ఇనుప చువ్వలను ఊడబెరికేసారు. క్రొత్తకట్టు వేసారు. 1979 నవంబరు 28 వరకు చిన్న కాట్టు తేలిగ్గా వేసారు. ఇక ఊచకర్రలతో పని లేకుండా సామాన్యంగా నడచుటకు సాధ్యమైనదని బెన్ పరమానందభరితు డయ్యాడు.

ఇక సంపూర్ణంగా అతని కాలు స్వస్థత పొందింది. ఇది చూచిన డాక్టరు క్రైస్తవ విశ్వాసి కావున అసలేమాత్రం సందేహించలేని రీతిగా జరిగిన అద్భుతకార్యం పట్ల గొప్ప సాక్షిగా మారాడు. అతని విశ్వాసంతో సంచలనం ఆరంభమైంది. ఆ డాక్టరు వద్ద పనిచేసే వ్యక్తి, బెన్ తల్లికూడా ఇంటి పనుల్లో సహాయపడేది. బెన్ కుటుంబంలో విశ్వాసము వారి నిరీక్షణ, వీరి అచంచల దాక్షలో క్రీస్తు వాగ్దానాలు నమ్ము రీతిని పనమ్మాయి సాక్ష్యము ద్వారా డాక్టరు కూడా గొప్ప విశ్వాసిగా మారారు. బైబిలు చదువుట ఆరంభించారు. బైబిలు వాగ్దానాలు, అద్భుతాలు నమ్మి చర్చికి వెళ్ళుట ఆరంభించాడు. నమ్మకంతో విశ్వాసంలో సాగిపోయాడు.

దేవుని బిడ్డలకు దేవుడు విజయాలను ప్రసాదించినపుడు సైతానుకు ఆగ్రహం చెలరేగి వారిని ఎట్లైనా నిరాశలోకి దించాలని వారి ఆనందాన్ని వారు సాక్ష్యము

ద్వారా వాక్యం ద్వారా దేవుని నామాన్ని ఘనపర్చుట సహింపలేదు. వెనువెంటనే శ్రమలను ప్లాను చేయుట సైతాను కర్తవ్యము. చిన్న బాలునిదైన బెన్ అద్భుత స్వస్థత ఆ సంఘానికి విజయకారణమైనందున సమయం కోసం పొంచియున్న సైతాను బెన్ ఆడుకునే సమయంలో 1977 సంవత్సరం, క్రిస్టమస్ కాలంలో ఫుట్‌బాల్ ఆటలో ప్రక్క ఇంటి స్నేహితుడు కాలిపై తెలియత ఆటలో ఒత్తిడి తెచ్చిపెట్టాడు. వెంటనే చాలా నొప్పి ఆరంభమైంది. 1978 జనవరి 5వ తేది తిరిగి డాక్టరు వెగాగారి వద్ద ఎక్స్‌రే తీయించారు. క్రొత్త ఎముక చిట్లిందని తెల్పారు. రెండు వారాలు స్కూలుకు వెళ్ళుట మానుకోవలసి వచ్చింది. చాలా దినాలు బెంగతో బెన్ గడిపాడు. కాని తల్లి ప్రార్థన, బెన్ విశ్వాసంవల్ల అతి త్వరలో కొద్ది వారాలలో సక్రమంగా ఎముక అమరుట వల్ల బెన్ సాక్ష్యము స్థిరంగా నిలిచి విశ్వాసంతో స్థిరపడ్డాడు.

ఇక సాధారణ బాలుని వలె బెన్ ప్రతి ఆటల్లో ప్రవేశించి సర్దాగా ఆనందిస్తూ తన హైస్కూలు జీవితాన్ని ఆహ్లాదంగా గడిపేవాడు. బాస్కట్‌బాలు, ఫుట్‌బాలు సాఫ్టుబాలు, వాలీబాలు, సాకరు, స్కేటింగు వంటి ఆటలలో పాల్గొని ఎన్నో అవార్డులు, బహుమతులను పొందాడు. ఫ్లోరిడా స్టేటులో బాస్కెట్‌బాలు ఆటలో క్రైస్తవ స్కూలు విద్యార్థుల మధ్య అవార్డు పొందు భాగ్యము దేవుడు బెన్ కాలు పట్ల అద్భుతము చేయుట వలననేనని బెన్ స్తుతించాడు. నేడు బెన్ రెండు కాళ్ళు ఒకే పొడవు కల్గి కుంటితనం పోయింది. నొప్పి కూడా ఏనాడూ రాలేదు. డాక్టర్లంతా కుంటివాడిగా బెన్ జీవించాలని నిర్ణయించగా దేవుడు క్రొత్త ఎముకనిచ్చి తన సేవకొరకు పాత్రగా సిద్ధపర్చారు. దేవునికే స్తుతి, మహిమ.

## బెన్ దేవుని గొప్ప పిలుపు గ్రహించుట

బెన్ జీవితంలో గొప్ప సాక్షిగా ఉండాలనే తపనను అతని తల్లిదండ్రులు పాస్టరుగారు సంపూర్ణంగా గ్రహించారు. ఎవరూ బెన్ జీవితంలో ఎలా ఉండాలో సలహాలేమీ ఇవ్వలేదు. పూర్తిగా బెన్ సంపూర్ణంగా స్వచ్ఛందంగా తనకు తానుగా దేవుని సేవ పిలుపు అందుని దేవునికి మహిమ తేవాలని ప్రార్థించారు. అది 1983 సంవత్సరం 13వ యేట గతంలో

పసిప్రాయంలో ప్రార్థించి దర్శనాన్ని పొందిన సువార్తికుడైన మైక్ శీవ్ బెన్‌కు సంపూర్ణ స్వేచ్ఛ, ప్రోత్సాహాన్ని వేదికను ఇచ్చి ప్రసంగీకునిగా నిల్పాడు.

ఆ సేవకునితోపాటు సెలవు దినాలలో వివిధ రాష్ట్రాలలో సేవ చేయుటకు ఉత్సాహంతో తరలి వెళ్ళేవాడు. టెన్నిస్, నార్త్ కారోలీనా ప్రాంతాలలో జరిగిన ఉజ్జీవ సభలకు బెన్ వెళ్ళి పాటలు పాడుచూ దేవుని ఆరాధించు సమయంలో డ్రమ్ము వాయించేవాడు. గొప్ప పరిశుద్ధాత్మాభిషేకంతో ఎందరో విశ్వాసులు ఆత్మీయ బలాన్ని పొందిన వాతారణంలో గడిపి తిరిగి రాగానే ఆగస్టు నెలలో, పాస్టరు బెర్తా సువార్త సేవానుభవాలన్నీ సంఘానికి వివరించమని అడిగారు. వేదికను ఎక్కిన ప్రసంగించాలని ప్రేమతో హెచ్చరించారు. ఆ రోజు 50 మంది సభ్యుల మధ్య వేదికపై నిలబడి దేవుడిచ్చిన ధైర్యంతో ప్రసంగించే అనుభవం బెన్ జీవితంలో మరపురానిది. వేల మంది శ్రోతల మధ్య బిల్లీ గ్రాహంగారున్నట్లు బెన్ తన స్థానంలో నిలబడుట దేవునిలో అతిశయించుట నా అనుభవం అన్నారు. అదే అతని ప్రథమ ప్రసంగము. ఆ తర్వాత 1987లో గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే పాస్టరు బెర్తాగారు తన ప్రార్థనా కూడికలతో ప్రసంగించవలసినదిగా బెన్‌కిచ్చిన ప్రోత్సాహంవల్ల నేడు గొప్ప ప్రసంగీకుడయ్యాడని ఎల్లప్పుడు కృతజ్ఞత కల్గి ఉండేవాడు, తన స్కూలు టీచర్లు, ప్రిన్సిపాలుగారు ఒకవైపు, పాస్టరు తల్లిదండ్రులు మరొకవైపు ఆత్మీయంగా బెన్ ఆత్మీయాభివృద్ధికి కారకులు. బెన్ హైస్కూలు విద్య పూర్తయిన రెండవరోజు గతంలో ప్రార్థించిన సువార్త సేవకుడగు మైక్ శ్రీవ్ దగ్గర మరలా సువార్త సభల్లో సహకరించసాగాడు.

అది 1990 సెప్టెంబరు నెల. బెన్ స్వయంగా ఎవరి సహాయం లేకుండగానే తన సొంతంగా సువార్త సేవ ఆరంభించాడు. ఈ రీతిగా 1994 అగస్టు వరకు కొనసాగింది. ప్రభువు ప్రత్యేక పిలుపును బెన్ అంగీకరించి అలబామాలో అసిస్టెంటు పాస్టరుగా పదవిని స్వీకరించాడు. ఆ తర్వాత 1999 ఫిబ్రవరిలో తన మామగారి సేవను అందుకున్నాడు. ఆ సంఘంలో 33 సుదీర్ఘ సంవత్సరాలు పదవీ విరమణ చేసిన మామగారి సేవ

కొనసాగించుట గొప్ప ధన్యతగా భావించాడు. ఆమెరికాలో సగభాగం తిరుగుచూ వందలకొలది సంఘాలలో సాక్ష్యమిస్తూ సువార్త బోధిస్తూ క్రీస్తును ఘనపర్చుట గొప్ప ఆధిక్యతగా భావిస్తున్నాడు. కోస్తారికా, కెనడా, మెక్సికో, రష్యా, వంటి ఇతర దేశాలలో సువార్త సేవచేసారు.

కేవలము 40 సంవత్సరాల వయస్సులో ఇంత ఘన సేవ జరిగించి అనేక ఆత్మలను సంపాదించు గొప్ప భాగ్యమిచ్చిన ఆ ప్రభువు ప్రశంసనీయుడు. బెన్ చెప్పు సాక్ష్యము స్పష్టమైనది. దైవిక స్వస్థత చాలా వాస్తవమైనది. క్రీస్తు ప్రభువు నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా నుండువాడు (హెబ్రీ 13:8). 2000 యేళ్ళ క్రితం క్రీస్తు చేసిన అద్భుతాలు నేటికి నిజముగా జరుగుట ప్రభువు మాట నెరవేర్పు. ఆ రోజుల్లో రక్షించిన రక్షకుడు ప్రతి వ్యక్తిని ఒకే రీతిగా ప్రేమించేవాడు క్రీస్తే. హద్దులు, షరతులు లేకుండా ప్రేమించువాడు క్రీస్తే. క్రీస్తు అందించు దీవెనలన్నీ పొందుట మన కర్తవ్యము. స్వస్థతనిచ్చు సమర్థుడు, స్వస్థతనిచ్చుటకు త్వరపడు వాడని ఆయన వాక్యాన్ని అందుకొనుటకు అందుబాటులో వారికొరకు ఆశిస్తున్నాడు.

## స్వస్థత పొందుట దేవుని చిత్తమేనా?

దేవుడు తన బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని స్వస్థత పొందాలని కోరుచున్నాడు. భూమిమీద తన చిత్తం జరగాలని ఆశిస్తున్నాడు (మత్తయి 6:10). పరలోకంలో రోగాలు లేవు, పాపము బట్టి వ్యాధులు రావచ్చు. ఆత్మ అభివృద్ధి శరీరాభివృద్ధి కూడా కావాలని భక్తులు చెప్పారు. తండ్రిగా బెన్ చెప్పిన మాట ఏదనగా బిడ్డలు బాధతో ఉంటే సహించలేదని వారి బాధలు రూపుమాపుటకు ఏదైనా చేయుటకు తండ్రి సిద్ధంగా ఉండగలడు ఇహలోకపు తండ్రి అంతటి ప్రేమ కలిగి యుండగా పరలోకపు తండ్రికి ఎంత ప్రేమ కలిగి ఉండవచ్చునో ఊహించగలము. “పరలోక మందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును” (మత్తయి 7:11). యేసు కుష్టువానిని సమీపించినపుడు “ప్రభువా, నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా

చేయుగలవు" అని ప్రాధేయపడ్డాడు. "నాకిష్టమే శుద్ధుడవుకమ్ము." ఇదే క్రీస్తు జవాబు. వెంటనే కుష్టు వ్యాధి కుదిరి పోయింది. (మత్తయి 8:2-3).

"కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనను కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడైయున్నాడు" (2 పేతురు 3:9). అందరూ రక్షింపబడాలని నశింపరాదని పశ్చాత్తాపపడాలని క్రీస్తు ఆశ. విశాల మార్గం ఎన్నుకున్న వారెందరో ఉంటున్నారు. స్వస్థత నిరాకరించే వారు అంతే. ఎవరు ఇష్టతతో దేవుని ఆశ్రయించి నమ్ముతారో వారికి అన్నీ లభిస్తాయి.

"దేవుడైన యెహోవా సూర్యుడును కేడెమునైయున్నాడు. యెహోవా కృపయు ఘనతయు అనుగ్రహించును. యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన ఏ మేలును చేయకమానడు" (కీర్తన 84:11). ఏమాత్రము సందేహింపక దేవుడందించు స్వాస్థ్యాన్ని అందుకోవాలి. దేవుని ఆశీర్వాదాలు పొందాలంటే కొన్ని షరతులున్నాయి. ఆయన ప్రేమ షరతులు లేనిది. మనపై ఆశీర్వాదాలు కుమ్మరింపబడాలంటే విధేయత కావాలి.

## 6. క్రీస్తు అందించే ఆశీర్వాదానికి షరతులు

క్రీస్తు ఔన్నత్యాన్ని గ్రహించాలి, బెన్ కాలు కారు ప్రమాదంలో చిదికిపోయిన నాటినుండి అద్భుత దేవునిపై సంపూర్ణ నమ్మకముంచి ఆయన గొప్పతనాన్ని ఆరాధించేవాడు. గర్భంలో 206 ఎముకలు ఎదుగుటకు సమర్థుడైన దేవుడు చిన్న ఎముకను సృష్టించి బెన్ కాలు సరిచేయలేడా అంటూ నమ్మాడు. దేవుని చిత్తంలో ఏదీ అసాధ్యం కాదు, ఏదీ క్లిష్టపరిస్థితి కాదు, అసాధ్యాలగు సమస్యలన్నీ దేవునికి సాధ్యమే. మన ఉచ్ఛ్వాస్వనిశ్వాసాల వంటి సులభమైనది. సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామి దేవుడే. నీ దృష్టిలో క్లిష్టపరిస్థితులు లేవు.

“యెహోవా, ప్రభువా సైన్యములకధిపతియగు యెహోవా అను పేరు వహించువాడా, శూరుడా, మహాదేవా, నీ యధికబలము చేతను చాచిన బాహువు చేతను భూమాయకాశములను సృజించితివి, నీకు అసాధ్యమైనదేదియు లేదు. నీవు వేవేలమందికి కృపచూపుచు, తండ్రుల దోషములను వారి తరువాతివారి పిల్లలు ఒడిలో వేయువాడవు. ఆలోచన విషయములో నీవే గొప్పవాడవు, క్రియలు జరిగించు విషయములో శక్తిసంపన్నుడవు, వారి ప్రవర్తనలనుబట్టి వారి క్రియ ఫలమును బట్టియు అందరికి ప్రతిఫలమిచ్చుటకై నరపుత్రుల మార్గములన్నిటిని నీవు కన్నులార చూచుచున్నావు” (యిర్మీయా 32:17-19). దేవునికి అసాధ్యమైనది ఏమీలేదు. బెన్ భార్యను వాళ్ళ తల్లి గర్భంలో నుండగా 1969 సంవత్సరంలో వింత కణితి 10 పౌనులు కల్గినది గర్భ సంచిలో పెరుగుట డాక్టరు తెల్పారు. అది ఆపరేషన్ ద్వారా సాధ్యమన్నారు. ఆపరేషన్ చేస్తే గర్భంలో పిండానికి ప్రమాదమవుతుంది. బెన్ మామగారు,పెంతుకొస్తు పాస్టరుగారు,రేమండ్‌గారు, భార్య పాయి బోల్టన్‌గారు ప్రార్థన ద్వారా అద్భుతంగా ఆపరేషన్ జయకరమగుటతో పాటు పిండము సక్రమంగా పెరిగి, మంచి బిడ్డను పొందారు. ఆమె బెన్ భార్యగా అద్భుత పాపగా పెరిగింది. దేవుని మహిమపర్చు రీతిగా వీరి కుటుంబాల్లో అద్భుతాల

పరంపరలు చవిచూచారు.

బెన్ ఆత్మీయ జీవితానికి తోడుగా ఒక అద్భుతం ద్వారా బ్రతికిన భార్యను బట్టి దేవుని ఘనపరుస్తాడు. మనలను ప్రేమించిన వారికి అద్భుతం జరగాలంటే సమస్య ఎంత పెద్దదో అనే సమస్య కాదు. దేవుడెంత గొప్పవాడోనని గుర్తించాలి. దేవుడు ఒక్క మాటతో సృష్టినంతా కలుగజేసిన శక్తివంతుడు. ఏ బాధనయినా, వ్యాధినయినా దేవునికి అసాధ్యమా! మన సమస్య ఎంత గొప్ప పర్వతమంతది అని అనుకొనుటకన్నా ఎంత గొప్ప దేవుడు మనకున్నాడు! అని ధ్యానించాలి.

## ఆటంకాలను అధిగమించాలి

రక్తస్రావ రోగి క్రీస్తు వస్త్రపు అంచును ముట్టాలని విశ్వాసంతో చేరింది క్రీస్తు గ్రహించి ఆగారు, "ఎవరు నన్ను ముట్టుకున్నారు?" అని ప్రశ్నించాడు. ఆ స్పర్శ అందరి వంటిది కాదని క్రీస్తు గ్రహించాడు (మార్కు 5:25-31). ఆ స్పర్శలో అచంచల విశ్వాసం, నిస్సహాయత నిండి ఉంది. ఎందరో డాక్టర్లను దర్శించిన తరువాత నిరాశతో క్రీస్తే బాగుచేయగలడని నమ్మింది. చాలాసార్లు దేవుని దగ్గరకు సాధారణంగా అలవాటుగా చేరుట జరుగుతుంది. ఎంత శ్రద్ధతో ఆసక్తితో నిరీక్షణతో అవసరత కోసం ప్రార్థిస్తున్నామో గమనించుటకై జవాబు దేవుడు ఆలస్యం చేస్తాడు. ఆసక్తిగల ప్రార్థనలు బైబిలులో చూడగలము.

హన్నా సంతానము కొరకు దుఃఖంతో ప్రార్థించగా ఏలీ ఆమె త్రాగిందన్నాడు కాని, దేవుడు ఒక్క బిడ్డతోపాటు 7 మందిని సంతానంగా ఇచ్చాడు (1 సమూ 1:9-17). మన ఒడిలో జవాబులు దేవుని నుండి రావాలని కోరుకుంటాము. రక్షణానుభవానికి ఎంతో తపనతో కూడిన ప్రార్థన, పరిశుద్ధాత్మ అనుగ్రహం కావాలన్నట్లు స్వస్థతకై కూడా అట్టి దీక్ష కావాలి. దుప్పి నీటి కొరకు గల తపన విశ్వాసికి కావాలి ఎన్నో ఆటంకాలు ఉంటాయి. కాని అడ్డంకులు, ఆటంకాలు ఛేదించుకుని విశ్వాసంతో సాగిపోవాలి.

## విశ్వాసాన్ని పోషించాలి

సందేహాలను మాడ్చాలి లేదా రూపుమాపాలి. యోబు అనుభవంలో అతని స్నేహితులు ఎన్నో సలహాలను ఇచ్చారు. అవి పాటించినట్లైతే తిరిగి దేవుడిచ్చిన రెట్టింపు దీవెనలన్నీ పోగొట్టుకొనేవాడు. బెన్ భార్య మొదటిసారిగా నాతానును గర్భములో నుండగా ఎందరో నిరుత్సాహకరమైన అనుభవాలు పంచుకొనేవారు. కొందరు మాత్రమే ఆశావాదంగా ఉండేవారు. క్రీస్తు ఇచ్చింది పిరికి ఆత్మ కాదు గానీ శక్తి, ప్రేమ మరియు నిబ్బరమైన మనస్సు అద్భుతంగా 5 గంటల వ్యవధిలో సుఖ ప్రసవంతోపాటు మంచి బాబును పొందింది.

సాధారంగా డాక్టర్ల రిపోర్టు నమ్ముతాము గాని దేవుని వాగ్దానాలు నమ్మలేము (సంఖ్యా 13). మోషే 12 మంది గూఢాచారులను పంపినపుడు 10 మంది నిరాశ తెచ్చారు గాని, ఇద్దరు నల్లని ద్రాక్షలు తెచ్చారు. 10 మంది సాక్షాన్ని నమ్మాము, యెహోషువా కాలేబు మాత్రము మనం స్వాధీనపర్చుకొనగలము. వారిద్దరు అధిగమించగల సమర్థులుగా సవాలు చేసారు. ఆ దేశస్తులు రాక్షసులుగా కన్పించారు. తప్పుడు రిపోర్టు నమ్మారు. అందువల్ల 11 రోజుల ప్రయాణం 40 సంవత్సరాలు పట్టింది. అపనమ్మకస్తులంతా సమసిపోయారు. సంవత్సరాలకొద్దీ బాధ, విచారము లేకుండా సుఖపడి ఉండేవారు. అట్టి వ్యతిరేకమైన రిపోర్టులు ఎదురున్ననూ శక్తిగల దేవుడు తారుమారు చేసి క్షేమమును ప్రసాదించగలడు.

బెన్ జీవితంలో డాక్టర్లంతా బెన్ ఇక ఏమాత్రం నడిచే పరిస్థితి లేదన్నారు. బెన్ తల్లిదండ్రులెంత మాత్రం నమ్మలేదు. దేవుని వాగ్దానాలను నమ్మారు. దేవునికి ప్రత్యేక ఉద్దేశం ఉంటుందనే నమ్మారు. యాయీరు కుమార్తె విషయంలో ఎందుకు క్రీస్తును విసిగిస్తావని నిరుత్సాహపర్చాడు. కాని క్రీస్తు జవాబు సరియైనదే. భయపడవద్దు, నమ్మికమాత్రముంచాలి. స్నేహితులు, భార్య నిరుత్సాహపర్చినను యోబు విశ్వాసం నిలకడగా కాపాడుకున్నాడు (యోబు 19:25).

# పట్టుదలతో ప్రార్థించాలి

గతంలో గొప్ప నాయకుడైన విన్‌స్టన్ చర్చిల్ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ప్రజలనుద్దేశించి మాట్లాడాలని కోరగా ఒకే మాట అందరూ ఉత్సాహితులై విజయము సాధించారు. ఇదే సూత్రాన్ని ప్రార్థనా జీవితానికి ప్రయోగించాలి. నిరుత్సాహం దరికి రానీయరాదు, పట్టుదల వదులుకోరాదు (లూకా 18:1-8). విడువక విసుగక ప్రార్థించాలని మనకు బోధించే వాక్య భాగమిదే. ఒక విధవరాలు న్యాయం తీర్చమని న్యాయాధిపతిని ఆశ్రయిస్తుంది. మొదటిగా ఆమెను లక్ష్యపెట్టలేదు. రాత్రి, పగలు మొర్రపెట్టగా పీడ వదిలించుకోవాలని న్యాయాధిపతి న్యాయం తీర్చాడు. భూలోకాధికారి విడువక ప్రాథేయపడినందుకు న్యాయము తీర్చగా పరలోకపు తండ్రి తప్పక న్యాయము చేయడా? ఒక్కసారి ప్రార్థించి జవాబు కోసం ఎదురుచూచుట సమ్మతం కాదుగానీ ఎలీయా ఏడుసార్లు ప్రార్థించగా మేఘము కన్పించింది. వర్షము కొరకు ప్రార్థించి జవాబు పొందాడు (మార్కు 8:22-26).

గెత్సేమనెలో మూడుసార్లు క్రీస్తు ప్రార్థించాడు (మత్తయి 26:44). పౌలు తనకున్న ముల్లు తొలగించమని మూడుసార్లు వేడుకున్నాడు (2 కొరింథీ 12:7-9). ఇంతగొప్ప భక్తులు అనేకసార్లు ప్రార్థించుట కేవలం అపనమ్మకం వలనా? కాదు పట్టుదల ప్రార్థనల విలువ తెలిసినవారే వదలకుండా చేయు ప్రార్థనలనుబట్టి. యాకోబు ఇదే పద్ధతి అవలంభించాడు. బుల్‌డాగ్ వలె విశ్వాసంతో పెనుగులాడి ప్రార్థించి గొప్ప దర్శనాన్ని పొందాడు (ఆది 32:26).

కొన్నిసార్లు దేవుని చిత్తంలో లేని ప్రార్థనలు చేసినపుడు జ్ఞానంలేని ప్రార్థనలు చేసినపుడు మన మంచి కొరకే వాటిని దూరం చేస్తాడు (యాకోబు 4:3). కొన్ని ప్రార్థనలు గ్రహిస్తే దేవుని మనస్సు మార్చుకున్నాడని అనుకుంటాం (1 యోహాను 5:14-15). రాజైన హిజ్కియా 3 సంవత్సరాల వయస్సులో వ్యాధితో ఉండగా నీ ఇల్లు సరిచేసికో నీవు మరణమగుదువని దేవుడు హెచ్చరించాడు. దేవుడు మాట చెప్పారంటే దానికి తెరపడినట్లే.

నిర్ణయం జరిగిపోయినట్లే. అయిననూ నిరీక్షణతో హిజ్కియా కన్నీళ్ళు విడచుచూ ప్రార్థించాడు. దేవుని హృదయం చలించింది. యెషయా ద్వారా తిరిగి కబురు పంపాడు. నీ కన్నీళ్ళు చూచాను, నీకు 15 సంవత్సరాలు దీర్ఘాయువిస్తానన్నాడు. అంజూరపు అడవి ఉపయోగించవలెనని సలహా ఇచ్చాడు. 3 దినాల్లో సంపూర్ణ ఆరోగ్యంతో దేవాలయంలో ఆరాధించాడు. ప్రార్థన దేవుని హస్తాన్ని కదిలించగలదు. ప్రపంచాన్ని తల్లక్రిందులు చేయగలదు. వెదకుడి దొరకును, అడిగుడి ఇవ్వబడును తట్టుడి మీకు తీయబడును.

మన దేవుడు అసాధ్యాలను సాధ్యము చేయు దేవుడు. ప్రార్థనలు వింటాడు కన్నీరు చూస్తాడు. మంచి పోరాటం పోరాడాలి. విశ్వాసంతో ప్రార్థించాలి. మనం తలంచిన దానికంటే త్వరగా జవాబు రావచ్చు. దాటలేని నదులు నీముందున్నాయా? ఎక్కలేని పర్వతాలున్నాయా? దేవుడు సర్వశక్తి సంపన్నుడు సమర్థుడు. ఏ శక్తి పనిచేయకున్ననూ దేవుని అద్భుత శక్తి సమస్తము సాధ్యం చేయగలదు. ఒకరు క్రైస్తవుడు అయినంత మాత్రాన శ్రమలు తప్పించుకోలేడు. దేవుని పరిపూర్ణ చిత్తంతో శ్రమలు, విషాద ఘట్టాలు క్రీస్తు తప్పించరు. క్రైస్తవులు టీ సంచుల వంటివారు. బయటపెడితే దేనికీ పనికిరారు. వేడి నీటిలో వాటిని ముంచినపుడు టీ రుచి నీటిలోనికి సంపూర్ణంగా దిగిపోతుంది. క్రీస్తు స్వారూప్యం లోనికి రావాలంటే వెచ్చని క్రీస్తు సన్నిధి కావాలి.

“నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును” (కీర్తనలు 34:19). ఈ లోకంలో మీకు శ్రమ కలుగుతుంది గాని ధైర్యంగా ఉండాలని క్రీస్తు తెల్పారు. నేను లోకాన్ని జయించా నన్నారు. కొన్నిసార్లు వినాశనాన్ని దేవుడు అనుమతించగా దేవుని చిత్తము, సకారణాలు సరిగ్గా అర్థంకావు. ఒక్కొక్కసారి క్రీస్తు రాకడలోనే బయటపడవచ్చు. మానవుల మనస్సు చాలా ఆతృతతో నిండి ఉంటుంది. మంచివారికి కష్టం వచ్చినపుడు ఎందువలన అనే కారణం గ్రహించాలనిపిస్తుంది. కాని ఎందువలనైనా అది దేవుడు అనుమతిస్తాడు అది తొలగించాలని ఆశిస్తాము. లాజరు బ్రతికిన సందర్భంలో క్రీస్తు మనస్సు అర్థం

చేసికోవచ్చును. ప్రభువా, లాజరు రోగియాయెను. క్రీస్తు ప్రభువుతో ఈ ముగ్గురికి అన్యోన్య సంబంధబాంధవ్యాలున్నాయి. తరుచుగా క్రీస్తు వారింట్లో బస చేసేవాడు.

'నీవు ప్రేమించినవాడు రోగియాయెను' (యోహాను 11:3) అని ఉంది. యేసు మనస్సులో ప్రత్యేక ఉద్దేశం ఉంది, గ్రుడ్డివాడి కన్నులు బాగుచేసినవాడు మరణించకుండా లాజరును బ్రతికించలేదా? 3 రోజుల వరకు చనిపోయిన వ్యక్తినిబట్టి ఆత్మలు తిరుగుతాయని ప్రజలు నమ్మేవారు. ఎందువలననగా మూడవరోజు తర్వాత శరీరం చెడ పోవుట ఆరంభమవుతుంది. "ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యవు" (కీర్తన 16:10). సరిగ్గా ఆ సమయంలో స్వస్థపర్చుటలో అర్థం నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయవు మాట నెరవేర్చునకే.

గతంలో క్రీస్తు ఇద్దరు చనిపోయినవారిని బ్రతికించాడు. యాయీరు కుమార్తె, నాయిను విధవరాలు (12 సంవత్సరాల వయస్సు కొద్ది నిమిషాల ప్రకారం చనిపోయిన స్త్రీ) ఒక మనస్సుని రక్షించవలెనని క్రీస్తు ఆశించాడు. చివరిగా ఆలస్యంగా రెండు రోజులు తర్వాత చనిపోయిన స్త్రీ (మార్కు 5, లూకా 7).

## 1. దేవుని మహిమపరుచటకు

"మనుష్యకుమారుడు మహిమపర్చబడుటకే ఈ రోగము మరణము కొరకు కాదు" (యోహాను 11:4). గ్రుడ్డివాడు అట్లుండుటకు కారణము అతని పాపమా? (యోహాను 9:1-7). దేవుని క్రియతో మహిమ పర్చబడుటకే. దేవుని సంకల్పం చొప్పున పిలువబడిన వారికి సమస్తం సమకూడి జరుగుతుంది (రోమా 8:20). అన్ని మంచిగా జరగవునని దేవుని వాగ్దానం దానిలో నుండి మంచి జరుగునట్లు దేవుడే వృదిద్దగలడు. విషాదముగానున్న మరియ మార్త గృహంలో దానిని దేవుడే మహిమకరంగా మార్చాడు.

ఆ తర్వాత మరియ ఇంటిలో విందుకై క్రీస్తు వచ్చారు. అనేకులు క్రీస్తును నమ్మినందున శత్రువులు క్రీస్తును చంప ప్రయత్నించారు. కాని క్రీస్తు సమస్తం

ఎరిగినవాడు గనుక తన బాధ్యత తెలిసినవాడై తన పనులను కొనసాగించాడు. తగిన సమయంలో బలమైన దేవుని శక్తిని చూపించుటకు క్రీస్తు సమర్థుడు. లాజరు అను పదానికి అర్థము సహాయము లేకుండుట. చాలాసార్లు మన అనుభవాల్లో చేదును చూస్తాము. కాని అది వాస్తవము. నీవు చేతకానివాడివిగా కనిపించవచ్చు గానీ అది నిజము కాదు. క్రీస్తులేని జీవితం నిరీక్షణ లేనిది. క్రీస్తుతో జీవితం నిరీక్షణ గలది. క్రీస్తు మనకు జవాబిచ్చుటకు ఆలస్యం చేస్తున్నారా? ఆదరణ పొందాలి జవాబులు, ఆలస్యాలు నిరాకరణ కాదు.

## 2. మన దృక్పధాన్ని మార్చుటకు

క్రీస్తు మన సమస్యలకు ఆలస్యం చేయుట మన దృక్పధాన్ని మార్చుటకే. కొందరి దృష్టి లోకంవైపు నుండి క్రీస్తు వైపు పూర్తిగా మలుపు త్రిప్పుటకై దేవుడు శ్రమలు అనుమతిస్తాడు. దానియేలు చరిత్రలో నెబుకద్నెజరు నాల్గవ అధ్యాయంలో అతని నిర్లక్ష్యవైఖరి హృదయ కాఠిన్యము అతనిలో తగ్గింపు కల్గించి మోకాళ్ళ చెంత పడవేసింది. కల ద్వారా స్పష్టంగా తెలియజేసాడు. దానియేలు ఆ కలకు స్పష్టమైన అర్థాన్ని తెల్పారు. నీ రాజ్యం నీ నుండి వైతొలగుతుందని తెల్పారు. మానసికంగా పిచ్చవాడయ్యాడు. గడ్డి తిన్నాడు. గోళ్ళు బాగా పెరిగాయి. చివరకు పశ్చాత్తాపం పొందువరకు అట్లే బాధపడ్డాడు. దేవుడు కొన్నిసార్లు చిన్న విషాదాలనిచ్చి పెద్ద ప్రమాదం నుండి తప్పిస్తాడు. పూర్తి ఆరోగ్యంతో నరకం చేరుట కన్నా అంగవైకల్యంతో పరలోకం చేరుట మేలు (మత్తయి 18:88).

బెన్ అన్నగారైన జెస్సి యవ్వనకాలంలో చాలా మొండివాడిగా జీవించేవాడు. తన 16వ యేట ఇల్లు విడిచి పారిపోయాడు. మారకద్రవ్యాలు వాడుట, అమ్ముట ఇష్టంగా చేసేవాడు. నేరస్తునిగా జైలు జీవితం 15 సంవత్సరాలు, 5 సంవత్సరాలు, 3 సంవత్సరాలు శిక్ష వేయబడింది. తల్లిదండ్రుల ప్రార్థనవల్ల 5 సంవత్సరాలు శిక్షాకాలంలో ఫ్లోరిడా రాష్ట్రంలో ఉండగా అతని జీవితానికి సరియైన ముగింపు దేవుడే నిర్ణయించాడు. పూర్తిగా దేవుని చిత్తమునకు లోబడ్డాడు. దేవుని చిత్తంలో సౌలు సాక్ష్యం కూడా దేవుని పాదాలవద్ద జ్ఞానాన్ని నేర్చుకొని యూదా ధర్మశాస్త్రాన్ని గ్రహించనవాడయ్యాడు. దేవుని

స్పర్శ వల్ల క్రిందపడ్డాడు. పరిశుద్ధాత్మని హయాంలో సరియైన మార్గములలో పయనించి గొప్ప విశ్వాసిగా గొప్ప సందేశాలు పత్రిక రూపంగా నాడు నేడు అనేక విశ్వాసులను ఆత్మీయంగా మేల్కొలిపి మార్గదర్శకు డయ్యాడు. 13 లేదా 14 పత్రాలు వ్రాసిన ఘనత పౌలుకు లభించింది. బెన్ అన్నయ్య మంచి దైవసేవకుడయ్యాడు. సౌలు మార్పు గొప్ప పౌలు భక్తుడుగా మారింది. ప్రతి జీవితంలో కొన్ని విషాదాలన్ని గొప్ప అద్భుతాలుగా మలచి దేవుడే దిశను మార్చి నడిపిస్తాడు.

### 3. దేవునికి సన్నిహితులను చేసేందుకు

ఆలస్యాలు, విషాదాలు దేవునికి సన్నిహితులను చేస్తాయి. చాలాసార్లు ఏదైన అవసరము వచ్చినపుడే దేవుని తలంచేవారు ఎక్కువగా ఉంటారు. ఆ సమయాల్లో ప్రార్థించాలని అవసరం ఉంటుంది. దావీదుకు దేవునిపై గల తపనను తన రచనలలో వివరించాడు.

➩ "దుప్పి నీటివాగుల కొరకు ఆశపడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది" (కీర్తన 42:11).

➩ "యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలను నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకరములగును గాక" (కీర్తన 19:14).

➩ "యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరు చున్నాను" (కీర్తన 27:4).

➩ "దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము. నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము" (కీర్తన 51:10)

➩ "ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది

ఏదియు నాకక్కరలేదు" (కీర్తన 73:25).

ఆత్మీయంగా మరుగుజ్జు జీవితాలతో ఎందరో క్రైస్తవులు రాజీపడుట చూస్తాము. భక్తిగాపైకి కనిపిస్తారు గానీ దాని శక్తిని ఆశ్రయించరు. దావీదు దేవుని హృదయానుసారుడుగా ఎట్లయ్యాడు. అతను ఎదుర్కున్న నమ్మలేని విషాద సంఘటనలు హింస, అసూయ, కష్టాలు, శత్రువులు తరుముట, ఇవన్నీ దేవునికి సన్నిహితుని చేసాయి. ఎన్నో చేదు నిరుత్సాహకరమైన అనుభవాలన్నీ అతన్ని భక్తుడిని చేసాయి. అతని తోబుట్టువులు అతను తెచ్చిన ఆహారాన్ని తిని అతన్ని నిరాకరించారు. గొల్యాతుని ఎదుర్కోదలచినపుడు నిరుత్సాహపర్చారు. సౌలు, శత్రువులుగా దావీదును తరిమి తరిమి చంపజూసారు. అతని భార్య మీకాలు అతన్ని నిరాకరించింది. అతని కుమార్తె స్వంతవారిద్వారా చెరచబడింది. కుమారుడు అబ్షాలోము తనపై కాలుదువ్వాడు. విరోధిగా మారి వింతగా బాధించాడు. బత్షెబాలో పాపంతోపాటు ఊరియా హత్యకు పాల్పడ్డాడు. పర్యవసానంగా పసిబిడ్డ మరణం ఎదుర్కున్నాడు. ఇవన్నీ అతని హృదయాన్ని బద్దలు చేసాయి. ఈ శ్రమలు వ్యక్తిని దగ్గరకు చేర్చగలవు లేదా దేవుని నుండి దూరం చేయగలవు. అది అతని గుండెల్లో నుండి వచ్చిన భావాలు కీర్తనల ద్వారా తెల్పాడు.

➡ "ఈ దీనుడు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించెను, అతని శ్రమలన్నిటిలోనుండి అతని రక్షించెను" (కీర్తన 34:6).

➡ "నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును, వారి శ్రమలన్నిటినుండి వారిని విడిపించును" (కీర్తన 34:17).

➡ "నేను నమ్ముకొనిన నా విహితుడు నా యింట భోజనము చేసినవాడు. నన్ను తన్నుటకై తన మడిమెనెత్తెను" (కీర్తన 41:9).

➡ "నీ దేవుడు ఏమాయెనని నా శత్రువులు దినమెల్ల అడుగుచున్నారు. వారు తమ దూషణలచేత నా యెముకలు విరచుచున్నారు" (కీర్తన 42:10).

➡ "యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించియున్నారు. నా మీదికి లేచువారు అనేకులు. – దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్ను గూర్చి చెప్పువారు అనేకులు" (కీర్తన 3:1–2).

శ్రమలు విషాదము జీవిత సత్యాలను ఉన్నదున్నట్లు తెలియజేస్తాయి. అట్టి సమయాల్లో దేవుని అవసరతను గుర్తిస్తాము. గతంలో అమెరికాలో 1940, 50 సంవత్సర కాలములో విలియమ్ బ్రెన్‌హాము, రాబర్టుగారు, షామ్ బాక్, జాక్ కో వంటి భక్తులు ఉజ్జీవాన్ని తెచ్చారు. ఆ రోజులు ఆత్మీయంగా ఎంతో గొప్ప చైతన్యాన్ని ఏరీతిగా తేగల్గింది? అది ప్రపంచ యుద్ధకాలము మనుష్యులు బాధలతో ప్రేమ కోల్పోయి మరణ బాధలతో నిండారు. దుష్టపాలనలో బాధితులుగా మిగిలారు. వైద్య సదుపాయ లోపంగా ఉండేది. అట్టి పరిస్థితులలో ఉజ్జీవానికి పరిపక్వతతో సిద్ధంగా ఉంది. అందుకై సువార్త అందుకోగల్గారు. ప్రస్తుత పరిస్థితులలో అమెరికా దేశంలో అనేక దేశాలలో బైబిలుకు దూరంగా, ప్రార్థనలకు ఊరంగా ప్రజలు జీవిస్తున్నారు. రెండు ఎత్తైన వ్యాపార బిల్డింగులు ధ్వంసము, శత్రువుల దాడి, సునామీలు, వింత వ్యాధులు, ఆర్థికంగా దిగజారు స్థితిగతులు ఈ బాధలన్నీ ప్రజలలో తిరిగి ప్రార్థనాత్మను పెంచి దేవునికి లోబడి ఉజ్జీవం కావాలనే తపన ఆరంభమయింది. మోకాళ్ళ మీద జీవించాలనే ఆశ ఆరంభమయింది. శ్రమలు బాధలు ప్రార్థన చేయుటకు ప్రోత్సాహిస్తాయి. మరింత ఉదృతంగా ప్రార్థనలు జరుపుటకు ఆరంభమైంది. వీటన్నిటిని బట్టి క్రీస్తే మనకు బలమైన నిజాధారం కావాలి.

### 4. ప్రత్యేక సేవకు సిద్ధపరచుటకై శ్రమలు అనుమతిస్తాడు

లూకా 22:31–32 లో పేతురు జీవితంలో శ్రమలద్వారా సైతాను జల్లించాలని ప్రయత్నించగా క్రీస్తు అతని కోసం ప్రార్థించానని తెల్పాడు. దీనిని బట్టి క్రీస్తు, సైతాను ప్రతి వ్యక్తిని వ్యతిరేక దిశలలో చేదిస్తాడనేది సత్యము. గోధుమలను చెత్తనుండి వేరు చేయుపని దేవుని పని అయినపుడు సైతాను వినాశనాన్ని కల్గిస్తాడు. నీవు ఆత్మీయ స్థితితో అభివృద్ధి పొంది, నీకన్నా వెనుకస్థితిలో ఉన్నవారిని పైకి లేవనెత్తుటకు ప్రయత్నించాలి.

పేతురుపట్ల క్రీస్తు సంకల్పము అదే. అట్లే సేవ చేయాలని క్రీస్తు అభిలాష. కొందరు వ్యక్తులు త్రాగుడు వంటి దురభ్యాసాలకు బానిసలై చాలా సంవత్సరాలు వ్యర్థపరచుకొని చివరిగా క్రీస్తును వెంబడిస్తూ సేవ చేయవచ్చు. అట్టివారు వారివలె వ్యసనపరులకు తమ సాక్ష్యాన్ని వ్యసనాలపై జయాన్నిచ్చు క్రీస్తును గూర్చి తెలుపవచ్చు. గనుక గతంలో వారి కష్టాలు, నష్టాలు, బాధలు ఆ తర్వాత వారికి అవకాశాలుగా మారి సేవలో నిలచుటకు సదవకాశాలు ముందుగా క్రీస్తు కృపను పొందుకుని ఆ తర్వాత ఆ కృపను అందరికీ అందించగలరు.

బెన్ సేవ చేస్తున్న సంఘంలో ఒక దైవసేవకుడున్నాడు. అతని పేరు జాక్ కిన్‌లే, అతను గతంలో సైనికుడిగా ప్రపంచ యుద్ధంలో పనిచేశాడు. అతనితో ఉన్న ముగ్గురు సైనికులు అక్కడికక్కడే చనిపోయారు. అతనొక్కడే బ్రతికాడు. కళ్ళల్లో చూపు సన్నగిల్లింది. క్రమంగా కంటి చూపు కరువైంది. కంటి నరాలు బాంబు ప్రేలుడివల్ల దెబ్బతిన్నాయి. అట్టి స్థితిలో కూడా ఆ భక్తుడు ఆయా ప్రాంతాలకు వెళ్తూ సువార్త బోధిస్తూ కరపత్రాలందిస్తూ, చూపులేని వారికి వినుటకు కేసెట్లు, టేపురికార్డులు అందిస్తూ అనేక వందల ఆత్మలను రక్షించుచున్నారు. ఆ సైనికుడినికి రక్షణ లభించక మునుపు ప్రమాదం వాటిల్లింది. అతని జీవితాన్ని సంరక్షించిన దేవుడు, చూపుని కోల్పోయినను సేవకు మార్గాలు తెరచి తన వంటి శ్రమలోని వారికై సహాయపడుటకు సిద్ధపడ్డాడు.

నిరాశనుండి న్యూనతా భావాలనుండి అధికమించి ఆశావాదంలో జీవిస్తూ దేవుని మహిమ పర్చు ధన్యతనిస్తారు. నీకు విషాదం సంభవించినపుడు దేవుని దైవిక ప్రేరణ, ఆయన ప్రధాన ధ్యేయాన్ని నమస్కరించి ఇతరులకు సేవ చేయుటకు అవకాశాలను ఉపయోగించుకోవాలి.

## 5. దిద్దుబాటుకై శ్రమలు, బాధలు, విషాదాలు సంభవిస్తాయి

38 సంవత్సరాలు కోనేరు ప్రక్కగా ఉన్న రోగిని క్రీస్తు స్వస్థపరచారు (యోహాను 5 అధ్యా.). అతడు తన స్వంత శక్తితో నడవగల్గాడు. మరింత జాగ్రత్తగా జీవిస్తూ ఇకపై

పాపము చేయరాదని క్రీస్తు హెచ్చరించాడు. దీనిని బట్టి పాపము వల్ల ఫలితము వ్యాధి సంభవిస్తుందని గ్రహించగలము (యెషయా 5:14).

ప్రతిసారి ఈ సత్యం జరుగకపోవచ్చుగానీ దేవుని శాసనాన్ని ఉల్లంఘించుట వల్లను, శరీరాలని అపవిత్రపర్చుకొనుటవల్ల కేన్సరు వ్యాధి సోకవచ్చు. ఆహార నియమాలు పాటించకపోవుట వల్ల వ్యాధులు సంభవిస్తాయి. మన దురలవాట్ల వల్ల సంభవించే వ్యాధులు బాధలు కష్టాలు దేవుడు తీసివేయగలడా? ఇవన్నీ అద్భుతంగా బాగు చేయాలని దేవుని నుండి కోరవచ్చు. దేవుడు మన అవసరాలన్నీ తన ఐశ్వర్యం చొప్పున తీర్చగలడని వాగ్దానం చేసాడు. సరే, అయితే మన కోరికలన్నీ తీర్చగలడని కోరుట సమంజసము కాదు.

అసాధారణ రీతిలో దేవుడు మనలకు సదుపాయాలను సమకూర్చగలడు. కొందరు పదవ వంతు చెల్లిస్తూ, వ్యర్థ ఖర్చులు చేయుట ద్వారా అప్పులపాలైన తర్వాత సరిగ్గా దేవుడు దయచూపలేదని నెపము వేస్తారు. అది సరికాదు దేవుడు ఎన్నడూ తన బిడ్డలను చేయి విడువడు. వారి పద్ధతులకై పశ్చాత్తాపపడాలని ఆశిస్తాడు. దేవుడు ఇశ్రాయేలీయులతో మాట్లాడుతూ, స్వస్థపరచు దేవుడను నేనే, మీరు ఐగుప్తులో ఎదుర్కొన్న వ్యాధులను రానీయనని తెల్పారు (నిర్గమ 15:26). దేవుని సంకల్పంలో సరియైన అవగాహనతో ఆరోగ్యవంతులుగా జీవించగలము (అపో.కా. 10:9-16 రోమా 14:17).

దేవుడు మనలను సరిచేయుటకే శ్రమలు అనుమతిస్తాడు (హెబ్రీ 12:5-11). ఎవరికైనా వ్యాధి సంభవిస్తే సంఘ పెద్దలను పిలిపించి ప్రార్థించమని అడగాలి అని వాక్యం తెల్పుతుంది. విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుంది. పశ్చాత్తాపంలో ప్రార్థించాలి అని హెచ్చరించారు. క్రీస్తు కొన్నిసార్లు శ్రమ రప్పించినపుడు ప్రత్యేక ఉద్దేశముతో ఆత్మీయంగా పై అంతస్తులో నిలుపుటని గ్రహిస్తే లోబడుట శ్రేయస్కరము. దేవుని ఉద్దేశములో తన భక్తులను చెదరగొట్టుటకు కాదుగాని వీరిని సమకూర్చుటకే ఇహలోక తల్లిదండ్రులకన్నా ఎక్కువ ప్రేమ చూపించగలడు. ఆ ప్రేమలో జాలి కనికరము

దాగి ఉంది.

ప్రేమకు రెండచులున్నాయి, కడకు సున్నితమైనదిగా ఉండునది, సున్నితమైన ప్రేమ నిబంధనా బంధంతో స్థిరులుగా నిలుపుతుంది. కరుకుగా ఉన్న ప్రేమ తప్పుదారిలో ఉండువారిని క్రమముతో నిలుపుతుంది. దావీదు తన కాపరి, (కీర్తన 23) కీర్తనతో సుస్పష్టము చేసారు. నీ దుడ్డుకర్ర, నీ దండము నన్నాదరించును. కర్రకు కొంకె ఉంటుంది. దానితో దారితప్పిన గొర్రెలను చేర్చుకొనుటకు ప్రయోగిస్తాడు. తోడేళ్ళ బారినుండి తప్పిస్తాడు. అది గొర్రెల మంచికొరకే.

ఒక్కొక్కసారి కాలు విరిగిన గొర్రెలను మెడపై మోస్తాడు. నమ్మకమైన సంరక్షునిగా కాపరిగా ఉంటాడు. అవసరమైన సమయాల్లో మంచి కాపరిగా సంరక్షించు దేవునికి కృతజ్ఞతగా ఉండాలి. పచ్చికగల చోట్ల సేదతీర్చువాడే మన మంచి కాపరి. అల్పకాల శ్రమలు అనుభవించుట ద్వారా దీర్ఘకాల లాభము శాశ్వత పరలోకానందం పొందగలము. రోగికి ఆపరేషన్ అనుభవం క్లిష్టమైనదిగాని, అది భవిష్యత్తులో సంపూర్ణ ఆరోగ్యానికి అది అత్యవసరము. దేవుని వాక్యం గ్రహిస్తే, దేవునికి మనపట్ల ఏ విషయాల్లో ఆసక్తి ఉందో, ఏది మంచిదో గ్రహించగల జ్ఞానియే మన దేవుడు. బహుగా ఫలించాలంటే మన జీవితమనే చెట్టు కొమ్మలను కత్తిరించుట ద్వారా గొప్ప పంటను పొందుటను క్రీస్తు కోరుకుంటారు (యోహాను 15:2).

## 6. ఈ ప్రపంచ పరిస్థితులు దిగజారు స్థితివల్ల శోధనలు, శ్రమలు తప్పవు

నేడు ప్రపంచ స్థితి అన్ని రంగాల్లో దిగజారిపోతుంది. దేవుడు ప్రప్రథముగా చేసిన సృష్టి, కోరిన పద్ధతి ఉన్నతమైనది. ఆదికాండంలో మొదటి అధ్యాయాల్లో ఈ అందము, సమైక్యత సుస్పష్టముగా ఉంది. ఆ తర్వాత దిగజారిపోయింది. అందమైన తోటలో ముళ్ళ పొదలు మొలిచాయి. మానవుని దగంబర స్థితి అవగాహనమైంది. క్రూరమైన మనస్సు మొలకెత్తి మొదటి సంతానంలో ఒకరు రక్తపాతానికి బలైయ్యారు మరణపు వాసనతో భూమి నిండి గాలిని అపవిత్రం చేసింది.

భయాందోళననే ప్రభావం ఆరంభమైంది. దిగజారిన ప్రమాణాలలో ప్రపంచము ఒక మెట్టు నీచస్థితికి అడుగిడింది. ఆదాము పతనంలో సృష్ట అంతా నష్టపోయింది. దేవుని ఉద్దేశములో, మరణము, పాపము వ్యాధి, విడాకులు, నేరము, పేదరికము, అన్యాయము, ద్వేషము ఇవన్నీ ఆదాము చేసిన తప్పులకు ప్రతిఫలాలు. ఇవి దేవుని సృష్టి ప్రమాణాలు కావు. మానవ జీవితానుభవాల్లో వ్యతిరేక భావాలన్నీ చెలరేగాయి.

అనంతమైన సత్యాలు దేవుని నుండి గ్రహించాలి గనుక దేవుని నమ్మాలి. కొన్ని ప్రశ్నలకు జవాబులుండవు. కొందరు భయంకర కేన్సరు వ్యాధికి కారణాలు కొన్ని అర్ధంకావు. కొందరు దైవ సేవకులు హతసాక్షులగుటకు సకారకారణాలేమి? అర్థం కావు. కొందరు అమాయకులు విమాన ప్రమాదాల్లో మరణిస్తారు కారణమేమి? కొందరు గుండె జబ్బుతో మరణిస్తారు కారణమేమి? పుట్టగానే అంగవైకల్యంతో బాధపడే చిన్నారుల జీవితంనకు కారణమేమి? గర్భస్రావాలు, కారు ప్రమాదాలు, సునామీలు, భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, ఇవన్నీ జరుగుటకు కారణమేమి? వీటన్నిటికీ జవాబు దేవునికే తెలుసు. మానవ వ్యూహాలకు అతీతమైన భావాలే. ప్రతి విషాదానికి కలుషితమైన ప్రపంచ పోకడలన్నిటికి దేవుని చిత్తంలో ప్రత్యేక కారణముండవచ్చును. అయిననూ నీతిమంతులు అనీతిమంతులపై ఆయన దయ వర్షము కురిపించి దయ చూపించగల దయగల దేవుడున్నాడు. క్రైస్తవులకు శ్రమలు తప్పవు. ఎందుకనగా మనము పాపము నిండిన ప్రపంచంలో జీవిస్తున్నాము. గనుక ఈ అనుభవాలన్నీ మనకు తప్పేవికాదు. ఈ కారణాలన్నీ క్రోడీకరించగా జీవితంలో విషాదాలకు సకారణాలు ఏమనగా....

1. దేవుని మహిమను ప్రచురించుటకు.

2. మన దృక్పదాన్ని సక్రమ మార్గంలో మలచుటకు.

3. దేవునికి సన్నిహితంగా మెలగుటకు.

4. ప్రత్యేక సేవకు అంకితము కావాలని.

5. జీవితాలను సరిచేయుటకు.

6. పాడైన ప్రపంచంలో ఉండుటవల్ల

ఈ కారణాలన్నీ విషాదమయ జీవితాన్ని దేవుడు అనుమతించుట ఎందుకని? ఒక పాటలో ఈ భావముంది.

ఘనులైన వారికైనా అల్పులకైనా బాధలు తప్పవు. ప్రతి జీవితంలో వర్షపు జల్లులుంటాయి. కొన్నిసార్లు ఈ అన్యాయమైన అనుభవం అనిపిస్తుంది. అసలైన అవసరంకన్నా ఎక్కువ శ్రమలు తప్పిదనే సత్యము ఆశ్చర్యచకితులని చేస్తుంది. నీ అద్భుత ప్రణాళిక లేమిటో మానవ హృదయానికి గోచరం కాదు అది ఊహకందని సత్యమే. మన గుండెలోతుల్లో అర్థంకాని నిజమైన విశ్వాసం మాత్రం దేవుని పట్ల నమ్మిక దాగి ఉంది. అది ఆశ్చర్యచకితులని చేస్తుంది. తుఫాను భీభత్సం రేగినవేళ వర్షపు చినుకుల ఉనికికి కారణమేమి? దానికి కారణం కనుక్కోవాలనిపిస్తుంది. కారణాలు తెలియకపోయినా అదంతా వింతగా తోస్తుంది. భమిపై జీవిస్తూ ఈ వింత వైపర్యాలను అదుపులోనికి తెస్తున్న అదృశ్యహస్తము కేవలము దేవునిదే. సమస్తానుభవాలకు జవాబు యేసే.

# 7. బూడిదకు ప్రతిగా పూదండ

జీవితంలో అంతా సవ్యంగా జరుగుతుందనే నిశ్చయత లేదు. దేవుని యందు విశ్వాసముంచి అంతా మంచి జరుగుతుందని నమ్మకంగా ఉండాలి.

700 సంవత్సరాలకు ముందుగా క్రీస్తు జన్మము గూర్చి ప్రవచించిన యెషయా వ్రాసిన వాక్యాలు సరిగ్గా క్రీస్తుపట్ల నెరవేరాయి (యెషయా 61:1-3). దీనులకు దయగల క్రీస్తు ఆత్మీయంగా పేదవారి సేవార్థము జన్మించి సేవ చేయుటకు నిలిచాడని వివరించారు. గత చరిత్రలో దుఃఖితులందా గోనెపట్ట కట్టుకుంటూ, బూడిద పూసుకునే అనుభవాలెన్నో ఉన్నాయి.

1. తామారు చెరచబడినపుడు దుఃఖంతో బూడిద పూసుకుని బాధపడింది (2 సమూ 13:9).

2. యోబు పదిమంది సంతానము ఒకేసారి చనిపోగా దుఃఖపరిస్థితుల్లో బూడిదలో నిలిచాడు (యోబు 1:19-20). బూడిదలో నిలచుటకు సకారణము వినయంతో దుఃఖించు దీన పరిస్థితి తెల్పుతుంది.

3. ఎస్తేరు చరిత్రలో మొర్దకై జీవితంలో ఎదుర్కొన్న తన ప్రజల వినాశనము గూర్చిన వార్త అతనిని బాధించగా బూడిదలో కూర్చుని గోనెపట్ట కట్టారు.

దానియేలు దేవుని జ్ఞానం కోరుచూ ప్రార్థించు సమయాన ఈ బూడిదలో కూర్చుని వినయంతో విధేయతతో దేవుని చిత్తం కోరుకున్నాడు (దానియేలు 9:3). సార్వత్రికంగా విచార సూచనగా ఈ అనుభవం, యోనా సేవలో నినివే ప్రజలు బూడిదలో కూర్చోనుట గోనె పట్టా కట్టుకొనుట పరిపాటి (యోనా 3:4-9). క్రీస్తు అందించే సౌందర్యానుభవాలను గూర్చి యెషయా ప్రవచనంలో బూడిదకు ప్రీతిగా ఉండడం ఉండడంవంటి సౌందర్యాన్ని కిరీటము అందించు దేవుడని వివాహం పండుగ సమయాల్లో గల శోభను ప్రతి దుఃఖము, బాధను తుదముట్టించి దానికి ప్రతిగా సంతోషాన్ని విజయాన్ని క్రీస్తు మనకు అందించగలరని వాగ్దాన మిచ్చాడు.

## క్రొత్త ఆరంభం

అనుకోనిరీతిగా అవాంఛనీయ సంఘటనలు ఎదుర్కొన్న వేళల్లో ముగింపు తోచని స్థితిలో ఉండగా దేవుడే దానిని మంచిగా మలుచుటకు సంసిద్ధంగా ఉంటారు. దానికై మంచి సహృదయంతో ఆశాభావంతో ఎదురుచూడాలి. 1914 సంవత్సరంలో థామస్ ఎడిసన్ జీవితంలో ప్రమాదవశాత్తు తన పరిశోధనా ఫలితాలుగల నివాసం పూర్తిగా కాలిపోయిన సంఘటన హృదయ విదారకమైనది. ఆ నివాసములో మొత్తము నష్టము రెండు మిలియన్లు. ఒక డిసెంబరు రాత్రి తన శ్రమంతా బుగ్గిపాలయింది. అతని కుమారుడు 24 సంవత్సరాల వయస్సుగల చార్లెస్, వింతగా నిర్లిప్తంగా చూస్తూ మౌనంగా నిలిచిన తన తండ్రిని చూచి "నా తండ్రికి జరిగిన విషాదం గూర్చిన గుండె పగిలిపోయింది" అని వాపోయాడు. అప్పటికే తండ్రి వయస్సు 67 సంవత్సరాలు. వెంటనే ఆ తండ్రి "చార్లెస్ అమ్మ ఎక్కడుందో కనుక్కొని తీసికొనిరా. ఆమె బ్రతికుండగా ఇట్టి దృశ్యాన్ని చూచి ఉండదు సుమా?" ఉన్నాడు. థామస్ ఎడిసన్ ప్రయోగములో వాడిన రసాయనిక పదార్థాలు వింతైన కాంతితో దీపావళి టపాసులరీతిగా కాంతిగా వెలిగాయి.

ఆ రెండవరోజు బూడిదగా మారిన ఎడిసన్ ప్రయోగ శిధిలాల మధ్య నిలచి చెప్పిన మాటలేమనగా "ఈ విపత్తు సంభవించుట ద్వారా గొప్ప విలువైన అనుభవం కలిగింది. నా పొరపాట్లన్నీ కాలిపోయాయి. ఇంకో కొత్త ప్రయోగాన్ని ఆరంభించ గలను." ఎంతో గొప్ప నష్టాన్ని భరించిన ఎడిసన్ తన ప్రయోగాలకి స్వస్థి చెప్పక పోయినా మూడవ వారంలో క్రొత్త ప్రయోగాన్ని ఆరంభించి విజేతగా నిలుచుటకు సిద్ధపడ్డాడు. ఆశ్చర్యపడదగు విశేషమేమనగా మూడు నెలలు టీచరు వద్ద విద్యాభ్యాసం చేసిన ఎడిసన్, వారి గుర్తింపులనుబట్టి అతను మందగుడిగా విద్యను నేర్చుకొనేవాడు, పాఠాలు చెప్పడం వారికి క్లిష్టమయింది. తన ఇంటిలో తల్లివద్ద విద్య నేర్చుకున్నాడు. బాల్యంలో విషజ్వరం సోకుటయే కాక కదిలే రైలునుండి క్రిందకు పడినందున చెవికి గాయపడగా వినికిడి

లోపంగా బాధపడ్డాడు. అతనికి సంభవించిన విషాదం అతనిని నిరాశకు గురిచేయలేదు గానీ ఎలక్ట్రిక్ బల్బును కనుగొను క్రొత్త ప్రయోగాల ద్వారా ప్రపంచ ప్రఖ్యాతి గడించాడు. విషాద ఘట్టాలు మనిషిని చేదు జ్ఞాపకాలతో మిగల్చకూడదు గానీ క్రొత్త అనుభవాలకు ఆరంభం కావాలి. అది మన ఆలోచనా విధానంలో ఆశాభావంపై ఆధారపడి ఉంటుంది. "శ్రమలు దేవుని విశ్వ విద్యాలయాలు" ఎన్నో పాఠాలు విలువైన అనుభవాలను నేర్పించు స్థానము. మన పరిమితులన్నీ దేవునికి తెలుసు. మనమెట్టి పరిస్థితులెదు ర్కొన్ననూ అవన్నీ దేవునికి అవగాహన కాగలవు. మన బాధలన్నిటినీ సున్నితంగా స్పందించగల కృపగల దేవుడు తండ్రి తన కుమారునిపై జాలిపడునట్లు దేవుడు మనపై జాలి చూపగలడు (కీర్తన 103:13-14).

మనమే చట్రంలో ఇమడగలమో గ్రహించగలడు మన సమర్థతల అవధులు ఆయనకు అర్థంకాగలవు. ఎంత వరకు మన సమస్యలను మనము మోయగలమో గ్రహించగలడు. మనము సహించలేనంత బాధలు మనకు పెట్టరు (1కొరింథీ 10:13). ఒక్కొక్కసారి "మనకే ఈ బాధలన్నీ కలుగుతున్నాయా ఏంటి?" అని చింతిస్తాము అది అందరూ ఎదుర్కొనే సమస్యలు శోధనలలో తప్పించగలడని పౌలు తెల్పారు. మనం ఒక్కరిమే కాదు, మనకంటే దీన స్థితిలో ఎందరో ఉన్నారని గ్రహించాలి. ఈ మధ్య 15 సంవత్సరాల వయసున్న 5 సంవత్సరాల వయస్సుగల బాలురు క్రిస్ ఘోరమైన కారు ప్రమాదంలో చిక్కుకున్నారు. మంచు దిమ్మను కారు తగిలి అదుపు తప్పింది. క్రిస్‌తోపాటు ముగ్గురు వ్యక్తులు కూడా ప్రమాదంలోనే ఉన్నారు. ఒకబ్బాయి అక్కడికక్కడే మరణించగా రెండవబాబు తీవ్రంగా గాయపడ్డాడు.

క్రిస్ కాలు విరిగి 20 అడుగులు దూరంలో పడింది. క్రిస్ చాలా భక్తిగల బాలుడు. మంచి క్రైస్తవ విశ్వాసులు కుటుంబంలో పెరిగాడు మంచి బాస్కట్ బాలు ఆటగాడు. డాక్టరు మాత్రం ఆకాలు తిరిగి అమర్చుటకు వీలుకాదని తెల్పారు. అందరూ చాలా దుఃఖించారు. తిరిగి ఆటలాడు భాగ్యానికి దూరమయ్యాడని విలపించారు. కాని క్రిస్

పట్టుదలగా ప్రార్థించాడు. తను తిరిగి ఆట ఆడాలని దృఢ నిశ్చయత కల్గియున్నాడు నకిలీ చివరకు క్రిస్ కాలికి ఇనుప కడ్డీలతో అమర్చారు. అతికష్టం మీద క్రిందపడుతూ లేస్తూ నడవడం తర్ఫీదు చేసాడు. క్రమంగా బ్యాలెన్సు దొరికింది. కాలము దొరికినపుడల్లా ప్రాక్టీసు చేస్తూ బాస్కట్ బాల్ ఆట ఆడుట ఆరంభించి, మంచి వేగంతో ఆడగల్గు స్థాయికి చేరుకున్నాడు. సానుభూతితో తననెవరూ చూడడం సహించేవాడు కాదు. మరిగ్గా ఒక్క సంవత్సర కాలంలో పూర్తిగా మంచి ఆటగాడిగా రంగంలో దిగాడు. తిరిగి ఆటల కోర్టులో ప్రవేశించగా, 11 పాయింట్లతో అతని టీము గేము గెల్చారు.

క్రిస్ తల్లి గొప్ప విశ్వాసి ఆమె క్రిస్‌కు ప్రమాదము జరిగిన తర్వాత ఒక రోజు ఫిజియోతెరపి అనే చికిత్సకు తీసికొని వెళ్ళింది. ఆ రోజు కారు కిటికీ గుండా చూస్తూ క్రిస్ మాట్లాడాడు "అమ్మా, నాకు ఈ ప్రమాదం ఎందుకు జరిగిందో తెలుసు." ఈ మాట విన్న తర్వాత ఏం మాట చెప్తాడోనని తల్లి ఆశగా ఎదురుచూడసాగింది. వెంటనే "అమ్మా, నేను ఈ శ్రమను ధైర్యంగా ఎదుర్కొన గలనని దేవునికి తెలుసు. అందుకే నాకు ఈ కాలు మాత్రమే పోయిందిగానీ ప్రాణం పోలేదు కదా!" మదర్ థెరిస్సా మాటలు "దేవుడు నాకు వాగ్దానాలిచ్చి నెరవేర్చుటకు తలకుమించిన బాధ్యతలు పెట్టుచున్నారు. అయితే దానికి నా స్పందన ఏమనగా నాపై గొప్ప నమ్మకముంచారు. నా ప్రభువు వందనీయుడే. చాలాసార్లు దేవుడు మనలను విడనాడడని తలస్తాము. ప్రార్థలన్నీ అలక్ష్యము చేసాడని తలస్తాము. బేతనీ కుటుంబంలో అక్క, చెల్లి, మార్తా మరియు ఇలానే తలంచారు. ఎంతో ఒంటరిగా బాధపడ్డారు.

అందుకే బూడదవంటి అనుభవాలని చేదైన బాధాకరమైన అనుభవాలని దేవునికే అందించాలి. మన నిరుత్సాహాలు, విచారాలు అపజయాలు, తలనొప్పి కల్గించే బాధలు, ఇవన్నీ పరలోకపు తండ్రికి అప్పగించి అదే బూడిదకు ప్రతిగా అందాన్ని, ఆనందాన్ని పొందాలి. ఈ బాధల నుండి గొప్ప సాక్ష్యాన్ని దేవుడు వెలికి తెస్తాడు. అది ఆనంత కరమైనది మహిమకరమై యుంటుంది. బిర్ గైతర్ పాటల రచయితగానీ ప్రవీణులని

భావాలు : నీ సమస్తాన్ని అంతా యేసుకి ఇచ్చేసెయ్ భగ్నమైన కలలు, గాయపడిన హృదయము, పగిలిన వస్తువులు సమస్తమూ అంతా ఇచ్చేసేయ్. నీ క్రీస్తు సమస్తాన్ని సరిచేయి దుఃఖాన్ని ఆనందంగా అంమలు చేస్తాడు.

దేవుడు రెక్కల నీడలో ఆశ్రయముంది, ఆయన నిన్ను ఆదుకుంటాడు (ద్వితీ 32:27). ప్రతి విషాదం వెనుక వింతైన విడుదల ఉంది పరిస్థితులకు బానిసగా ఉండరాదు గానీ, ఆపత్కాలములో నమ్ముకొనదగు సహాయకుడు. ఆయనే మన ఆశ్రయము మన బలమైయున్నాడు (కీర్తన 46:1).

## కాలిపాదాల గుర్తులు

ఒకతను ఒకరాత్రి సముద్ర తీరాన ఇసుక వెన్నెల్లో నడుస్తున్నట్లుగా చూచాడు. అతనికి కొన్ని దృశ్యాలు కన్పించాయి. అది ఆకాశంలో స్పష్టంగా చూచాడు. మెరిసే ఇసుకలో రెండు పాదాల కాలి గుర్తులు కన్పించాయి. ఒక జత ప్రభుని దయితే, రెండవ జత ఆ వ్యక్తి పాదాలు.

అతని జీవిత విశేషాలన్నీ ఆకాశంలో చూడగల్గాడు. అతని జీవిత విశేషాలలో ఆఖరి దృశ్యానికి వచ్చాడు. కొన్ని సందర్భాల్లో అతని అడుగులు ప్రభుని అడుగులు రెండు జతల పాద గుర్తులు బదులుగా ఒక జత పాదాల గుర్తులు మాత్రమే ఉన్నాయి. అది అతని జీవిత ఘట్టాలలో అది విషాదాన్ని చవిచూచిన కాలంలోనివేనని గ్రహించాడు.

అది అతనిని ఒకింత కలవర పర్చింది. అదే ప్రశ్న ప్రభుని అడిగాడు. “ప్రభువా నిన్ను వెంబడించాలని ఆశించాను. నీవే నాతో నడిచావు. కానీ బాధ, ఆందోళన సమయాల్లో ఒక జత పాదాలు గుర్తులనే నేను చూడగల్గారు, కారణమేమిటి ప్రభువా? నాకు అత్యంత అవసరమైన పరిస్థితుల్లో నీవు నాకు ఎంతో అవసరమైన సమయాల్లో నన్ను నీవు

వదిలిపెట్టావా?

వెంటనే ప్రభువిచ్చిన జవాబు "నా ప్రియమైన ప్రశస్థమైన బిడ్డా, నేను నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాను. నిన్ను విడువను ఎడ బాయను. ఈ పరిశోధనా కాలంలో, బాధల్లో కృంగిపోవు సమయంలో నీవు ఒక్క జత పాదాలను చూచావు. నేను నీకు సమీపంగా లేనని తలంచావు. నిన్ను ఎత్తుకొని మోసానయ్యా. ముదిమి వరకు ఎత్తుకొను వాడనని వాగ్దానము నీవు మరచి పోయావా! నేనే నిన్ను భరించువాడను."

## 8. విషాదాలకు మన ప్రతిస్పందన ఎట్లుండాలి?

మంచివారికి చెడు జరుగుతుంది ఎందుకని? ఇది సాధారణ ప్రశ్న దీనికి జవాబు అందరికీ అర్థంకాదు. అందుకే పౌలు చెప్పాడు. అద్దంలో చూసినట్లు దేవుని గూర్చి గ్రహిస్తాము. ఒకానొకరోజు ముఖాముఖిగా చూస్తాము. పరలోకాన్ని దర్శించినపుడే ఎన్నో ప్రశ్నలకు సరియైన జవాబులు పొందగలమో అపుడే ఆదాము హవ్వలను చూస్తాము. "ఎందుకయ్యా దేవుడు వద్దన్న పండు తిన్నావు? మానవ జాతికి వినాశనాన్ని తెచ్చిపెట్టావు కదా!" అంతేకాదు, "ఎన్నో శ్రమలు బాధలకు కారణమేమి ప్రభువా?" అని ప్రశ్నించి జవాబు పొందగలము. ఇది బెన్ అభిప్రాయము. ఏదైనా దేవుడు దేవుడే, అనంత జ్ఞాని. ఒకే అనుభవంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను చూడగా ఒక వ్యక్తి పరిస్థితులను అంగీకరించి సరిచేసికోగలరు, రెండవ వ్యక్తి వాస్తవానికి దూరంగా నష్టాన్ని పొందగలరు.

బాగా చదివితే మేధావి అవుతాడు, అనుభవం జ్ఞానిని చేస్తుంది. జీవితంలో అనుభవాలను ఎదుర్కొంటామో అది మనమేటితో నిర్ణయించలేదుగానీ, ఆ సమస్యలకు మన ప్రతి స్పందన ఎట్లుండునో దానిని బట్టి మన మనస్తత్వాన్ని గ్రహించగలడు. లాజరు కథలో సంభవించిన సంఘటనలు దేవునిని నిందించారు.

### జవాబు 1. దేవుని నిందించుట

లాజరు చనిపోయినట్లు వార్త తెలిసినను క్రీస్తు ఆలస్యము చేసారు (యోహాను 11:6). మార్త క్రీస్తును పరుగెత్తి ఎదుర్కుంది. త్వరపడినందుకు మార్త నిరుత్సాహ

పడింది. అతని సోదరుని మరణం క్రీస్తు వస్తే తప్పిపోయేదేనని నమ్మింది. "మీరు ఇక్కడ ఉంటే నా సోదరుడు చనిపోయేవాడేకాదు ప్రభువా" (యోహాను 11:21) అని మార్త అడిగింది. "ప్రభువు ఎందుకింత ఆలస్యం చేసారు? ఇంక కొంచెము త్వరలో వచ్చి ఉండకూడదా? దేవుడు వారికి అన్యాయం చేసాడని తలంచింది. అందరి సామాన్యులవలె వారి దురదృష్టానికి దేవునిపై నెపము వేసింది. నిష్టూర పడింది. దేవుడు ఎన్నో మేళ్ళు మనపట్ల చేయాలనే పేరాశతో ఉంటాము. మనకెంత ప్రాప్తమో అంత మాత్రమే దేవుని హస్తం నుండి పొందుతాము. యోబు జీవితంలో దేవుని నిందించుటకు అతని బాధలెన్నో అవకాశాలువచ్చాయి. భార్య కూడా వ్యతిరేకత చూపింది. 10 మంది కన్న బిడ్డలను కోల్పోయాడు 500 ఆవులు, 500 గాడిదలు, 700 గొర్రెలు, 300 ఒంటెలు, లెక్కలేనంత మంది సేవకులు ఆస్తి అంతా కోల్పోయాడు.

"దిగంబరిగా ఈ లోకానికి ప్రవేశించాను. దిగంబరిగానే దేవుని చేరతాను దేవుడిచ్చాడు. దేవుడే తీసుకున్నాడు" (యోబు 1:21-22) అంటూ సవినయంగా పల్కి దేవుని గౌరవించాడు. దేవుని చెంతనుండి మంచి అనుభవించగల్గినపుడు కీడు అనుభవించ తగునా? అంటూ సమర్థించుకున్నాడు యోబు. కొందరూ బైబిలు పండితుల వ్యాఖ్యానాలని బట్టి సైతాను దేవుని బిడ్డలపై అత్యాచారం చేయుట సమంజసమా? అని అంటారు. కొన్ని అనుభవాలు వాస్తవాలకు దూరంగా ఉంటాయి. బెన్ జీవితం అద్భుతంగా దేవుడు స్వస్థతనిచ్చి దేవుని ఔన్యత్యాన్ని ఘనపరచే కృపనిచ్చింది. బెన్ ప్రమాదాన్ని దేవుడు తప్పించలేడా? దేవుని సంతోషం కొరకు తన సంకల్పం చొప్పున మానవుడు సృజింపబడ్డాడు. గతంలో ఇశ్రాయేలీయుల మోషే పది ఆజ్ఞలను తెచ్చుటకు పూర్వము అహరోను పెద్దగా బంగారు మాటను సేవించినపుడు "మేము సేవ చేసే దేవుడు కన్నా మాకు సేవ చేసే దేవుడే కావాలన్నారు" చాలామంది దేవుని ప్రేమించడం సేవించుటలో వెనకబడుటకు సంఘ సహవాసమునకు దూరమగుటకు గల కారణము దేవుని చిత్తంపట్ల నేరారోపణ చేయడమే. ఈ పొరపాటు ఏ క్రైస్తవుడూ చేయరాదు. కొందరు ఎంత విషాదాన్ని అనుభవించిననూ క్రీస్తును హత్తుకొనే జీవించగలరు.

దేవుని చేతిని అందుకొనుటకు అసాధ్యమయినపుడు లేదా చేతకానిచో దేవుని హృదయాన్ని తెలిసికోవడానికి ప్రయత్నించాలి. బెన్ సంఘంలో ఇద్దరు తల్లిదండ్రుల సంతానములో ఇద్దరు కుమారులు వివిధ సమయాల్లో కారు ఘోర ప్రమాదాల్లో మరణించారు. ఇంత అన్యాయము జరిగిననూ అచంచల విశ్వాసంతో నిలకడగా నిలబడ్డారు. ఈ దుఃఖ సంఘటనలు సంభవించినపుడు మన ప్రతి స్పందనల వైఖరి చాలా ప్రాముఖ్యమైనది. ప్రపంచాల్లో లోకాలన్నిటికీ దేవుని నిందించుట సమంజసము కాదు. దేవుడు సరియైన ప్రపంచాన్ని సృష్టించారు. అది మంచిదిగా చూచారు. పాపరహితంగా చేసాడు కానీ పాపం ప్రవేశించింది. అదే మానవాళి దుఃఖాలకు నిలయమయింది. సైతాను శ్రమలలో నిరాశా, నిస్ప్రహలతో నలగగొట్టుటకు ప్రయత్నిస్తుంది. దేవుని నిందించి దేవునికి దూరంగా వైదొలగాలని ప్రయత్నిస్తుంది. దేవుడు మన పక్షమున నుండగా విరోధి ఎవడు? మంచి చేయుటకు సంసిద్ధుడు. ఆధారభూతుడు గనుక దేవుని హస్తాన్ని కనుగొనాలి, హృదయ పూర్వకంగా నమ్మాలి. దేవుడు తన ప్రజల బాధలను గూర్చి బాధపడతారు. దేవుడెక్కడ? అని చాలాసార్లు తలస్తాము. మనము బాధపడితే దేవుడు కూడా మాతోపాటు బాధపడతారు. కనుపాపలా కాపాడుతారు. ఆయన కృప మనకు సరిపోతుంది. దేవుడు మన అసహనకర పరిస్థితులను తక్షణం వైదొలగించడు, కాని క్రమంగా మన మానసిక దృక్పధాన్ని మార్చగలడు. సర్వవేళలా దేవుని నమ్మాలి. దేవుని చిత్తంలో ఇంటిలో వేచి యుండాలి. గత బైబిలు చరిత్రలో ఇశ్రాయేలీయుల చరిత్రలో ఐగుప్తులో తెగుళ్ళు తప్పలేదు. చివరిగా ప్రథమ సంతానం మరణమగునని దేవుడు నిర్ణయించిన శిక్షలో రక్తము పూయబడిన ఇంటి తలుపులలో దాగిన ఇశ్రాయేలీయులంతా రక్షింపబడ్డారు.

"మీలో ఎవరు గుమ్మము దాటి ఉదయం వరకు బయటకు వెళ్ళరాదు ఇంటిలో నిలిచి ఉండాలన్నాడు" (నిర్గమ 12:22). ఆ రక్తము భద్రతతో ఇంటిలో దాగి ఉండాలి. ఇశ్రాయేలీయులు భద్రంగా ఇంటి పట్టున ఉన్నంతవరకు ప్లేగు నుండి భద్రత ఉంది. ఐగుప్తు వారిని మరణఘోషతో నిద్రలేపింది. ఐగుప్తీయుల ప్రతి ఇంటిలో మరణం తప్పలేదు. ఇశ్రాయేలీయుల నిలయంలో మరణమునకు తావే లేదు. సంపూర్ణ భద్రతలో

కాపాడిన సర్వశక్తిమంతుని కాపుదల వారికి ఉంది (నిర్గమ 12:30).

## ఇంటిలో నిలిచి రక్షించబడిన రాహాబు కథనము

యెహోషువా నాయకత్వంతో వేగులవారు రాహాబు ఇల్లు దర్శించారు. రాహాబు వేగుల వారిని రక్షించింది. యెరికోలో ప్రజలంతా ఇశ్రాయేలీయులను ఎర్ర సముద్రం పాయలు చేసి అద్భుతంగా నడిపించుట, అమ్మోరీయుల రాజులను జయించుట, యెరికోను కూడా జయించగలరని రాహాబు నమ్మింది. ఆ చెర పట్టబడు రోజుల్లో తనను తన పరివారాన్ని సంరక్షించాలని దానికి గుర్తిగా తన ఇంటికి కిటికీకి ఎరుపు దారాన్ని గుర్తుగా ఉంచుట నిర్ణయించింది. వారికి రెండు షరతులు నిర్ణయించారు. వీరి మద్య సంభాషణ గుప్తంగా ఉంచాలనియు, వీరి కుటుంబం మొత్తము ఇంటిలోనే దాగి ఉండాలన్నారు.

వారికి ఏదైనా ప్రమాదము సంభవిస్తే వారి బాధ్యత కాదన్నారు. రాహాబు ఇంటి కిటికీ వద్ద కట్టిన ఎర్రని దారము క్రీస్తు సిలువలో కార్చిన రక్తమునకు గుర్తు. ఈ రెండు సంఘటనలను బట్టి క్రీస్తు రక్తధారల శక్తిలో భద్రత ఉంది. రాహాబు చేసిన మంచి క్రియను బట్టి తన కుటుంబము రక్షింపబడింది. చరిత్ర ఆధారంగా వేగులవారిలో ఒక ఇశ్రాయేలీయులను వివాహమాడినందున సల్మానుకు తల్లి అయింది. క్రీస్తు వంశావళిలో రాహాబు నిలిచింది. విశ్వాస వీరుల జాబితాలో రాహాబు నిలిచింది. ఆమె వంశావళితో దావీదు రాజు జన్మించాడు.

విశ్వాసమునుబట్టి గొప్ప కార్యాలు సంభవించగలవని రాహాబు చరిత్ర వివరిస్తుంది. కొన్నిసార్లు వ్యక్తుల అవిధేయతవల్ల శ్రమలు సంభవిస్తాయి. దేవుని చిత్తంలో ఉన్నంత మాత్రానా జీవితమంతా పూలపాన్పు కాలేదు గానీ చాలా దుస్సంఘటనలు మాత్రం దేవుని హత్తుకొని జీవించుట ద్వారా తప్పించబడతాయి. నోవహు జీవితంలో తలుపులు మూసికొని 1 సంవత్సరం పూర్తిగా లోపల జీవించారు. భద్రత పొందారు. కొన్నిసార్లు సహవాసం కావాలి గానీ తగిన వారితో సహవాసం చేయాలి. అప్పుడే దేవునిలో ఎదుగుటకు ప్రోత్సాహం కలుగుతుంది.

## తప్పిపోయిన కుమారుని జీవితానుభవాలు

తప్పిపోయిన కుమారుని కథలో చిన్న కుమారునికి ఇంటిలో ఉన్న సంతోషాలు సమృద్ధికన్నా బయటున్న లోకం, పచ్చనిదిగా ఆకర్షణీయంగా కన్పించింది. నా ఆస్తివాటా కావాలని తండ్రిని అడిగాడు తన వాటాలో దూరప్రాంతాలు చేరాడు. అతను వెళ్ళిన చోట కరువు కలిగింది. స్నేహితులు దూరమయ్యారు. పాపము వల్ల ఫలితాలు తెలిశాయి. డబ్బు పోయింది. తన స్థితిని గ్రహించాడు. అతని తండ్రి పనివారు తనకంటె మంచి జీవితాన్ని జీవిస్తున్నారని తెలిసికున్నాడు. పనివాడిగా చేర్చుకుంటాడని తలంచిన చిన్న కుమారుని ఆ తండ్రి ఘనంగా ఆహ్వానించాడు. మెడపైపడి ముద్దుపెట్టాడు. మంచి బట్టలిచ్చాడు. బట్టలు నీతికి గుర్తు. ఉంగరం తొడిగాడు. ఉంగరం కలయికకు, అధికారానికి గుర్తు, చెప్పుల నిచ్చాడు. స్వేచ్ఛకు కుమారత్వానికి చిహ్నము. కుమారునికి గల అర్హతలన్నీ అందించాడు (లూకా 15:1-32).

చిన్నవాడు తండ్రి ఇంటిలో తన గదిలో నిలచి, "నేనెందుకు ఇల్లు విడిచివెళ్ళాను?" నాకు క్రొత్త జీవితం ఆరంభమయింది. కాని గతంలో చేదు జ్ఞాపకాలు, చేసిన నేరాలు, జ్ఞాపకమొచ్చాయి. ఒక ఔన్సు వ్యాధిపట్ల జాగ్రత్త వహించుట, ఒక పౌను స్వస్థతకు నిలయము. పాపము చాలా స్వల్పకాలం జీవిస్తుంది. పాపము మోసకరమైనది. తాత్కాలిక సుఖాలు కలిగించేది. సైతాను దాని ఫలితం బాధతో అంతమవుతుంది. ఒక బాలుడు తండ్రి క్రమశిక్షణ నచ్చనందున ఇంటి నుండి బయటకు వెళ్ళినందున ఎన్నో బాధలెదుర్కొన్నాడు. తను తలంచినది ఏమనగా "నేను ఇల్లు వదలకుండా ఉంటే ఎంత బాగుండేది? ఈ బాధలు తప్పేవేకదా! బాధలు బాధితులని చేస్తాయి.

### జవాబు 2. చేదు భావాల ప్రవేశం

లాజరు మరణించిన తర్వాత 4 రోజుల తర్వాత ఇల్లు చేరిన క్రీస్తు పట్ల బాధ మిగిలింది. మార్త వంట చేసి ఉంచింది. మరియ మౌనంగా క్రీస్తు పాదాలు చేరింది. చేదు అనుభవంతో బాధపడుతుంది. గతంలో చేదు నీరున్నపుడు మోషే చెట్టుకొమ్మను

విరిచి నీటిలో ఉంచగా ఆ నీరు త్రాగుటకు వీలయింది. ఇక్కడ మోషే విధేయత తెల్పుతుంది. క్రీస్తు పట్లగల నిష్ఠూర భావం ఎందుకనగా ఎంతో సన్నిహితంగా ప్రత్యేకతతో ప్రేమించారు. ప్రత్యేక గుర్తింపుగల ప్రేమ పొందాలని ఆశించారు. మన క్రీస్తు అవసరానికి ఆదుకోలేదేమి? అనే బాధ బాధించింది. మార్త మరియను పిలుచుటతో ఇంటిలోనికి వచ్చింది. “ప్రభూ నీవుంటే నా తమ్ముడు బ్రతికేవాడే కదా” అని బాధతో పలికింది. ప్రతి విశ్వాసికి ఈ అనుభవం ఉంటుంది కన్నీటితో ప్రార్థన చేసినను జవాబు రానిది ఎందుకు? ఆలస్యం చేస్తున్నాడేమిటి? ఎంతో భక్తి ఆచరిస్తే క్రీస్తు చూపించే ప్రేమ ఇదేనా? అనే ప్రశ్న అందరిలో ఉంటుంది. క్రీస్తు ఆలస్యమైనా ఆదరించేవాడు ప్రభువే.

## చేదు అనుభవాల కారణాలు

ఏ మాత్రం దాపరికం లేకుండా సూటిగా మార్త క్రీస్తును ప్రశ్నించింది. మనస్సులో తృణీకార భావాలు, చాలామంది గుండెల్లో చేదు అనుభవాలుంచు కొనుటకు కారణము గుండెల్లో చింత, నిరుత్సాహాలు, బాధింపబడుట, నిరాదరణ, అన్యాయము సహించుట అపజయాలు, వాగ్దానాలు నెరవేరకుండుట. జవాబురాని ప్రార్థనలు, ఒత్తిడులు ఇవన్నీ బాధకు కారణాలు గుండె లోతుల్లో బాధ పాతుకు పోయినపుడు అది గాయమై క్యాన్సరు వంటి వ్యాధులకు నిలయము కాగలవు. ఆత్మీయంగా కూడా నిర్వీర్యులగుటకు అవకాశం గలదు. మనస్సులో కష్టముంచు కొనుట అనే ఈ బాధలను తొలగించుకొనే ప్రయోగం చేయాలి.

ఎవరిలో చేదు వేరు లేకుండా చూచుకోవాలి. ఈ రీతిగా కోపం కక్షగా మారి భార్య భర్త పట్ల, పిల్లలు తల్లిదండ్రుల పట్ల ఊహ భావాలని ఇతరులముందు ప్రదర్శించుటకు వెనుకాడరు. వారికి చేసిన వాగ్దానాలు నెరవేర్చుటలేదు అనే భావం వల్ల ఈ బాద కలుగుతుంది. మరికొందరు చర్చికి వెళ్ళుట మానివేస్తారు. కొందరు ఇతరులపట్ల దురభిప్రాయాలు ఏర్పరచుకొని దూరమవుతారు. బెన్ తన 12వ యేట బోటులో ఆడు ఆటల్లో టపాసులు కాల్చుట ప్రోగ్రాంలో పొరపాటువల్ల బోటులో రంధ్రము పడి నీరు

లోనికిరాగా ఈత కొట్టుకుంటూ ఒడ్డు చేరాడు. నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించునట్లే క్రైస్తవుల అజాగ్రత్త వల్ల శ్రమలు తప్పవు. దానికై దేవుని నిందించుట విధవరాళ్ళకు తగదు.

## ముగ్గురు స్త్రీల కథలు

రూతు కథలో నయోమి కుటుంబ గాధలో బెత్లేహేము నుండి మోయాబు వెళ్ళారు. కరువు తప్పించుకోదలిచారు. భర్త, ఇద్దరు కుమారులు చనిపోయారు. వారికి మోయాబు స్త్రీలతో వివాహాలు జరిగాయి. కోడళ్ళతో ఒకరు మోయాబులో నిలిచిపోగా రూతు అత్తను హత్తుకుంది. మంచి మాటలు పలికిన రూతు ధన్యురాలయింది (రూతు 1:16-17). బెత్లేహేములో నయోమి స్నేహితులెవరూ గుర్తించలేదు. గాయపడిన విశ్వాసంపై నయోమి బాధలో పలికిన మాటలు నన్ను చేదు అని పిలవండి దురదృష్టం దేవుని వల్ల నాకు కలిగిందని నిందవేస్తుంది.

బెత్లేహము అనగా రొట్టెల ఇల్లు. క్రీస్తు జన్మ స్థలము అదే. సమృద్ధిగల స్థలములో కరువు వచ్చింది కాని తర్వాత దేవుని దీవెన కల్గింది. మోయాబు అనగా చెత్త లేదా ఖాళీయైన స్థలము మోయాబు బెత్లేహేమునకు 30 మైళ్ళ దూరంలోనే ఉంది. కానీ అన్య జాతుల ఆచారం గలది. కీమోష్ అనే విగ్రహము. పూజించు స్థలము మానవ బలి, పిల్లలను బలి ఇచ్చు భయంకర ప్రాంతం.

లోతు త్రాగుబోతై కుమార్తెలతో చేసిన పాపంవల్ల జన్మించిన సంతానమే మోయాబీయులు. ఈ అనుభవాలన్నీ దేవుని దృష్టికి వ్యతిరేకమైనవి, హేయకరమైనవి.

సత్యదేవుని ఆరాధించు స్థలమైన బెత్లేహేము ప్రజలు అన్య దేవతలను పూజించు స్థలము చేరిన నయామి నష్టాలను అనుభవించింది. దీనిన బట్టి ఆత్మీయంగా వెనుకబడిన స్థితి సూచిస్తుంది. నయోమి కుటుంబం వారి ప్రాంతంలో కరవువల్ల వారు మోయాబు చేరారు. కరువు దేవుని ఉగ్రతకు సూచన. దేవునికి ఇష్టములేని వారిని శిక్షించు పద్ధతి.

వీరంతా సమస్యకు దూరంగా పారిపోవుటకు బదులు దేవుని ఉపవాసం చేసి ప్రార్థించి పశ్చాత్తాపపడితే దేవుడు కనుకరించేవాడు.

వారు దేవుని చిత్తము నుండి తోటివారి సహవాసం నుండి లోకాశలతో స్వంత నిర్ణయాలతో బాధలు ఎదుర్కున్నారు. నయోమి ఇద్దరు కుమారుల సమాధి పూర్తయిన తర్వాత తిరిగి బెత్లేహేము వచ్చుటకు తీర్మానించుకుంది. సాధారణంగా కొన్ని నిర్ణయాలు దేవునికి సమీపంగా చేరుటకు గానీ, దేవునికి దూరంగా పోవుటకు సహకరిస్తాయి. ఒక్కసారి ప్రశ్న వేసుకొని నిర్ణయాలు చేయాలి. "నేను చేయటలో నిర్ణయము వలన దేవునిలో నా సంబంధం ఎట్లు ఉంటుంది? నా కుటుంబము ఆత్మీయ స్థితకి సరియైనదేనా?"

నయోమి చేసికున్న తప్పుడు నిర్ణయాలనుబట్టి దేవుని చిత్తానికి దూరంగా జరిగిపోయింది. తిరిగి వచ్చాక కూడా ప్రభువు నన్ను ఖాళీగా చేసారు అని సణుగుడు గమనించవచ్చు. రూతు అధ్యాయంలో ముగ్గురి విధవరాళ్ళ స్థితని గ్రహించవచ్చు.

**1. నయోమి : దుఃఖించే విధవరాలు:** ఆమె పరిస్థితులన్నీ వికటించగా నన్ను చేదు అని పిలువమంటుంది. చేదు మనస్సుతో దేవునిపై నిందవేసింది. పేరు మార్చుకొనుట ద్వారా ఆమె దుఃఖము, విచారం వెలబుచ్చుకుంటుంది. చాలామంది జీవితాల్లో నయోమి స్థితిని అనుకరిస్తూనే ఉంటారు.

**2. ఓర్పా : తిరిగి వెళ్ళిన విధవరాలు:** మోయాబు ప్రాంతం విగ్రహారాధన గలది. సమస్యల నుండి పరుగెత్తాలని చాలామంది ఆశిస్తారు. పరిస్థితులు మారగలవని గ్రామాలు తప్పిపోతాయని తలస్తారు. అత్తను వదులుటకు ఇష్టపడింది.

**3. రూతు : అత్తను హత్తుకున్న విధవరాలు:** సమస్యలనుండి పారిపోలేదుగానీ ఆమెను ప్రేమించిన అత్తను వదులుకోలేదు. అది ఆమె భర్త లేని లోటు వ్ఞ క్రొత్త జీవితాన్నిచ్చింది. బోయజు ద్వారా అత్త కోడళ్ళకు విమోచన లభించింది. రూతు దావీదుకు ముత్తవ్వయింది.

క్రీస్తు వంశావళిలో రాహాబు, తామారు, బెత్షెబాతోపాటు నిలిచింది (మత్తయి 1:1-6). మన వివాహ జీవితాలు కుటుంబాలు, ఉద్యోగాలు సంఘాలు, దేవునితో వ్యక్తిగత సంబంధాల విషయాల్లో దుఃఖంతో బాధ గుండెల్లో నింపుకొనుటగానీ, సమస్యలని వదిలి దూరంగా వెళ్ళుటగానీ లేదా ఎంత ఖఠినమైన సమస్యలైనా దేవుని హత్తుకొని నిబ్బరంగా నిలుచుటగానీ సంభవిస్తుంది.

## జవాబు 3. నమ్మకం మాత్రం ఉంచాలి

క్రీస్తు ఏదేనా చేసి ఉండేవాడనేది విన్నది. యేసు లాజరు విషయంలో ఆదరణ పూరితంగా చెప్పిన మాటలు "మీ సోదరుడు తిరిగి లేస్తాడు" "పునరుద్ధానంతో లేస్తాడు నాకు తెలుసు ప్రభూ" అంటూ మార్త నిరీక్షణతో తెల్పింది. ఇదే రేపటి విశ్వాసము నేనే పునరుత్థానాన్ని. నన్ను విశ్వసిస్తే మరణం చవిచూడదు (యోహాను 11:25).

నేను నిన్ను దేవునికి కుమారుడవని నమ్ముతున్నానని మార్త తెలిపింది. దేవుడు ఉన్నవాడను అనువాడను అని తెల్పాడు. క్రీస్తు మాత్రం మార్త తప్పక తనను నమ్మాలని కోరాడు. "నీ మీద మాత్రమే నమ్మకం ఉంది" అను జవాబు క్రీస్తుకి ఇష్టం.

యోసేపు బానిసగా ఐగుప్తు ప్రాంతాలు తిరుగునపుడు దేవుడిని ప్రశ్నించి ఉంటాడు. "నా కలలకు జవాబులు ఏమయ్యాయి? వాటిని తప్పుగా అర్థం చేసికోగల్గానా?" కలల ఆధారంగా అన్నయ్యలు నమస్కరించుటకు బదులుగా ద్రోహం చేసారు. వ్యాపారులకు అమ్మేసారు, సొమ్ముచేసికున్నారు.

పొతీఫరు భార్య ద్వారా తప్పుడు నేరాలు మోపబడ్డాడు. చివరకు జైలు పాలయ్యాడు. అతని దృఢ విశ్వాసము సన్నగిల్లుటకు అనేక అవకాశాలున్నాయి. "దేవా, ఎందువల్ల ఈ పరిస్థితిని అనుమతిస్తున్నావు?" అంటూ దుఃఖంతో ప్రార్థించి ఉంటాడు. యోబువలె అతని విశ్వాసము ఏమాత్రం కుంటుపడలేదు. దేవునిపై నమ్మకాన్ని ఏనాడూ వదిలిపెట లేదు. దేవుని సమయంలో 13 సుదీర్ఘ సంవత్సరాలు శ్రమ, బాధ, అవమానము, నింద,

నిరాదణ, ఒంటరితనము అనుభవించా, ఒక రోజున చెత్త కుప్పమీద నుండి అత్యున్నత సింహాసనాసీనుడగు ధన్యతను దేవుడే సిద్ధపరిచాడు. ఆ తర్వాత ఇరవై రెండు సంవత్సరాల తర్వాత తన తోబుట్టువులను చూచి తన గత జీవితంలో ఆకాశంలో నక్షత్రాలను శూన్యాన్ని చూస్తూ ఒంటరిగా రోదించిన క్షణాలు జ్ఞాపకం తెచ్చుకొని ఉంటాడు.

యోసేపు తన అన్నలతో "మీరు నాకు కీడును ఉద్దేశించారు గాని, దేవుడు నాకు మేలుగా చేసాడని సాక్ష్యమిచ్చాడు" (ఆది 50:20). యోసేపు నేర్చుకొనిన విలువైన జీవిత పాఠంతో, మనకు సంభవిస్తున్న సంఘటనలన్నీ మచిగా నుండకపోవచ్చు గానీ, దేవుని హస్తము దానిని తల్లక్రిందులు చేయగలదు. అవిరామంగా, నిరవధికంగా విశ్వాసంతో దేవునివైపు చూస్తూ నిరీక్షణలో నున్న వేళ్ళల్లో దేవుడు అన్ని మన మేలుకై సమకూడి జరుగునట్లు దీవిస్తాడు (రోమా 8:28).

గతంలో ఒకసారి 1860 సంవత్సరకాలంలో గొప్ప వింత చూచుటకు గొప్ప జనం చేరారు. త్రాటిమీద నడుస్తూ నయాగరా జలపాత ప్రాంతంలో విన్యాసాలు చేయదలచిన బ్లోండిన్, 1000 అడుగుల విశాలత కలిగి, 160 అడుగలపైగా నిలిచిన నీటి ఒరవడి గల తావుల్లో ఎన్నోసార్లు త్రాటిపై నడిచి చూపరులను ఆశ్చర్యచకితుల్ని చేసాడు..

తిలకిస్తున్న జనాల్లో ఒక బాలుడు మనమ్మలేకపోయాడు. "నేనిపుడు ఒక బాలుడిని తీసికొని నడుస్తూ త్రాటిలో ఈ దూరాన్ని దాటగలనని నీవు నమ్మగలవా?" అంటూ ప్రశ్నించాడు, సరేనండి అన్నడు. ఇదే సాధారణ విశ్వాసానికి సంపూర్తిగా నమ్ముటకు తేడా. (యాకోబు 2:19) చాలా మంది విశ్వాసంలో దేవుని నమ్ముతామంటారు కానీ శ్రమలు కలిగినపుడు సంపూర్ణంగా షరతులు లేకుండా నమ్మగలమా? బెన్ జీవితంలో కొన్ని అనుభవాలు తెల్పారు. బెన్ తల్లితండ్రులకు ప్రధమ సంతానం. ఇద్దరే కలిగిన రోజుల్లో మూడవ బిడ్డలతో తన తల్లి గర్భవతిగా ఉండింది. ఆ తర్వాత 10 సంవత్సరాలకు బెన్ జన్మించాడు. మందుల ప్రభావము ప్రతి సంవత్సరం మార్పులతో ఉండురోజు బెన్ అన్నలైన సిండీ, కెన్నీ తర్వాత బాబు పుట్టినపుడు గుండెల్లో రంధ్రం ఉందన్నారు. డాక్టర్లు

పరీక్షించి పూర్తిగా నెలలు నిండి పుట్టిన బాబుకి ఈ జబ్బు ఉందని అంగీకరించాలంటే వారి తల్లి దండ్రులు చాలా దుఃఖించారు. బెన్ తల్లి దండ్రులిద్దరూ రక్షణానుభవంగల విశ్వాసులు క్రమంగా సంఘ సహవాసం కలిగినవారు. పదవవంతు డబ్బు దేవునికి ఇచ్చు క్రమము పాటించువారు.

వారికి స్థితి సంభవించుట ఏమిటని అనేకులు ఆశ్చర్యపడేవారు. దేవునిపట్ల ఏమాత్రం కోపం చూపలేదు, నిందవేయలేదు, పరిపూర్ణ విశ్వాసముంచారు. ఈ పోరాట మన్ని, బాధను దేవునికే సవినయంగా సమర్పించారు. దేవుడు సృష్టికర్త అనంత జ్ఞానిగా నమ్మారు. ఈ శ్రమలో దేవునికి ప్రార్థన ద్వారా అతి సన్నిహితు లయ్యారు. “నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను” (కీర్తన 119:72) అంటూ దావీదు పలికిన మాటలని బట్టి శ్రమలో దేవుని హస్తము బలమైన కార్యాలు చేయునని నమ్మారు. విశ్వాసంలో మరింత దృఢపడి ఆధ్యాత్మిక పరిపక్వతతో గొప్ప విశ్వాసులుగా నిలిచారు.

దేవుని లక్షణాలు గ్రహించుటకు దేవుడు నేర్పించే పాఠాలు అందుకొనే స్థలము చేరాలి. మనకు కలిగిన కఠిన కష్టాలు, దుఃఖాలతో తగిన ఆదరణ దేవుని నుండి పొందుట ఎట్లో సంపూర్ణంగా అవగాహన కలిగియుంటాము. మనకు గల భయాందోళలను దేవుడు ఎట్లు తొలగించగలడో ముందుగా తెలిసికోలేము గానీ, అత్యవసర సమయాల్లో అనుభవంతోనే అర్థము కాగలదు.

# 9. ఆయన సమయంలోనే

లోయానుభవంతో లోయలోనికి చేరి పరికించినపుడే లోయలో లిల్లీ పుష్పము అందాలని తిలకించగలము. గతంలో దానియేలు గ్రంథంలో షద్రక్, మేషక్, అబెద్నగో అను ముగ్గురు అగ్ని గుండంలో వేయబడగా దేవుని స్వరూపం నాల్గవ వ్యక్తిగా ఎందరో చూడగలిగిన అద్భుతం జరిగింది. అట్లే అద్భుతం జరుగుటకు వ్యాధులు, బాధలు తప్పవు. పరీక్షలు లేనిదే సాక్ష్యము లేదు. దేవుని అద్భుతమైన స్వభావము తెలుసుకొనుటకు అద్భుతాలే ఆధారాలు. దేవుని నామంలోనే శక్తి ఉంది. చాలాసార్లు దేవుడు జవాబులిచ్చుటలో జాప్యం జరుగుతుందెందుకు? "ఇదిగో నేను త్వరగా వస్తున్నాను" (ప్రకటన 22:12) అని క్రీస్తు చెప్పారు గానీ ఆయన సమయంలోనే దేవుని ఇష్టత చొప్పున చేస్తారని ప్రతి వ్యక్తి నమ్మాలి.

దేవుని దృష్టిలో కాలాలు 1000 సంవత్సరాలు ఒక రోజుగా ఒక రోజు వెయ్యి రోజులవుతాయి (2 పేతురు 3:8). ఈ దినాల్లో ఎన్నో పరిస్థితులలో సవాలులకు తక్షణ ం ప్రక్షాళన కావాలని ఆశిస్తాడు. కంప్యూటర్, మౌస్ కదిలినంత తేలిగ్గా, క్రెడిట్ కార్డు ఉపయోగించినంత తేలిగ్గా జవాబులు కావాలనుకుంటాము. దేవునితో నడుచుటలో అడ్డదారులుండవు, ఆ విషయంలో పొరపాట్లు చేయరాదు. మీరు ఊరకుండి నేనే దేవుడనని తెలిసికొనుడి (కీర్తన 46:10).

దేవుని కొరకు ఎదురు చూచువారు నూతన బలాన్ని పొందుతారు. దేవుని కొరకు కనిపెట్టుకోవాలి. మంచి ధైర్యంతో నిలవాలి. ఈ హృదయాన్ని ధైర్య పరుస్తారు అని ప్రభువు సెలవిస్తున్నాడు. ప్రతి విశ్వాసి జాగ్రత్తగా భక్తి జీవితాన్ని కాపాడుకోకపోతే దేవుని ఆశీర్వాదాన్ని కోల్పోతాము. సహనము లేని సమాజము మన ఆత్మీయ జీవితాలలో చొరబడి హాని చేయగలదు. అందుకే జవాబుకై సహనముతో కనిపెట్టాలి. క్రీస్తు ఆరోహణమైన తర్వాత అపొస్తలులందరూ మేడ గదిలో కలసి 10 రోజులుగా పరిశుద్ధాత్మకై కనిపెట ్టారు. మరియ మార్తలు కూడా క్రీస్తు ఆలస్యంగా వచ్చాడని నిందవేసి అలిగారు. కానీ

క్రీస్తు తన సమయంతోనే వచ్చారు. యోసేపు మాటేమిటి? అతను చిన్నతనంలో కన్న కలల తర్వాత 22 సంవత్సరాలకు తన కల నెరవేర్పు చూచాడు.

దావీదు జీవితంలో కూడా రాజుగా అభిషేకాన్ని పొంది కూడా చాలాకాలానికి సింహాసనముపై ఆసీనుడగుటకు ఆలస్యమయింది. అతని తలపై కిరీటము బరువు మోయుటకు ముందు సౌలు రాజు అసూయతో వెంటాడి చంపజూసిన చేదు అనుభవాలెన్నో ఉన్నాయి. ఎన్ని సంవత్సరాలు నన్ను ఇలా పరిగెత్తిస్తారు దేవా? అని వీరంతా అడిగి ఉండలేదా? కాని ఓర్పుతో విశ్వాసంలతో దేవునిపట్ల భక్తితో వ్యవహరించాను.

అబ్రహాము జీవితంలో 75 సంవత్సరాల కాలములో కుమారుని ఇస్తానని వాగ్దానం చేసారు. కాని దేవుని మాట నెరవేరుటకు ఆ తర్వాత 25 సంవత్సరాలు పట్టింది. అనగా అతను 100 ఏండ్లు శారాకు 90 ఏండ్లు ఉన్నపుడే ఇస్సాకు పుట్టాడు. దేవుడు చాలా నిదానంగా జవాబిస్తున్నాడని వీరంతా విసుక్కున్నారని తలంచగలమా? అబ్రహామును విసిగించుట అది దేవునికి సంతోషమా? కానే కాదు. కాని ప్రజలంతా అద్భుతముగా గ్రహించుటకు అవకాశమిచ్చి ఆలస్యంగా కుమారునిచ్చి తరతరాలుగా ఈ అద్భుతాన్ని కథలుగా చెప్పుకొనే ధన్యత ఇచ్చి విశ్వాసులకు తండ్రిగా బిరుదు పొందాడు. ఆలస్యం ఎన్నడూ నిరాకరణ కాదు, దానియేలు ఉపవాసముండి 3 వారాలు ప్రార్థించాడు. జవాబు ఆలస్యమైంది. చివరకు దూత ఆలస్యానికి జవాబు తెల్పింది.

దానియేలు మొదటి దినాన్ని నీ మాటలన్నీ పరలోకంలో వినబడ్డాయి. సైతాను శక్తులడ్డగించి ప్రార్థనను ఆపివేసాయి. మిఖాయేలు ప్రధమ దూత దూరాత్మలను ఎదిరించుటకు సహాయపడిందనియు దేవుడూలస్యం చేయుటకు కారణము మర్చిపోవుట గానీ, ఉపేక్షించుట కూడా కాదని సుస్పష్టంగా వివరించారు (దానియేలు 10:12-13). అందుకై ప్రతి వ్యక్తి దేవుని ప్రార్థనలపట్ల ఆసక్తితో కనిపెట్టాలి. దేవుడు ప్రతి సంఘటననూ ఆయన సమయంలో సుందరముగా మలచగలడు. మనము అడుగువాటికంటె ఊహించిన వాటికంటే అత్యధికముగా అనుగ్రహించగల సమర్థుడే మన దేవుడు (ఎఫెసీ 3:20).

## విశ్వాసంలో నిలకడగా నుండి విజేతలగుటకు నియమాలు

మన జీవిత గమనంలో ఎదురుక్కనే గాయాలన్నీ, బాధలన్నీ సమసిపోతాయన్న గ్యారంటీ లేదు. మనకు అందగల ప్రతిఫలాలన్నీ అందుకోగలమన్న నిశ్చయత లేదు. మనకు సంభవించే మానసిక శారీరిక గాయాలకు పరలోకంలో స్వస్థత ఉంది. ఈ లోకంలో అన్యాయంగా తోచిన విషయాలన్నీ, దేవుడే అ లెక్కలన్నీ న్యాయంగా సమకూర్చి సంతోషాన్నిస్తారు. తప్పులన్నీ సవరించగలరు. తగిన సమయంలో నమ్మినవన్నీ నెరవేరగలవని విశ్వాస వీరులు గ్రహించాలి.

మనకు నిలవరమైన పట్టణము లేదుగాని యాత్రికులము, పరదేశులమై నిరీక్షతో పరలోక పట్టణమునకు ఎదురు చూడగలము (హెబ్రీ 11:13-14,16). విశ్వాస వీరులు ఎందరో ఎన్నో శ్రమలు సహించి విశ్వాసము కాపాడుకున్నారు. విశ్వాసమనగా వాగ్దానాలు అందుకొనుటయే కాదు, దేవుడు ఇచ్చిన సమర్థతను బట్టి ఇంకనూ నిరీక్షించి విశ్వసించుట, తెలియని జవాబుకై కారణాలేమున్ననూ క్రీస్తును నమ్మి జీవించుట ధన్యత అంగవైకల్యంగల బిడ్డల తల్లిదండ్రులు ప్రమాదాల్లో అంగవైకల్యం పొందినవారు, కేన్సర్ల వంటి రోగబాధితులు, బిడ్డలు లేనివారు, బిడ్డలు కోల్పోయినవారిలో ఎందరో విశ్వాసులున్నారు. ఆ నమ్మిక అనేది గొప్ప ఆధిక్యత.

## ఆత్మీయ జీవితం సరిగా ఉన్నాదా?

గతంలో న్యూయార్కులో నివసించిన పాటల రచయిత హరేషియో గారు 1828లో ప్రసిద్ధ పాట రచించారు. కొందరికే తెలుసు ఆయన ఎదుర్కొన్న ఘోరమైన విషాదానుభవాలు. ఆయన చికాగోలో గొప్ప లాయరుగా ఉండేవారు. ఆయన ఆస్తిని బట్టి క్రైస్తవ జీవితానుభవాలకు అంతరాయం కలుగలేదు. డి.ఎల్ మూడీగారు అప్పటిలో గొప్ప భక్తుడు.

జార్జిగారనే ప్రముఖ సంగీత విధ్యాంసుని మాటనుబట్టి హరాటియోగారు గొప్ప తెలివి కలిగిన ప్రతిభగల లోతైన భక్తిగల భక్తుడనియు వేదాలు దైవవాక్యాన్ని అతి భక్తగల

విద్యార్థిగా నేర్చుకొనినవాడని తెల్పాడు. విషాదాలేమీ అతనికి క్రొత్త కాదు. 1871లో కాల్పులలో అతని ఆస్తిని కోల్పోయాడు. ఒకే ఒక్క కొడుకు చనిపోయాడు. 1873లో ఐరోపాలో సెలవు దినాల్లో నలుగురు కుమార్తెలతో ప్రయాణమయ్యాడు.

తోడుగా భార్య కూడా ఉంది. గ్రేట్ బ్రిటన్‌లో డి.ఎల్ మూడీ గారి ఉజ్జీవ సభలకు వెళ్ళాలని ఆశించారు. అనుకోనిరీతిగా పనుల వల్ల భార్య, బిడ్డలను ఓడలో పంపి తను చికాగోలో నిలిచిపోయాడు. రెండవ షిప్‌లో వారిని కలుసుకోవాలని ఆశించాడు. నవంబరు 22 , 1873లో ఊహించని దుర్ఘటన సంభవించింది. 12 నిమిషాల్లో మొత్తము ఓడ మునిగిపోయింది. నలుగురు బిడ్డలు సజీవ జలసమాధి అయ్యారు. భార్య శతవిధాలుగా బిడ్డలను రక్షించుటకు ప్రయాసపడి ఒంటరిగా మిగిలింది.

ఒక్కదాన్నే మిగిలాను అని భర్తకు కబురు పంపింది. ఆ మాటలతో ఆయన బిడ్డలికలేరని గ్రహించాడు. ఇక ఆ భక్తుడు భర్యను కలసి ఆదరణ పొందాలని ఆమెను చేరాడు. అతనిలో ఒక భాగము దేవుడెందుకీ బాధ కలిగించాడు? అని అడగాలని తలంచాడు. ఏది ఏమైనా దేవుని పూర్తిగా నమ్మాలని తలంచాడు. తన సంతానమంతా దేవుని చెంతకు చేరిన స్థితిని బట్టి చాలా దుఃఖించాడు. ఆగని కన్నీళ్ళను తుడుచుకోవడానికి శక్తిలేనివాడయ్యాడు. ఆ దుఃఖ సంఘటన జరిగినపుడు కనీసం అతను వారితో లేనందుకు బాధపడ్డాడు. యేసు ఉంటే లాజరు చనిపోయి ఉండేవాడు కాదుకదా! అని సోదరీలు తలించినట్లు, అతనుంటే తన బిడ్డలను బ్రతికించుకొనే వాడినని బాధపడ్డాడు.

అతని అంతరంగంలో ఆత్మీయ పోరాటము నుండి, దుఃఖ తీవ్రత నుండి మంచి పాట రచించాడు. ఏ స్థలంలో తన బిడ్డలు చనిపోయారో అదే స్థలములో అతనికి పాటకు విలువైన మాటలు దేవుడే అందించాడు.

నదివలె సమాధానం నా మార్గమున హాజరయింది. తరంగాలు దొర్లినట్లు సముద్రమంతా దుఃఖము ఆవరించగా ఎంత బరువైన భారము నా గుండెల్లో నిలిచిననూ, ప్రభువా, నీవు నాకు నేర్పావు, ఏమనగా, నా ఆత్మ నీతో బాగుంది. నా ఆత్మ నెమ్మదితో

నుంది. ఆ తర్వాత వచనాల్లో క్రీస్తు శ్రమలెన్నో జ్ఞాపకం చేసికున్నాడు. కొన్నిసార్లు సైతాను బెదిరింపువల్ల శోధనలు వస్తాయి. ఆశీర్వాదకరమైన నిశ్చయతను అదుపులోనికి రానీయండి.

క్రీస్తు నా అసహాయ స్థితినంతటినీ గౌరవించును. నా ఆత్మకై త పవిత్ర రక్తమంతా కార్చారు. నా పాపమును క్రీస్తు మహిమగల ఆ సన్నిధిలో సిలువలో మేకులకు కొట్టారు. ఇక నేనేమీ పాపాన్నీ మోయుటకవసరతలేదు. నీకే స్తుతి ప్రభూ. నా ఆత్మ నిరీక్షించాలి చివరిగా క్రీస్తు రెండవ రాకడ గూర్చి చివరి వచనాన్ని వ్రాసారు.

ప్రభువా! రాకడ దినమున నా విశ్వాసం చుట్టగా కదిలే మేఘాలలో కడవరి బూరధ్వని మ్రోగువేళ దివినుండి భువికి క్రీస్తువస్తారు, నా ఆత్మ దేవునిలో సరియైన స్థితిలో మంచిగా ఉంది. ఒక్కొక్కొసారి స్వస్థత జరగకపోతే ఎట్లుంటుంది? (యోహాను 20:24-28). ప్రార్థనలకు జవాబు రాకపోతే? లాజరు సమాధినుండి లేపకపోతే? మూడు విధాలుగా వివరించవచ్చు. 1) దేవుని నిందించడం, 2) మనస్సు కఠినపర్చుకోవడం, 3) పూర్తిగా దేవుని నమ్ముతూనే ఉండడం

చూచి నమ్మిన వరికంటే చూడక నమ్మిన వారు ధన్యులు. పరిస్థితులు సరిగ్గా లేనపుడు కూడా క్రీస్తు నమ్మదగినవాడే (యోహాను 20:20). ఎందుకు సమయానికి రాలేదు ప్రభూవా? అన్న మార్త మరియల ప్రశ్నలకు యేసు నమ్మదగిన దేవుడు. నీకు తప్ప వేరే వ్యక్తులకు స్వస్థత లభిస్తే కూడా క్రీస్తు నమ్మకమైనవాడు. బాధల్లో కూడా యోబు నా విమోచకుడు సజీవుడని నేను ఎరుగుదును అన్నాడు (యోబు 19:25). ప్రథమ స్థిరత్వాన్ని చివరి స్థితి మరింతగా దేవుడు దీవించాడు (యోబు 42:12).

## సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము

సమస్త జ్ఞానమునకు మించిన సమాధానం మీ తలంపులకు హృదయాలకు కావలి యుండునుగాక! శాంతిలేని సమయాల్లో దుఃఖాలు, బాధలు సహజమే. విశ్వాసులకు

శ్రమలో దేవుడిచ్చే శాంతిని చూచి అవిశ్వాసులు ఆశ్చర్యపడతారు. అన్యులు విశ్వాసులను ప్రశ్నిస్తారు. ఇంత ప్రశాంతంగా మీరెలా ఉంటున్నారు? ఏ శక్తి మిమ్మలను ఈ ఒత్తిడి నుండి కాపాడుతుంది? ప్రభువే నాకు శాంతి. నా హృదయంలో నుండి నన్ను ధైర్యపరుస్తు అదుపులోకి తెస్తున్నాడు. తన కృపతో నన్ను ఆదరిస్తున్నాడు. గిద్యోను యుద్ధమునకు సిద్ధపర్చిన దేవుని కృపను గ్రహించాడు. మిద్యానీయుల ఒత్తిడిలో ఈ మాట పలికాడు. బెన్ జీవితంలో ఈ మాట చాలా ఆదరణనిచ్చింది. పారాటాల మధ్య లేనిది శాంతి కానేరదు గానీ పోరాటాల మధ్య అది దేవుని సన్నిధి. దేవుడు చాలాసార్లు మనము అర్థం చేసుకొనే దానింటే ఎక్కువగా శాంతిని ప్రసాదిస్తారు. ఆయన శాంతి అత్యున్నతమైనది, ఆధిక్యత గలది, అవసరాలని తీర్చగలది. అసంతృప్తిగల అనుభవాలన్నీ దేవునికే సమర్పింపగలము. ఊహించని అసహజమైన శాంతినిచ్చి విచారము, దిగుళ్ళు రూపుమాపుతాడు. జవాబు రాని ప్రశ్నలలో నున్నదా? దేవుని నిందించాలని తలస్తూ నీ శ్రమలలో కృంగియున్నావా? హృదయాన్ని కఠిన పర్చుకొనుచున్నావా? నీవొక్కడివే కాదు. ఎందో విశ్వాసులు అదే పరిస్థితిలో ఉన్నారు. అదే అనుమానాలలో సంశయాలలో, భయాలతో, ప్రశ్నలలతో నలిగిపోతున్నారు. అవన్నీ ప్రభునకే అప్పజెప్పింది. బాధపడే హృదయ భారాన్ని దేవుని చెంత పూర్తిగా సమర్పించాలి. దానికి బదులు దేవుడు శాంతినివ్వాలి. శాంతి కలుగునుగాక. నిశ్చయంగా ఉండు అని దేవుని వాక్కు మనకు వినిపించగలదు.

నీచింత యావత్తు ఆయనపై మోపాలి (1 పేతురు 5:7). ఆయన నీపట్ల శ్రద్ధ వహిస్తున్నాడని మరువరాదు. యేసుకు తెలుసు తన శిష్యులకు ఆయన మరణం బాధ కలిగిస్తుందని. "మీకు ఆదరణ లేనివారిగాచేసి వెళ్ళిపోతున్నాను కానీ మరలా వస్తాను. శాంతి మీకిస్తున్నాను లోకమిచ్చే శాంతికాదు. మీ హృదయాలు కలవరపడనీయకుడి" (యోహాను 14:18). ఈ పుస్తకం చదివినపుడు దేవుని విశ్వాసమును గూర్చి సరిగ్గా గ్రహించియుంటారు. ఏ పరిస్థితికైనా యేసు చాలును అని నమ్మితేచాలు. ప్రతి అవకతవకలని క్రీస్తు సరిచేయగలడని నమ్మాలి. దేవుని ప్రేమించేవారికే సమస్తం సమకూడి జరుగుతాయి (రోమా 8:28).

ఈ విషాదాలన్నీ ఎందుకు సంభవిస్తున్నాయో దేవుడే తగిన గ్రహింపునిచ్చి తెలియజేస్తాడు. మన బాధలన్నీ తెలుసు. జవాబును తెర వెనుకగా నిలచి నెరవేర్చగలడు. యోసేపు చివరిగా పలికినట్లు నీవు నాకు చెడును ఉద్దేశించావు గానీ దేవుడు దానిని మంచికోసం నిర్ణయించాడని నాకు తెలుసు అనగలగాలి. మంచి విశ్వాస పోరాటం పోరాడాలి. ప్రతి పరిస్థితిని $180^0$ త్రిప్పగల సమర్థుడు. చాలాసార్లు చేసాడు, చేస్తాడు. చెడును మంచిగా మార్చగలడు. తగిన కాలమందు పంటకోయుటకు అలయక మేలు చేస్తూ సాగిపోవాలి (గలతీ 6:9).

# 10. ఒక అద్భుత సూచక క్రియ మాదిరి

చిన్నతనంలో బెన్ తల్లి బాగా కుట్టుపని చేసికుంటుంది. కొన్నిసార్లు బడారుకు వెళ్ళికుట్టుకు సంబందింఛిన నమోనాలు ఎన్నిక చేయడానికి వెళ్ళేవాడు. అమ్మకుట్టు పనిలో కత్తిరితో కత్తిరింపులు చేసేవాడు. డ్రస్‌గానీ, జాకెట్లుగానీ రకరకాల పాట్రిన్స్‌తో సహాయపడేవాడు. దేవుడు మనకు స్వస్థతనివ్వడానికి మనము కోరుకునేకన్నా ముందే ఇష్టపడువాడు. అన్నిటికన్నా శ్రేష్టమైన అనుభవమేమనగా, బైబిలులో అద్భుతాలు ఎలా పొందారో అది గ్రహించి ఆ అనుభవాలన్నీ అనుకరించుటయే మంచిది.

ఒకసారి ఎన్నో అద్భుతాలు చేసిన భక్తుడు నాస్తికుని కలిసికున్నాడు. అతను “నేను మాత్రం అద్భుతాలను నమ్మను” అన్నాడు. “అదిసరే, నీకు సరిగ్గా అద్భుతము కావాలని ఆశిస్తే తప్పక నీవు నమ్ముతావు” అన్నాడు. దేవుడే దిక్కు, ఇక ఏ ఆధారం లేదని నమ్మగలిగినపుడు నీవు ఖచ్చితంగా నమ్ముతావు. ఆమెరికాలో సివిల్ యుద్ధము జరిగిన రోజుల్లో అబ్రహామ్ లింకన్ తెలిపిన మాటలేవనగా – “ఎన్నోసార్లు నేను మోకాళ్ళమీద ఉండి ప్రార్థించే సమయాల్లో ఇక నాకు ఏ దారీ లేదు అనే భావం కలుగుతుంది.”

అలా ప్రార్థించవలసిన ఇష్టత కలుగుతుంది. మనకు ప్రధమ ఆధారము దేవుడే. చివరి ఆశ కూడా దేవుడే. నేనెక్కడికి వెళ్ళగలను? ఆ ఆత్మకు ఆశ్రయమేదని వెదకాను. మంచి స్నేహితుడు చివరిగా సహాయపడాలని ఆశిస్తాను. ప్రభువు పాదాలుతప్ప ఎక్కడికీ వెళ్ళలేరు. ప్రపంచాని కందించే హస్తాన్ని కదిలించేది ప్రార్థనయే. జాన్ వాల్లాస్ భక్తుడు వ్రాసాడు, ప్రార్థన అసాధారణమైన శక్తికి మూలాధారము. ఎపుడనగా మానవ శక్తి సరిపోనపుడు అది చాలా అవసరము ఆ శక్తి కొలువలేనిది.

నీతిమంతుని ప్రార్థన శక్తిగలదై ఉంటుంది. ప్రార్థన దేవుని హృదయం తెరుచుటకు ఉపయోగించు తాళం చెవి. అది పరలోక సంపదలన్నింటిని తెరుస్తుంది (యాకోబు 5:6). మీరేమీ అడగనందున మీరేమి పొందలేరు (యాకోబు 4:2). మైయర్ భక్తుని పదాల్లో ప్రార్థనలకు జవాబురాని ప్రార్థనయే అతిగొప్ప విషాదకరమైన అనుభవం కాదుగానీ,

అసలు ప్రార్థించకపోవడమే అత్యంత బాధాకరమైన విషాదం.

ప్రీతిగల మన యేసు
ఎంతగొప్ప మిత్రుడు
యేసు చెంతకు తీసికొనిరాని
విన్నపాలన్నిటిని బట్టి
అనవసరమైన బాధలు అనుభవిస్తావు
అన్ని అవసరాల్లో దేవుని చెంతచేరితే
ఎంతో గొప్ప శాంతిని పొందలము

ప్రార్థనా ఫలితాలు:

■ ఇశ్రాయేలీయుల మూల్గులు దేవుని కదిలించాయి. ఐగుప్తు బానిసత్వం నుండి తప్పించాయి (నిర్గమ 2:23).

■ ఏలీయా ప్రార్థనలు 31/2 సంవత్సరాలు వర్షాన్ని ఆపేసాయి (యాకోబు 17:18).

■ అసహాయ స్థితిలో గొప్ప ప్రార్థన చేసిన హన్నాకు కుమారుని పొందు ధన్యత కలిగింది (1 సమూ 1:12-20).

■ హిజ్కియా కన్నీటి ప్రార్థనవల్ల 15 సంవత్సరాలు ఆయుష్షు పొందాడు (2 రాజులు 20:1-6).

■ ప్రార్థన ద్వారా నినివే ప్రజలు తీర్పును తప్పించుకున్నారు. దేవుని ఉగ్రత తప్పించుకున్నారు (యాకోబు 3:8-10).

■ ప్రార్థన ద్వారా క్రొత్త నిబంధన సంఘము ప్రారంభించబడింది (అపొ.కా. 1:14).

■ క్రీస్తు అతని శిష్యులతో ప్రార్థనల ద్వారా స్వస్థతలు జరిగాయి. చనిపోయిన వారు తిరిగి లేచారు.

■ జైల్లో పౌలు సీలల ప్రార్థనలు ద్వారా భూకంపాలు సంభవించాయి (అపో.కా. 16:25-26).

బైబిలునందు ఎన్నో సందర్భాలతో ప్రార్థనా విజయాలను చూడగలము. మన సమస్యలు మనము తట్టుకున్న పరిస్థితికంటే పెద్దదైనపుడు ఎక్కలేని కొండకు నన్ను ఎక్కుంచుము అనగలము. ప్రార్థన అసాధారణ అద్భుతాలు చేసే దేవుని దగ్గరకు నడిపించి అనుసంధానము చేస్తుంది. ఇట్టి శక్తి ముందు మరేదీ ఎదుర్కొనలేదు. ఎవరి పిల్లలైన మామూలుగా పిలిస్తే ఖాళీచేసికొని వెళ్తారు. ఏడుస్తూ రమ్మంటే త్వరపడి వెళ్తారు. దేవునికి మొర్రపెడితే ఉత్తరమిస్తాడు. దావీదు అట్లే చేసాడు. ఎవరైనా ఇద్దరు ఏకీభవించి అడిగినపుడు దేవుడు తప్పక జవాబిస్తాడు (మత్తయి 18:19). బెన్ ఇచ్చిన ప్రత్యేక సలహా ఏమనగా, నమ్మకమైన ప్రార్థనాపరుల సహవాసాన్ని కోరుకొని జవాబు వచ్చువరకు ప్రార్థించాలి.

## స్వస్థత పొందుటకు కొన్ని నియమాలు

బైబిలు పద్ధతిలో స్వస్థత పొందుటకు కొన్ని నియమాలు పాటించాలి. ప్రతిసారి ఒకే పద్ధతిని అవలంబించలేము. మానవ ప్రయత్నం లేకుండానే దేవుడు అద్భుతాలు చేయగలడు. దేవునితో సంప్రదించుటకు బదులుగా మనుష్యుల పద్ధతులను చాలాసార్లు అవలంభిస్తాము.

**చేతులుంచుట ద్వారా స్వస్థతపొందుట:** హస్తనిక్షేపణము ద్వారా, చేతులుంచుట ద్వారా స్వస్థతపొందుట సన్నిహితంగా చేయు స్పర్శ విశ్వాసాన్ని తాకుతుంది. అవసరములో ఉన్నవారికై విశ్వాసంలో చేతులుంచి ప్రార్థించే విశ్వాసులు అవసరము. ఆత్మీయంగా ఆలోచిస్తే బ్యాటరీ చార్జింగు చేయు పని జరుగుతుంది. బలహీన ఇదే పద్ధతిలో బ్యాటరీ

చార్జి చేయుట జరుగుతుంది. గతంలో బెన్ బాల్యంలో 6వ ఏట విరిగిన కాలు కట్టుపై చేతులుంచి ప్రార్థించిన వృద్ధ పాస్టరమ్మగారైన బెర్తాగారు విశ్వాస ప్రార్థన బెన్ అద్భుత స్వస్థతకు ఆధారమైంది. వివిధ సందర్భాలలో హస్త నిక్షేపణం ద్వారా స్వస్థత జరిగిన సంఘటనలు యేసు రోగులపై చేతులుంచి స్వస్థపర్చారు. సాయంత్ర సమయంలో రోగులైనవారు వివిధ రోగాలతో పీడుతులైనవారు, యేసు వద్దకు సమీపించారు. వారిపై చేతులుంచి ప్రార్థించగా స్వస్థత పొందారు.

18 సంవత్సరాలుగా నడుము వంగి యుండగా చేతులుంచి ప్రార్థించగా స్వస్థత పొందారు. యేసు నామంలో నమ్మినవారు ప్రార్థించగా గుర్తులు ద్వారా స్వస్థతలు జరుగుట, రోగులు స్వస్థత పొందుట కేవలము చేతులుంచి ప్రార్థించుట ద్వారానే జరిగింది. పౌలు కూడా చేతులుంచి రోగుల కొరకు ప్రార్థించగా అనేకులు స్వస్థత పొందారు. పౌలు తిమోతితో చెప్పిన మాటల్లో అతనిలో ఉన్న వరమును ప్రోత్సాహించుకోవాలని తలపై చేతులుంచి ప్రార్థించాలని తెల్పారు (2 తిమోతి 1:6). నీకు అద్భుతం కావాలంటే, భక్తిగల ఆత్మ పూర్ణులైన సేవకులను అత్యద్భుత శక్తి గలవారు రోగులపై చేతులుంచి ప్రార్థించగా విశ్వాస సహిత ప్రార్థన స్వస్థతనిస్తుంది. అట్టివారి కొరకు వెదకి అట్టివారి ప్రార్థనలు కోరుకోవాలి.

**నూనె ద్వారా అభిషేకము:** "కాగా వారు బయలుదేరి, మారుమనస్సు పొందవలెనని ప్రకటించుచు అనేక దయ్యములు వెళ్ళగొట్టుచు నూనె రాచి అనేకులగు రోగులను స్వస్థపరచుచుండిరి" (మార్కు 6:12-13). క్రీస్తు ఆయన అనుచరులు రోగులకు స్వస్థత నిచ్చుటకు నూనెను ఉపయోగించారు. పశ్చాత్తాపం పొందాలని సువార్త బోధిస్తూ, దయ్యాలను వదిలిస్తూ నూనెరాసి ప్రార్థించగా స్వస్థతనిచ్చేవారు (మార్కు 10:34). అది వైద్యపరంగా ఉపయోగకరంగా భావించారు. పరిశుద్ధాత్మభిషేకానికిది గుర్తు. ఇది స్పర్శకు అవకాశమిస్తుంది. విస్ఫోట శక్తిగల పరిశుద్ధాత్మ ఉనికి తెల్పుతుంది. "మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను వారు ప్రభువు నామమున

అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును అతడు పాపము చేసినవాడైతే పాపక్షమాపణ దొరకును" (యాకోబు 5:14-15). యేసు నామంలో నూనెతో అభిషేకించి విశ్వాసంతో ప్రార్థించాలని తెల్పారు.

**ఆత్మీయాభిషేకము:** శారీరక స్వస్థతకు ఆధారము గొర్రెల కాపరిగా ఉన్నపుడు దావీదు సమూయేలు ద్వారా రాజుగా అభిషేకింపబడ్డాడు. ఆ శక్తితో గొల్యాతును చంపుటకు ధైర్యం పొందాడు. కొన్నిసార్లు సౌలులోని దురాత్మను దూరం చేయుటకు అతని శ్రావ్యమైన సంగీతంతో సైతాను శక్తులను పారద్రోలువాడు. కొన్ని సంవత్సరాలు హింస పొందాడు. నూనెతో నా తల అభిషేకం చేస్తాడని దావీదు తెల్పాడు. సమూయేలు నూనెతో నింపినపడు అసాధారణ శక్తిని అందుకున్నాడు. నూనెతో అభిషేకము చేయు పద్ధతి వ్యాధిగ్రస్తులకు స్వస్థత నిచ్చుటతో ప్రత్యేక పద్ధతితో ఆత్మాభిష్కం స్వస్థతనిచ్చు రీతియై ఉన్నది.

**శక్తిగల వాక్కు:** దూరంగా నున్న వ్యక్తుల కొరకు ప్రార్థనలు చేయుట ఒక ప్రత్యేక పద్ధతి. శతాధిపతి పనివానికొరకు ప్రార్థించిన యేసు మాట ద్వారా జవాబు పొందాడు (మత్తయి 8:5-13). మరొక సందర్భములో పటాలమునకు అధికారి వ్యక్తి మాట ద్వారా స్వస్థతపొందాడు. శతాధిపతికి తన పనివారికి మాట ద్వారా ఆజ్ఞలు జారీచేయు విధము సరిగ్గా తెలుసు. దావీదు కీర్తనలో ఇదే పద్ధతి దేవునికి తెలుసని గ్రహించాడు (కీర్తన 107:20).

ఆత్మాభిషేకంతో పలుకబడిన మాటకు శక్తి ఉంటుంది. స్వస్థత కార్యాలు జరుగుతాయి. జీవము మరణము నాలుకలో గల శక్తిలో ఉన్నాయి (సామెత 18:21). "ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించినట్టు బోధింపవలెను ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచ బడును" (1 పేతురు 4:11). మనము నోటిబూరగా వాడబడాలి. దేవుడు మన మాటలని అభిషేకించ గలరు. శక్తివంతంగా

మార్చగలరు. విజయంలోగానీ, విశ్వాసంతోగానీ, నోటిమాట ద్వారా జరుగుతుంది.

**ఉపవాసం:** బైబిలుపరంగా అసాధారణ శక్తిని పొందు పద్ధతి ఉపవాసం. ఒకసారి శిష్యులు దయ్యమును వెళ్ళగొట్టకపోయినపుడు మీరు ఉపవాసంతో ప్రార్థన చేస్తేనే ఈ సైతాను శక్తుల లీలలు ఆగిపోతాయని యేసు చెప్పారు (మార్కు 9:29). దేవునికి సన్నిహితంగా జీవించుటకు ఆహారము తినకుండా శ్రద్ధతో భక్తితో ప్రార్థించు పద్ధతి. ఇది క్రైస్తవ క్రమశిక్షణకు ప్రాముఖ్యమైన సాధనము. మీరు ఉపవాసం చేయునపుడు ఎలా ఉండాలో దేవుడే తెల్పాడు (మత్తయి 6:16).

ఉపవాస దీక్ష మనష్యులను సంతోషపెట్టాలని కాదు దేవునికి ప్రసన్నులగుటకు కాదు దేవుని దృష్టితో ఆత్మీయాభివృద్ధికై ఎంత తీవ్రంగా ప్రయత్నించుచున్నమో తెలియపరుస్తుంది. చాలా సందర్భాలలో ఉపవాసం పరిస్థితులను తారుమారు చేయగలిగి దేవుని దయగల హస్తాన్ని కదిలించగలదు (మత్తయి 6:16-18).

## విశ్వాసాన్ని అభ్యాసం చేసికోవాలి

విశ్వాసమును రక్షణను, ఆత్మీయభివృద్ధిని నిలకడగా ఉంచుకొనుటకు ఏర్పరచిన సాధనము. విశ్వాసం లేకుండా దేవుని సంతోషపర్చుట అసాధ్యము (హెబ్రీ 11:6).దేవుని వెదుకువారికి ప్రతిఫలముగా పొందేది విశ్వాసమే. అద్భుతాలు, స్వస్థతలు విశ్వాసము ద్వారానే జరుగుతాయి. విశ్వాసము కనబడినవి చూడగలదు. అసాధారణను భావాలను పొందుకోగలదు.

అవిశ్వాసము దేవుని చేతులని ఆపుతుంది. అడ్డగిస్తుంది. తన స్వంత ప్రాంతంలో యేసుకు గుర్తింపు, విలువ లేకపోయింది (మార్కు 6:5-6). యేసు స్వంత ప్రాంతంలో అద్భుతాలెక్కువ చేయలేదు. ఎందువల్లననగా వారు నమ్మలేదు. అరణ్యంలో ఇశ్రాయేలీయులు దేవుని శోధించారు. దేవుని శక్తిని జ్ఞాపకముంచు కోలేదు (రోమా 12:3-4). ప్రతివానికి విశ్వాస పరిమాణం చొప్పున ఇస్తారు. నమ్ముటకు సామర్థ్యము

దేవుడే ఇస్తారు. విశ్వాసాన్ని ఉపయోగించాలంటే మూడు సోపానాలున్నాయి.

**1. విశ్వాసాన్ని ప్రయోగించాలి:** "మా విశ్వాసాన్ని అభివృద్ధి చేయండి" అని అడిగారు శిష్యులు. వావగింజంత విశ్వాసం ఉంటేచాలు అవి చెట్లని పెకళించి పారవేయగల శక్తి గల్గుతుందని జవాబిచ్చాడు. ఎక్కువ విశ్వాం అవసరంలేదు. స్వల్ప విశ్వాసం చాలు అని అర్థము. కండరాలను అభ్యాసం వలన పెంచుకోగల్గినట్లు విశ్వాసాన్ని పెంచాలి.

**2. వాక్యం వినాలి:** వినుటవల్ల విశ్వాసం కలుగుతుంది (రోమా 10:7). మన హృదయాలని మనస్సుకు వాక్యం ద్వారా పోషించుకోగలితే విశ్వాసం మనలో చైతన్యవంతమై ఇతరులకు జరిగింది మనకు తప్పక జరుగుతుంది.

**3. ఇతర విశ్వాసంతో సహవాసము:** విశ్వాసి విశ్వాసాన్ని కంటుంది. సరియైన విశ్వాసులతో సహవాసం చేస్త అంటువ్యాధివలె వారి విశ్వాసం మనకు సంక్రమిస్తుంది. దేవుడు విశ్వాసులందరిని ఎట్లు సమకూర్చారో చూడగా, యెహోషువా కాలేబు దేవుని వాగ్దానాలు పొంది గూఢాచారులు చెడు సమాచారాన్ని చెప్పగా వీరిద్దరు ఆశావాదంతో మంచి మాట గా తెల్పారు. పేతురు, యోహానుల జంట క్రీస్తుకు ప్రధమ సాక్షులుగా ధైర్యంగా నిలిచారు. పౌలు బర్నబాలు గొప్పసేవ చేసారు. పౌలు సీలలు కలసి అద్భుతంగా శక్తివంతమైన సేవ జైలు వర్గాల్లో కూడా చేయగల్గారు. స్వంత విశ్వాసాభివృద్ధికి కలసి ప్రార్థించే విశ్వాసాలు అవసరము అతి ఆత్మీయాభివృద్ధి కలిగిస్తుంది. ఆత్మీయ పరిపక్వతనిచ్చేది విశ్వాసమే. "ఏలాగనగా - తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు, తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు" (రోమా 4:7).

కొన్నిసార్లు విశ్వాసంలో తలబిరుసు వ్యవహారం చేస్తాము. నిరాశావాదాన్ని అంగీకరించుట కష్టతరము అవుతుంది. అది దేవుని సంపూర్ణ చిత్తమని పూర్తిగా నమ్మాలి.

మంచి పోరాటము పోరాడమని పౌలు తెల్పాడు (1 తిమోతి 6:12). మన స్వీయభావాలకు అతీతంగా వైద్యరిపోర్టులను అధిగమిస్తూ రోగ లక్షణాలను దూరపరుస్తూ

విశ్వాసంలో క్రీస్తు శక్తిని నమ్మాలి. ప్రార్థనలకు జవాబులను చూడకమునుపే జవాబులను నమ్మాలి. ప్రార్థన జవాబు ఆలస్యము కలుగుట నిరాకరణ కానేరదు.

విశ్వాసమనేది చూడనవి నమ్ముట, విశ్వాస ఫలాన్ని మనము చూచిందేనని నమ్ముట. రేడియో తరంగాలు తగిన ప్రోగ్రామును తాకినపుడే స్వరాన్ని సందేశాలని అందుకోగలము. విశ్వాసం అదే రీతిగా దేవుని ప్రసన్నతను తాకాలి. వాగ్దానాలను మీటాలి. మన విశ్వాస జీవితంలో శిఖరాలు లోయలన్నీ వెలిచూపు వల్ల కాక విశ్వాసంలో నడుస్తూ పొందాలి (2 కొరింథీ 5:7).

మీ విశ్వాసము పరీక్షింపబడుటకు సిద్ధంగా ఉండాలి. ఎంతో వేడిమి తాకిడికి గురైన లోహములు మాత్రమే అవసరమగు పనిముట్లు చేయుటకు ఉపయోగిస్తారు.

దేవుని దృష్టిలో మన విశ్వాస పరీక్షలో బంగారము, వెలగల వస్తువులు అగ్నిచే పరీక్షింపబడి, అవి ఘనతకు మహిమకు నిలచినదై క్రీస్తు రాకడలో నిర్ధారించబడతాయి (1 పేతురు 1:7).

అబ్రాహాము విశ్వాసము పరీక్షింపబడిన ఘట్టం ఇస్సాకును బలిఇచ్చుట అతను జయము పొందాడు.

క్రీస్తు 5 వేల మందికి ఆహారం పంచమని ఫిలిప్పును అడిగినపుడు అది అసాధ్యమని చెప్పాడు. ఎందుకంటే దేవునికి అసాధ్యమైనది. సాధ్యమని తెలియ జేయుటకే. క్రియలు లేని విశ్వాసం మృతమని సూటిగా క్రీస్తు అనేక సందర్భాలలో అద్భుతాల ద్వారా విశ్వాసం పెంచారు. నీ జీవితాన్ని కుదురుగా కుదించి నిర్ణయించుకోవాలి. అద్భుతాలు చేయు దేవునిని నమ్మటానికి ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రతి ఒక్కరూ స్వపరీక్ష చేసికోవాలి.

ఆటంకాలు తెలిసికొని సరిచేసికోవాలి. మనస్సు కఠినపర్చుకోవడం, ఇతరులను క్షమించలేని స్థితి, అపనమ్మకము సాధారణంగా మనలో ఉంటాయి. ఇతరులను సరిగా

ఆటంకమని తెల్పారు. ఒప్పుకోని పాపాలు కూడా ఉంటాయి. పాపాలని హృదయంలో ఉంచుకుంటే మన విన్నపాలు వినరు. సరియైన సత్యం యొక్క వెలుగులో నడచుట మానితే స్వస్థత జరుగుట కష్టము. మన హృదయంలో దేవునికి విరోధంగా ఉన్న ఆట ంకాలు పరిశుద్ధాత్మ నడిపింపులో ఒప్పుకోని అప్పగించుకోవాలి. దేవుని దుఃఖపరచే పనులు చేయరాదు. మన దృక్పథాలన్నీ వాక్యానుసారంగా అవకాశాలకు అనుగుణంగా దేవుని చిత్తానికి లోబడాలి. నదీ జలాలు సాఫీగా ప్రవహించాలంచే చెత్త చెదారం తీయాలి.

## దేవుడు యేమి చేయగలడో తెలిసికొనుట రహస్యం కాదు

**దేవుని కొరకు గొప్ప కార్యాలు తలపెట్టాలి. గొప్ప కార్యాలకు కనిపెట ్టాలి. అసాధారణానుభవాలలో దేవుని శక్తి తప్ప మరేదీ పని చేయలేదు. 1949లో త్రాగుతూ జూదం ఆడేవారు, ఒకరోజు బిల్లీగ్రాహం మీటింగు లాస్ ఏంజల్స్‌లో జరుగుతున్నపుడు, హ్యామ్‌బ్లేమ్‌గారు విచ్చేసారు. ఉదయం 4:30 కి రూము చేరారు. కన్నీటితో దేవుని స్వీయ రక్షకునిగా అంగీకరించాడు. ఆ తర్వాత కొన్ని రోజుల్లో రేడియోలో తెల్పాడు. పేపర్లలో రాసారు. ఆ ప్రాంతంలో చాలా ఉజ్జీవానికి దేవుడు అతని రక్షణను ఉపయోగించారు. ఆ తర్వాత జాన్‌వేన్ అనే ప్రముఖ సినిమా స్టారుని కలుసుకున్నాడు. రక్షణ ఒక గానం అన్నాడు. ఇతరులకు చేయగలిగింది మనకు దేవుడు చేస్తాడు. అతని చేతులు విశాలమైనవి ఆయన క్షమించగల దేవుడు ఆయన పనులు రహస్యంగా ఉండవు. దేవుడు అందరికీ అద్భుతాలు చేయు సమర్థుడు హల్లెలూయా!.**

# A TRIBUTE



**DAVID RAVI TSAPPIDI**

Born 13th Oct. 1969 Promoted to Glory: 4th Sept. 2010

*David Tsappidi was born on October 13, 1969 to parents Sundara Rao Tsappidi and Grace Vijaya Tsappidi in India. He was nicknamed "Pedda Ravi" (bigger Ravi) within the family circle, given the hierarchy and popularity of his name.*

*As a child, he used to make the most of his life. He was an extrovert, inquisitive and had a deep affection for music. Following his high school graduation, he embarked on a career in Engineering, specializing in Printing and Graphics communications at Pune, India.*

*During his educational experiences, he loved to express himself through music by performing in multiple bands around the country. Subsequently, he relocated to New Delhi, India, for his first job, and continued his passion for performing music nevertheless.*

*On the 15th of May 1997, Ravi was married to Kavitha Rao at Hyderabad, India. He continued his career at New Delhi, until opportunities in the US came his way. Having made a transcontinental move to New Jersey in 2000, Ravi shifted his focus entirely on his career and family, and was blessed with his first child" Pranay P Tsappidi" in 2002. Subsequently in 2007, his second son "Praket P Tsappidi" was born.*

*His love for his family was well demonstrated by the degree of involvement in his kid's sports leagues including soccer and baseball. Despite hardships at work from the current economy, he maintained his positive, cheerful attitude, commitment to his children's activities and responsibilities to his family.*

*His deep passion for classic rock and motorsports, optimistic attitude in life, unquestionable generosity to his friends and family and his heartwarming smile behind the thick moustache, remain our most memorable recollections of him.*

*May his soul rest in peace!*

---

*This Book is fondly dedicated to the loving memory of our beloved son*

David Ravi Tsappidi

***Sundara Rao Tsappidi and Mrs Grace Vijaya***

*Parents*



## Kavitha Tsappidi - Wife



My husband was always happy and go lucky and he loved music. He was always happy laughing with friends. He was very friendly, very helpful, always first the first one who would end up at anybody's door if they needed help.

He enjoyed caring for his two sons aged 2 & 8 .He remained persistent in his job search. He was always optimistic.

## Dr. Beaula Koduri, wife of Dr. Hemanth - Sister




David Tsappidi's sad demise marks a great loss for all of us. Your love and support shown through your presence here, explains how much my brother meant to each and every one of you. I thank you all for your condolences towards me and my family at this time.

Before I begin I would like to read out a short tribute on behalf of my father. "All the world is a stage" Shakespeare said, "All men and women are mere actors on the stage. They play their part and depart from this material world". My son Ravi's life was like a lily of a day. He was an embodiment of all noble qualities and he was too good to live in this world. We will miss him dearly even as he continues to remain in our hearts.

Words fail me to talk about my brother. Be it through his patient listening or his ever ready to help attitude, Ravi always loved without expecting anything in return; and it was this unconditional love that made him such a great son, brother, father and uncle. Childhood seems like such a long time ago, but one thing that stands strong in my memory is his encouragement and support in everything I did. He was always proud of my achievements and his faith in me is what got me through a lot of life's struggles. Sometimes I wonder if his unending tolerance of my whining is why life seemed so stress free when he was around. He passed on the same love and support to my kids and always took time out for them. Maybe that's why "Ravi Mama" as they call him is an uncle they will always remember.

Humility was like second nature to Ravi. He was never malicious of anyone's success. In a world of stiff competition and betrayal, it is rare to find anyone who genuinely celebrates your accomplishments; but I was blessed to have experienced that sincere happiness for me in the form of my brother.

Every family has its ups and downs. They share griefs and joys that are outside the touch of time. Through everything that our family has been through, Ravi was that backbone with his big reassuring smile that could help us through anything: A smile that never let any of us know of his pain or sorrow.

I know that wherever he is, Ravi knows that we all loved him dearly.

“My grief may fade away and my tears may dry up but somewhere in a little corner of my heart your bright eyes and your hearty smile will always be alive forever. I love you Ravi. May your soul rest in peace.”

## Samuel Kiran Kumar - Brother



Good morning to all of you, and thank you for taking the time on a working weekday to spend a few moments with my dear brother for the last time. Your mere presence here signifies the indelible impressions left by him in your lives most certainly mine.

To me, he was actually the mediator in my family. He managed to bridge the differences in perspective and attitudes between my parents and myself. He successfully negotiated many issues and decisions made between my concerned parents and my stubborn self. And he did an excellent job of it.

There have been many lessons in life and otherwise that I’m grateful to him for

- placing priorities of others in need over yours - whether reciprocated or not
- the capacity to play hard, yet be responsible
- the ability to love someone unconditionally
- having the simple objective of happiness in life

Ravi, my permanent memories of you that I would cherish forever, would he your smiling face, your endless optimism, the cheerful demeanor, your undying loyalty, your boundless patience among other unique qualities from a brother - A brother I have no more.

You will be immensely missed - may you finally get your much deserved rest.

*Rest in peace.*

